వరుసగా 8వ విడత..
జగనన్న తోడు..
చిరు వ్యాపారుల ఉపాధికి ఊతం..
3,95,000 చిరు వ్యాపారులకు వడ్డీలేని రూ. 417.94 కోట్ల కొత్త రుణాలు, 16,73,576 మంది లబ్ధిదారుల్లో ఈ విడతలో చెల్లించాల్సిన 5.81లక్షల మంది లబ్ధిదారులకు రూ.13.64 కోట్ల వడ్డీ రీయింబర్స్‌మెంట్ తో కలిపి మొత్తం రూ. 431.58 కోట్లను నేడే బటన్ నొక్కి లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM



జగనన్న తోడు..
చిరు వ్యాపారుల ఉపాధికి ఊతం..
నేడు అందిస్తున్న రూ.417.94 కోట్ల రుణంతో కలిపి ఇప్పటివరకు చిరువ్యాపారాలు చేసుకునే 16,73,576 మంది లబ్ధిదారులకు అందించిన వడ్డీ లేని రుణాలు రూ. 3,373.73 కోట్లు..



తాడేపల్లిగూడెం : fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

11-1-2024 గురువారం సంపుటి : 29 సంచిక : 342, పేజీలు : 10+4 వెల : 6.50


ఇతరులపై ఆధారపడకుండా స్వయం ఉపాధితో జీవిస్తూ, మరో ఒకరిద్దరికి సైతం ఉపాధి కల్పిస్తున్న చిరువ్యాపారులు అధిక వడ్డీల బారిన పడకుండా వారికి అండగా నిలబడుతూ, వారి ఇంట ముందుగానే పండగ సంతోషాలు వెల్లివిరిసేలా..

వరుసగా 8వ విడత..

# జగనన్న తోడు..

..చిరు వ్యాపారుల ఉపాధికి ఊతం

పూర్తి వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తూ, చిరు వ్యాపారులు ఒక్కొక్కరికి రూ.10,000, అంతకు పైగా రుణాలు..! 3,95,000 మంది చిరు వ్యాపారులకు వడ్డీలేని రూ. 417.94 కోట్ల కొత్త రుణాలు, మొత్తం 16,73,576 మంది లబ్ధిదారుల్లో ఈ విడతలో చెల్లించాల్సిన 5.81లక్షల మంది లబ్ధిదారులకు రూ.13.64 కోట్ల వడ్డీ రీయింబర్స్‌మెంట్ తో కలిపి మొత్తం రూ. 431.58 కోట్లను నేడే బటన్ నొక్కి లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

నిరుపేదలైన చిరు వ్యాపారులు, హస్త కళాకారులు, సాంప్రదాయ చేతివృత్తుల వారిని వారి కాళ్లమీద వారిని నిలబెడుతూ.. ఒక్కొక్కరికి ఏటా రూ.10,000 రుణం సున్నా వడ్డీకే అందిస్తూ, రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించినవారికి ఆ రూ.10,000 కు అదనంగా ఏడాదికి మరో రూ.1,000 చొప్పున జోడిస్తూ రూ.13,000 వరకు వడ్డీలేని రుణం..

నేడు అందిస్తున్న రూ.417.94 కోట్ల రుణంతో కలిపి ఇప్పటివరకు చిరువ్యాపారాలు చేసుకునే 16,73,576 మంది లబ్ధిదారులకు అందించిన వడ్డీ లేని రుణాలు రూ. 3,373.73 కోట్లు..



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి
శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి

నేడు అందిస్తున్న వడ్డీ రీయింబర్స్ మెంట్ రూ. 13.64 కోట్లతో కలిపి సకాలంలో రుణాలు చెల్లించిన 15.87 లక్షల లబ్ధిదారులకు ఇప్పటివరకు మన ప్రభుత్వం తిరిగి చెల్లించిన వడ్డీ రూ. 88.33 కోట్లు..

సకాలంలో రుణాలు చెల్లించిన మీ తరపున వడ్డీని భరించనున్న జగనన్న ప్రభుత్వం.. లబ్ధిదారులు బ్యాంకులకు కట్టిన వడ్డీ మొత్తాన్ని ప్రతి ఆరు నెలలకోసారి నేరుగా ఆ లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా తిరిగి చెల్లిస్తున్న జగనన్న ప్రభుత్వం..






## వీరందరికీ "జగనన్న తోడు.."

- 10 అడుగుల పొడవు, 10 అడుగుల వెడల్పు స్థలంలో శాశ్వత లేక తాత్కాలిక షాపులు ఏర్పాటు చేసుకున్నవారు..
- తోపుడు బండ్ల మీద వస్తువులు, కూరగాయలు, పండ్లు, ఆహార పదార్థాలు అమ్ముకుని జీవించే వారు, రోడ్ల పక్కన టిఫిన్ సెంటర్లు నిర్వహించేవారు..
- సైకిల్, మోటార్ సైకిల్, ఆటోలపై వెళ్లి వ్యాపారం చేసుకునేవారు..
- గంపలు, బుట్టలతో వస్తువులు అమ్మేవారు.. చేనేత మరియు సాంప్రదాయ చేతివృత్తుల కళాకారులు..

## చిరువ్యాపారులను ఆదుకోవడంలో దేశానికే ఆదర్శంగా ఏపీ..

- "జగనన్న తోడు" ద్వారా పూర్తి వడ్డీ రాయితీ (7.32% నుండి 15.85% వరకు) కల్పించిన జగనన్న ప్రభుత్వం..
- దేశవ్యాప్తంగా "పిఎం స్వనిధి" ద్వారా 58,65,827 మంది చిరు వ్యాపారులకు రుణాలు అందిస్తే, ఆంధ్రప్రదేశ్‌లో ఏకంగా 16,73,576 మందికి "జగనన్న తోడు" ద్వారా వడ్డీ లేని రుణాలు..
- దేశవ్యాప్తంగా "పిఎం స్వనిధి" క్రింద ఇప్పటివరకు చిరు వ్యాపారులకు ఇచ్చిన రుణాలు రూ.10,220.47 కోట్లు అయితే మన రాష్ట్రంలో "జగనన్న తోడు" ద్వారా అందించిన రుణాలే అక్షరాల రూ.3,373.73 కోట్లు..
- దేశవ్యాప్తంగా "పిఎం స్వనిధి" క్రింద చిరు వ్యాపారులకు రీయింబర్స్ చేసిన వడ్డీ రూ. 138.49 కోట్లుగా ఉంటే "జగనన్న తోడు" ద్వారా రీయింబర్స్ చేసిన వడ్డీ రూ. 88.33 కోట్లు..






డా. ఆదిమూలపు సురేష్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామాత్యులు

శ్రీ. బూడి ముత్యాల నాయుడు, ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖామాత్యులు.

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి "జగనన్న తోడు" క్రింద లబ్ధిని 11 జనవరి, 2024న ఉదయం 10 గంటలకు తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు..

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



బుధవారం న్యూఢిల్లీలోని మాస్ కమ్యూనికేషన్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ స్నాతకోత్సవంలో పాల్గొన్న మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్

# ప్రశాంతంగా ఎన్నికల ఏర్పాట్లు

≫ పాటు అంశాలపై సిఇఒ. రాజీవ్‌కుమార్ రాష్ట్ర ఎన్నికల అధికారులతో సమీక్షను నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారి ముకేష్ కుమార్ మీనా ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్రంలో ఎన్నికల ఏర్పాట్లు, పోలింగ్ బూత్‌లు, ఇతర అంశాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. ఎన్నికల నిర్వహణకు తీసుకున్న చర్యలను వివరించారు. డిసెంబరు 9వరకు వచ్చిన వేర్వేరు దరఖాస్తులను పరిష్కరించామని తెలిపారు. డిసెంబరు 9వ తేదీ తరువాత వచ్చిన 17,976 దరఖాస్తులను కూడా ఒకటి, రెండురోజుల్లో పరిష్కరిస్తామని వివరించారు. మృతి చెందిన ఓటర్లు, నకిలీ ఓట్లను తొలగించామన్నారు. అన్ని రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదుల్లో 14,48లక్షల ఓటర్ల పేర్లను గుర్తించామన్నారు. అందులో 5,64 లక్షల పేర్లను అనర్హులుగా గుర్తించి తొలగించా మన్నారు. ఫాం-7ను గంపగుత్తగా దాఖలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. కాకినాడ, పర్చూరు, గుంటూరు పశ్చిమ వంటి అసెంబ్లీ సెగ్మెంట్లలో ఫాం-7 దుర్వినియోగంపై కేసులు నమోదు చేస్తున్నామన్నారు. ఉరవకొండ, ప్రొద్దుటూరు నియోజకవర్గాల ఈఆర్‌వోలు, పర్చూరు ఏఈఆర్‌వో, ఒక సీఐ, ముగ్గురు ఎస్‌ఐలను సస్పెండ్ చేసామని చెప్పారు. 50మంది బీఎల్‌వోలపై క్రమశిక్షణ చర్యలకు ఆదేశాలు ఇచ్చామన్నారు. 50మంది బీఎల్‌వోలపై క్రమశిక్షణ చర్యలకు ఆదేశాలుఇచ్చామన్నారు. ఎన్నికల సంఘం సూచనలను మేరకు జరుగుతున్న బదిలీలను పర్యవేక్షిస్తున్నట్లు సిఇసికి వివరించారు. అనంతరం ఎన్నికల కోడ్ అమలు సమయం నుంచి ఎన్నికల నిర్వహణ వరకు తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై సిఇసి అధికారులకు పలుసూచనలు చేసారు.



బుధవారం గుజరాత్‌లోని గాంధీనగర్‌లో చెక్‌రిపబ్లిక్ ప్రధాని పీటర్ ఫియాలాతో భేటీ అయిన ప్రధాని మోడీ

## 22న అయోధ్య శ్రీరామ ప్రతిష్ఠకు
# 7 వేల మంది ప్రముఖులు

**లక్నో, జనవరి 10:** అయోధ్యలో దివ్యమైన రామ మందిరం జనవరి 22న ప్రారంభోత్సవం జరుగనున్న విషయం తెలిసిందే. ఇక ఈ మహత్తర కార్యక్రమానికి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం, శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నాయి. ఈ క్రమంలోనే యుపి సర్కారుకీలక నిర్ణయం తీసుకున్నారు. అయోధ్యలో రాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం జరిగే జనవరి 22న ఉత్తరప్రదేశ్‌లోని అన్ని పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించారు. ఇక ఆ రోజుయుపి వ్యాప్తంగా మద్యం షాపుల మూసేయాలని ఆదేశాలు జారీ చేశారు. అయోధ్యలో రామమందిర ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం దృష్ట్యా రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు, కళాశాలలకు జనవరి 22న సెలవు ప్రకటిస్తున్నట్లు ఉత్తరప్రదేశ్ వ్యాప్తంగా మద్యం అమ్మకాలు ఉండవని స్పష్టం చేశారు. ఇక జనవరి 22వ తేదీన ఉత్తరప్రదేశ్‌లోని అన్ని ప్రభుత్వ భవనాలను అలంకరించాలని బాణసంచా కాల్చి ఉత్సవాలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఇక రామ మందిర ప్రారంభోత్సవానికి సంబంధించి సన్నాహాలను సమీక్షించడానికి అయోధ్యలో పర్యటించిన యోగి ఆదిత్యనాథ్ అయోధ్యలో పరిశుభ్రత కోసం కుంభమేళాదేనిఅమలు చేయాలని అధికారులను ఆదేశించారు. జనవరి 14వ తేదీన అయోధ్యలో పరిశుభ్రత ప్రచారాన్ని ప్రారంభిస్తున్నట్లు యోగి ఆదిత్యనాథ్ ప్రకటించారు. అయోధ్య రామమందిరంలో శ్రీరాముడు కొలువుదీరనున్న వేళ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం గురించి అధికారులకు సూచనలు చేశారు. వివిపిల విశ్రాంతి స్థలాలను ముందుగానే నిర్ణయించాలని ఈ ఉత్సవాలు సజావుగా జరిగేలా చూడాలని తెలిపారు. జనవరి 22న అయోధ్య రామాలయంలో రాముడి విగ్రహానికి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ, ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్, యుపి గవర్నర్ ఆనందిబెన్ పటేల్, సిఎం యోగి ఆదిత్యనాథ్ సహా 7 వేల మంది ప్రముఖులు హాజరు కానున్నారు. ఇందులో రాజకీయ నాయకులు, బాలీవుడ్ హీరోహీరోయిన్లు, క్రీడాకారులు, బిజినెస్‌మెన్‌లు ఉన్నారు. ఇప్పటికే వారందరికి ఆహ్వాన పత్రికలు అందాయి.

# ఇది టిడిపి-జనసేన సునామీ

≫ హామీ ఇచ్చారు. జిల్లాలో మూడు సీట్లు మార్చారని, మరో 80 మందిని మారుస్తానని ప్రచారం చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యేలు మార్చి తప్పు వాళ్ల మీదకు నెట్టేందుకు ఎందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. శాసనసభ్యులు తప్పులు చేసేందుకు కారణం జగనేనన్నారు. తప్పులు చేసే నాయకులు నీవక్కనే ఉన్నారని, కాకినాడ, కొత్తపేట, అమలాపురంలో నాయకులు ఎందుకు మార్చడం లేదని ప్రశ్నించారు. జిల్లాలో అక్రమాల రాజాగా మంత్రి దాడిశెట్టి రాజా పేరుగాంచారన్నారు. చెక్‌పోస్టులు అక్రమ వసూళ్లు, వ్యాపారస్తుల నుండి అడ్డగోలుగా సంపాదనతో గాండ్లగర్లో 132 ఎకరాలు, రౌతులపూడి మండలం ఎస్‌ఎన్ పట్నంలో 72 ఎకరాలు, వ్యతిరేకంగా వార్తలు రాశారని భావిస్తూ ఆంధ్రజ్యోతి విలేఖరులను అంతమొందించారని, అనిశెట్టి రాజాపై సాక్షాలతో సహా ప్రజల్లో చర్చ జరుగుతుండని ఇది కనపడటం లేదని ప్రశ్నించారు. జగన్ మీనిరాష్ట్ర ద్వారంపూడి పనిచేస్తున్నారన్నారు, స్టాయికి మించి విమర్శించడం సరికాదన్నారు. రాబోవు రోజుల్లో తిన్నదంతా కక్కిస్తానని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమన్నారు. పార్టీ చేపట్టబోయే సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేశారు. ప్రతీ కార్యకర్త "రా కదలిరా" అంటూ ముందుకు సాగాలని ఉత్తాహాన్ని నింపారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి సమావేశం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, యనమల రామకృష్ణుడు, జ్యోతుల నెహ్రూ, వరుపుల సత్యప్రభ, కందుల దుర్గేష్, వర్మ, యనమల దివ్య, యనమల కృష్ణుడు, ముదునూరి మురళీ కృష్ణంరాజు, వరుపుల తమ్మయ్య బాబు, సుంకర పావని, వనమాడి కొండబాబు, యనమల శివరామకృష్ణ, శివ, ఆశిష సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## గగనతలంలో విమానం డోర్ ఊడిన ఘటనలో
# తప్పు మాదేనన్న బోయింగ్

**వాషింగ్టన్, జనవరి 10:** 16వేల అడుగుల ఎత్తులో ఉండగా అలస్కా ఎయిర్‌లైన్స్‌కు చెందిన బోయింగ్ విమానం డోర్ ఊడిన ఘటన తీవ్ర కలకలం సృష్టించిన విషయం విదితమే. దీనిపై వైమానిక రంగ దిగ్గజం బోయింగ్ సంస్థ సిఇఒ. డేవ్ కల్హౌన్ స్పందించారు. ఆ ఘటనకు బాధ్యత వహిస్తామని వెల్లడించారు. జనవరి 5న అమెరికాలోని పోర్ట్‌లాండ్ నుంచి ఒంటారియోకు బయలుదేరిన అలస్కాకు చెందిన బోయింగ్ విమానం టేకాఫ్ అయిన వెంటనే డోర్ ఊడిపడిపోయింది. దాంతో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారు. ఈ ఘటనతో ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు. ప్రమాద సమయంలో విమానంలో 171 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బంది ఉన్నారు. దీనిపై సిఇఒ. సేఫ్టీ మీటింగ్ నిర్వహించారు. 'మన తప్పును అంగీకరించేందుకు సిద్ధంగా ఉన్నాం. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకునేందుకు పూర్తిస్థాయి పారదర్శకత కోసం నియంత్రణ సంస్థలతో కలిసి పనిచేయనున్నాం' అని వెల్లడించారు.

# రహస్య ఒప్పందం

≫ ప్రజలకు వివరిస్తామన్నారు. అంతకు ముందు మాణిక్యం ఠాగూర్, రుద్రరాజు, సీడబ్ల్యూసీ సభ్యులు రఘువీరారెడ్డి, కేంద్రమాజీ మంత్రులు జెడీ శీలం, పల్లంరాజు, మాజీ ఎంపీ తులసిరెడ్డిలతో కలిసి రాహుల్‌గాంధీ న్యాయ్‌జోడో యాత్ర వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ, నగరకాంగ్రెస్ అధ్యక్షుడు నరహరశెట్టి నరసింహారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మాణిక్యం ఠాగూర్ ఎపి కాంగ్రెస్ ఇన్‌చార్జి బాధ్యతలు స్వీకరించిన తరువాత రాష్ట్రానికి విచ్చేసిన సందర్భంగా ఆయనకు రైల్వేస్టేషన్‌లో ఘనస్వాగతం లభించింది.

# షిండేదే శివసేన

≫ లేమని కూడా స్పష్టంచేసారు. పార్టీ రాజ్యాంగంలో కూడా అధ్యక్షుడుగా ఉద్ధవ్‌థాకరేకు ఏక్‌నాథ్‌షిండేను తొలగించే అధికారాలు లేవని పార్టీరాజ్యాంగప్రతిలో కూడా ఎక్కడా పొందుపరచ లేదని అన్నారు. అంతేకాకుండా థాకరే కూడా రాజ్యాంగప్రతిని ఎన్నికల కమిషన్‌కు ఇవ్వలేదన్నారు. గత ఏడాది జూన్‌నుంచి పెండింగ్‌లో ఉన్న అనర్హత పిటిషన్లపై తన నిర్ణయాన్ని ప్రకటిస్తూ వాటిని డిస్మిస్ చేస్తున్నట్లు ప్రకటించారు. శివసేన వైరి వర్గాలు ఏక్‌నాథ్‌షిండే బిజెపితో కలిసి మహారాష్ట్రలోప్రభుత్వం ఏర్పాటుచేసారు. అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న ఏక్‌నాథ్‌షిండేను గద్దెదించి షిండే పదవిలోకి వచ్చారు. ఎన్నికలకమిషన్‌నుంచి వచ్చిన రాజ్యాంగ ప్రతులను అనుసరించి తన నిర్ణయాలను ప్రకటించినట్లు స్పీకర్ వెల్లడించారు. ఇరువర్గాల వాదనలు సుదీర్ఘంగా విన్న తర్వాత షిండేవర్గమే అసలైన శివసేనగా గుర్తించినట్లు వెల్లడించారు.

# దేశంలో కరోనా తాజా కేసులు 605

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి10:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 605 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా నలుగురు మరణించారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,19,819కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,82,770మంది కోలుకోగా 3643మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,406కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి 98.81 శాతంగాఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాలరేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,73,906కి చేరగా, 80,24,444మంది వరకు కోలుకున్నారు. 1,48,571 మంది ప్రాణాలు కోల్పోయారు.

# తాత్కాలిక విరమణ

≫ లింకన్ (ఐఎఫ్‌టీయు ప్రెసిడెంట్) జి ప్రసాద్ (ఏపి సిఐటియు ప్రెసిడెంట్) కె ఉమామహేశ్వర రావు (ఏపి సిఐటియు ప్రధాన కార్యదర్శి) జి రఘురామరిజు (టియన్‌టియుసి రాష్ట్ర ప్రెసిడెంట్) శ్యామ్ (టియన్‌టియుసి ప్రధాన కార్యదర్శి) మధుబాబు (ఏపి యంఈడబ్ల్యూయు రాష్ట్ర ప్రెసిడెంట్)అంజినీయులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో ఉండను, క్రికెట్‌లో కొనసాగుతాను అంబటి రాయుడు

**విజయవాడ.జనవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** పవన్ కల్యాణ్ పిలుపు మేరకు తాను ఆయనను కలిసింది నిజమేనని సామాజిక మాధ్యమాల వేదిక క్రికెటర్ అంబటి తిరుపతిరాయుడు స్పష్టం చేసారు. తన భావజాలం .పవన్ భావ జాలం ఒక్కే విధంగా ఉన్నాయన్నారు. రాజకీయాలతో పని లేకుండా అందరికి సేవ అందాలన్న లక్ష్యమన్నారు. తన భావజలానికి మద్దతు లభించే అవకాశం లేనందున బయటకు వచా ్చనన్నారు. రాజకీయాలు లోతుగా అధ్యయనం చేయాలన్నారు. తాను క్రికెట్‌లో యాక్టివ్ అవుతానన్నారు. అందుకే రాజకీయాల నుంచి బయటకు వచ్చామన్నారు.

| SINGAM KUIL RED WEDNESDAY DrawDate on:10/01/24 | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:221 | DAY - KUIL SERIES Dr No:221 |
| 1st Prize Rs.100000/- 344833 | 1st Prize Rs.100000/- 116784 |
| 2nd Prize Rs.7000/- 13359 | 2nd Prize Rs.7000/- 16950 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09588 21608 23914 24574 26544 | 06399 22887 28234 54102 56260 |
| 75866 76553 77082 79115 92981 | 66621 67818 71902 73121 92779 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0512 3095 3276 3878 5487 5836 6892 | 1075 1699 2228 2810 3587 4391 5025 |
| 7580 7930 9433 | 5191 9488 9832 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1063 1848 4225 4445 5805 6827 7767 | 2329 2349 2499 2692 4299 5632 6516 |
| 7972 9572 9875 | 7248 8288 9518 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0072 2140 4123 5423 6593 8329 9444 | 0021 1067 2706 4513 6166 7732 8864 |
| 0305 2190 4304 5441 6660 8535 9479 | 0165 1098 2998 4700 6290 7928 9018 |
| 0360 2329 4311 5537 6706 8599 9483 | 0279 1299 3051 4705 6298 7960 9022 |
| 0484 2473 4356 5673 6709 8640 9510 | 0289 1455 3477 4900 6609 8004 9250 |
| 0537 2620 4534 5695 6782 8725 9521 | 0311 1503 3617 4984 6814 8121 9270 |
| 0566 2767 4625 5762 6899 8753 9532 | 0333 1620 3634 4991 6904 8153 9349 |
| 0726 2996 4628 5779 7060 8870 9577 | 0415 1638 3651 5286 6922 8267 9478 |
| 0975 3119 4674 5940 7165 8953 9728 | 0500 1662 3719 5359 6928 8319 9590 |
| 1056 3254 4760 6006 7264 8987 9985 | 0567 1730 3763 5713 6990 8376 9865 |
| 1066 3341 4782 6103 7282 9079 9986 | 0632 1782 3802 5740 7035 8439 9990 |
| 1255 3476 4858 6258 7290 9237 | 0660 1852 3860 5741 7260 8469 |
| 1298 3669 4967 6297 7882 9255 | 0664 1936 4107 5806 7331 8522 |
| 1593 3796 5074 6475 7921 9268 | 0703 2218 4276 5813 7429 8680 |
| 1911 3839 5175 6552 8124 9336 | 0741 2342 4433 6080 7468 8682 |
| 2039 3928 5185 6582 8201 9398 | 0786 2683 4437 6095 7721 8727 |

| ROSA DEAR PEARL WEDNESDAY DrawDate on:10/01/24 | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:221 | DAY - DEAR SERIES Dr No:221 |
| 1st Prize Rs.100000/- 588692 | 1st Prize Rs.100000/- 483861 |
| 2nd Prize Rs.7000/- 19148 | 2nd Prize Rs.7000/- 59986 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10385 16185 17186 35330 44123 | 09089 28622 32208 44058 48234 |
| 51056 65741 67258 68550 80702 | 51614 57008 60280 61520 68372 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0487 1687 1740 2268 3404 3869 4671 | 1739 2079 2957 4650 5698 6215 6552 |
| 5736 5779 9828 | 7121 8674 9727 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1729 1850 2680 2974 3122 4312 4721 | 0235 1800 2327 5266 5881 7324 7418 |
| 6768 9095 9152 | 9455 9501 9973 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0292 1966 3581 4852 6801 7999 9301 | 0020 1746 3088 4456 5662 6731 8755 |
| 0407 2260 3766 4928 6878 8007 9446 | 0205 1802 3210 4855 5720 6909 9216 |
| 0526 2604 3768 4971 6983 8215 9518 | 0221 1826 3293 4896 5787 7350 9249 |
| 0530 2860 3784 5444 7163 8236 9709 | 0479 1886 3305 5161 5907 7469 9424 |
| 0703 2885 3788 5521 7197 8324 9746 | 0637 1938 3462 5230 5943 7656 9535 |
| 0901 2915 3831 5627 7467 8605 9839 | 0696 1948 3497 5251 6015 7672 9706 |
| 0957 2937 3883 5756 7539 8694 9852 | 0903 2054 3501 5281 6039 7743 9717 |
| 1388 3025 4016 5863 7576 8702 9889 | 1058 2066 3504 5299 6227 7790 9797 |
| 1441 3041 4183 5869 7585 8794 9954 | 1196 2101 3652 5499 6229 7851 9839 |
| 1555 3077 4504 6058 7708 8976 9956 | 1267 2594 3669 5517 6336 8009 9881 |
| 1722 3184 4571 6162 7718 9015 | 1355 2644 3692 5530 6377 8151 |
| 1747 3202 4731 6164 7763 9022 | 1357 2689 3969 5546 6380 8227 |
| 1754 3325 4769 6171 7787 9037 | 1419 2946 4102 5581 6514 8298 |
| 1805 3381 4776 6484 7815 9088 | 1548 3010 4123 5585 6577 8311 |
| 1904 3445 4835 6629 7846 9123 | 1744 3038 4396 5659 6694 8743 |

| THANGAM VAIRAM FORTUNE WEDNESDAY DrawDate on:10/01/24 | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:221 | DAY - VAIRAM SERIES Dr No:80 |
| 1st Prize Rs.100000/- 275835 | 1st Prize Rs.50000/- 831733 |
| 2nd Prize Rs.7000/- 26464 | 2nd Prize Rs.7000/- 05262 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02106 05152 28822 30809 50570 | 06385 26203 26470 32709 34458 |
| 52388 53789 70161 86661 95374 | 63202 64681 65800 77213 90284 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0311 1108 1180 1943 4094 5876 6063 | 0052 0167 1253 1362 1878 2372 3472 |
| 7706 7813 8249 | 4800 5779 9151 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2107 3339 4391 4438 6217 6675 6902 | 0706 2618 3278 4729 5882 6538 7934 |
| 7564 7949 8458 | 7974 8678 9633 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0013 1626 2449 3667 4644 6311 8821 | 0062 1501 2498 4325 5231 6905 8720 |
| 0081 1706 2591 3851 4778 6346 8984 | 0242 1585 2542 4386 5237 6940 8972 |
| 0309 1720 2609 3920 5005 6366 8994 | 0341 1594 2549 4565 5315 6979 9030 |
| 0548 1756 2788 3953 5129 6500 9055 | 0403 1716 2572 4648 5344 7357 9081 |
| 0880 1964 2892 3959 5192 6884 9169 | 0410 1881 2607 4659 5354 7530 9097 |
| 0963 1994 2909 4010 5224 6969 9178 | 0547 1900 2663 4661 5686 7687 9477 |
| 1049 2022 2935 4019 5330 7310 9400 | 0580 1906 2698 4672 5836 7826 9552 |
| 1065 2086 3031 4148 5349 7889 9448 | 0583 2003 2993 4685 6276 7850 9602 |
| 1067 2124 3037 4163 5408 8079 9883 | 0616 2079 3241 4799 6659 7882 9872 |
| 1091 2220 3084 4255 5480 8340 9970 | 0647 2155 3555 4874 6676 8045 9959 |
| 1120 2221 3113 4336 5500 8342 | 0850 2180 3575 4905 6690 8048 |
| 1363 2296 3274 4420 5823 8370 | 0961 2181 3888 5058 6758 8311 |
| 1536 2362 3424 4454 5850 8426 | 1073 2286 3996 5162 6793 8474 |
| 1566 2370 3518 4471 6064 8562 | 1302 2425 4004 5193 6811 8609 |
| 1569 2446 3650 4504 6300 8579 | 1494 2452 4316 5197 6860 8682 |

| NALLANERAM MANI FORTUNE WEDNESDAY DrawDate on:10/01/24 | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:221 | DAY - MANI SERIES Dr No:80 |
| 1st Prize Rs.50000/- 619236 | 1st Prize Rs.50000/- 742680 |
| 2nd Prize Rs.7000/- 57609 | 2nd Prize Rs.7000/- 87735 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00114 00554 09943 14256 52102 | 12779 20096 35709 56537 56963 |
| 55136 56500 71640 74623 95002 | 60332 71880 75818 81544 82799 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0525 1740 1969 2005 2658 3483 4865 | 0431 3202 4594 4925 5266 6206 6602 |
| 4956 5067 6265 | 7440 8307 8905 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0330 2458 2559 3647 4473 5311 6176 | 0063 0329 0687 1224 2901 3945 5889 |
| 7699 7726 8709 | 7334 7584 7860 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0000 1948 3414 5107 6225 7596 9196 | 0174 2051 3383 4741 6045 7310 9128 |
| 0139 2011 3709 5164 6270 7715 9249 | 0365 2070 3567 4823 6132 7348 9184 |
| 0195 2086 3719 5271 6295 7903 9290 | 0527 2490 3617 4835 6239 7496 9240 |
| 0776 2533 3829 5324 6382 8058 9358 | 0646 2513 3777 4936 6264 7557 9300 |
| 0875 2576 3936 5390 6440 8232 9371 | 0651 2562 3844 4950 6508 7678 9374 |
| 1030 2691 4101 5398 6646 8307 9385 | 0676 2608 3995 4967 6525 7988 9770 |
| 1131 2746 4108 5460 6964 8329 9456 | 0983 2847 4125 5195 6540 8150 9783 |
| 1159 2761 4157 5583 6966 8347 9519 | 1027 2946 4213 5271 6629 8365 9807 |
| 1421 2870 4312 5654 7084 8376 9558 | 1355 3068 4276 5277 6674 8436 9863 |
| 1461 2906 4476 5713 7104 8403 9805 | 1492 3178 4425 5350 6715 8505 9906 |
| 1493 2969 4556 5758 7120 8494 | 1619 3211 4438 5421 6980 8533 |
| 1674 3054 4645 5859 7139 8565 | 1713 3240 4453 5462 6985 8726 |
| 1682 3061 4909 6011 7274 8591 | 1761 3262 4499 5583 7122 8948 |
| 1688 3167 4970 6057 7359 8714 | 1919 3312 4633 5662 7156 8952 |
| 1812 3260 5049 6086 7405 9014 | 1992 3365 4660 5865 7301 9124 |

| KUMARAN VISHNU STAR WEDNESDAY DrawDate on:10/01/24 | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:221 | DAY - VISHNU SERIES Dr No:221 |
| 1st Prize Rs.50000/- 939638 | 1st Prize Rs.50000/- 837622 |
| 2nd Prize Rs.7000/- 58814 | 2nd Prize Rs.7000/- 54725 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13853 24197 31528 41522 53360 | 02138 07667 10617 12846 29896 |
| 53578 56847 69137 86147 96676 | 34859 37309 40728 90905 95194 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0572 1085 1909 2887 4312 4376 5064 | 0491 1813 2092 2433 3102 4108 4777 |
| 7507 8839 8977 | 5906 7532 8077 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2095 4247 4538 4684 5753 6048 6323 | 0978 3726 4194 4803 6665 7835 8245 |
| 6879 7913 8176 | 8447 9139 9403 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0329 1474 3296 4019 6145 7598 8714 | 0011 1428 2762 4086 5272 6731 8367 |
| 0334 1476 3339 4549 6164 7802 8855 | 0018 1582 2805 4167 5288 7174 8540 |
| 0347 1595 3372 4759 6374 7867 8947 | 0033 1632 2864 4265 5436 7197 9068 |
| 0393 1678 3424 4777 6426 7917 9096 | 0107 1640 2877 4358 5450 7257 9138 |
| 0554 1739 3455 4948 6450 7943 9115 | 0156 1798 2940 4561 5592 7345 9159 |
| 0639 2132 3613 5089 6559 8036 9119 | 0204 1877 2991 4632 5657 7367 9196 |
| 0646 2238 3627 5173 6611 8188 9656 | 0255 1965 3078 4681 5869 7549 9496 |
| 0658 2406 3630 5467 6646 8260 9780 | 0329 2015 3086 4719 5898 7656 9727 |
| 0662 2551 3650 5520 6756 8328 9837 | 0411 2017 3147 4727 5943 7718 9759 |
| 0700 2877 3815 5577 6842 8457 9946 | 0576 2071 3555 4739 5993 7990 9800 |
| 0710 2996 3864 5582 6882 8483 | 0733 2207 3614 4835 6195 8026 |
| 0712 3076 3871 5702 7025 8579 | 1125 2307 3646 4875 6251 8038 |
| 0773 3092 3886 5891 7321 8639 | 1191 2429 3746 4939 6376 8169 |
| 1034 3149 3907 6033 7365 8668 | 1256 2439 3767 4951 6454 8209 |
| 1305 3172 4017 6047 7473 8693 | 1333 2653 4059 5189 6517 8272 |

| SWARNALAXMI LION EMERALD WEDNESDAY DrawDate on:10/01/24 | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:221 | DAY - LION SERIES Dr No:80 |
| 1st Prize Rs.50000/- 965896 | 1st Prize Rs.50000/- 831431 |
| 2nd Prize Rs.7000/- 76383 | 2nd Prize Rs.7000/- 64153 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19557 21612 32805 43347 54238 | 18989 29554 31846 42341 53179 |
| 65182 65748 76609 87448 98417 | 64860 75790 86253 86868 97349 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1172 1388 2829 2872 4920 5493 6513 | 0658 1788 2115 3333 3453 4001 4060 |
| 8378 8877 9252 | 5480 7770 8715 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0506 2409 5121 5507 5727 5794 6006 | 1839 2551 3594 3832 4032 5578 5741 |
| 6064 8056 9242 | 8197 8370 9451 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0071 1007 2592 4190 5977 7823 9212 | 0037 1674 2859 4162 5494 8220 9610 |
| 0108 1080 2685 4434 6026 7840 9275 | 0050 1692 2920 4301 5514 8239 9657 |
| 0167 1105 2742 4471 6254 7857 9589 | 0354 1713 2986 4518 5580 8402 9726 |
| 0195 1122 2852 4798 6301 7912 9619 | 0361 1785 3054 4617 5623 8523 9740 |
| 0218 1312 3004 5066 6392 7919 9640 | 0557 1836 3097 4655 5971 8563 9770 |
| 0281 1493 3078 5084 6510 7997 9659 | 0558 1852 3111 4742 5981 8565 9832 |
| 0426 1519 3615 5109 6577 8079 9701 | 0647 1915 3138 4763 6464 8592 9853 |
| 0519 1619 3713 5227 6717 8084 9793 | 0846 1984 3291 4799 6959 8904 9910 |
| 0632 1635 3729 5412 6892 8477 9981 | 0902 2150 3867 5130 7160 9017 9911 |
| 0648 1647 3809 5486 6940 8496 9991 | 1010 2153 3906 5156 7628 9112 9947 |
| 0652 1678 3863 5496 6999 8661 | 1035 2458 3919 5314 7703 9146 |
| 0667 1695 3931 5557 7207 8688 | 1102 2461 3947 5356 7717 9262 |
| 0682 1975 3948 5602 7324 8868 | 1134 2496 4018 5401 7731 9336 |
| 0692 2209 4132 5660 7335 9122 | 1368 2523 4088 5427 7784 9375 |
| 0981 2446 4141 5755 7559 9180 | 1636 2857 4121 5446 8131 9439 |

# కేశినేని రాజీనామా

≫ ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు విమర్శలు గుప్పించారు. 2014 నుంచి 2019 వరకు విజయవాడ పట్ల చంద్రబాబుకు చిత్తశుద్ధి లేదన్నారు. తన హయంలో విజయవాడకు రూపాయి కుడా ఇవ్వలేదన్నారు. ఈ రాష్ట్రానికి చంద్రబాబు పనికి రారన్నారు. తాను కచ్చితంగా చెబుతున్నానని 60శాతం టిడిపి ఖాళీ అవుతుందన్నారు. చంద్రబాబు అనే వ్యక్తి పచ్చిమోసగాడన్నారు. తాను జగన్‌తో కలిసి పనిచేయాలని నిర్ణయం తీసుకున్నానన్నారు. తన ఎంపి పదవి రాజీనామా ఆమోదం పొందగానే వైకాంగ్రెస్‌లో చేరతానన్నారు.

**వైకాంగ్రెస్ జాబితా విడుదల వాయిదా**

వైకాంగ్రెస్‌పార్టీ అభ్యర్థుల మార్పులు, చేర్పులతో కూడిన మూడవ జాబితాను వెల్లడిని వైకాంగ్రెస్ వాయిదా వేసింది. వాస్తవానికి ఈ జాబితా ఈ రోజు విడుదల కావాల్సి ఉంది. రాష్ట్రంలో తాజాగా చోటు చేసుకుంటున్న పరిణామాల దృష్ట్యా అధిష్టానం ఈ నిర్ణయం తీసుకుంది. లోక్‌సభ అభ్యర్థుల జాబితా విడుదలవుతుందని ప్రచారం జరిగింది. అయితే విజయవాడ ఎంపి కేశినేని నాని పార్టీలోకి రానున్నారు. ఆయనతో పాటు ఎవ్వరు వస్తారనే అంశంను వైఎస్సార్సీ అధిష్టానం దృష్టిలోకి తీసుకుంది. నాని కుమార్తె శ్వేత వైకాంగ్రెస్‌లో చేరతారు. కేశినేని నానితో పాటు టీడీపీకి చెందిన ఒక లోక్‌సభ్యుడు, బిజెపికి చెందిన రాజ్యసభ సభ్యుడు గత రెండురోజులుగా సిఎం జగన్‌కు టచ్‌లోకి వచ్చారంటున్నారు. అది కుడా కాకుండా దాదాపు తుది జాబితాగా మూడువ లిస్ట్ విడుదల చేయనున్నది. ఈ క్రమంలో ఉన్నట్లుండి మాజీ మంత్రులు కొలసు పార్థసారధి, బాలినేని శ్రీనివాస్‌రెడ్డి అలకలు పోతున్నారు. ఈ క్రమంలో వైకాంగ్రెస్ అధిష్టానం మూడో జాబితా విడుదల వాయిదా వేసింది.

# ముందస్తు బెయిలు

≫ కేసులు నమోదు చేసింది. దాంతో ఆయన మూడు కేసుల్లోను వేర్వేరుగా ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో ఆయా కేసుల్లో వాదోపవాదాలు విన్న ఎపి హైకోర్టు తీర్పులను రిజర్వు చేసింది. నేడు ఈ కేసులను విచారించిన న్యాయమూర్తి జస్టిస్ మల్లిఖార్జునరావు చంద్రబాబుకు ముందస్తు బెయిల్‌ను వేర్వేరుగా మంజూరు చేస్తూ తీర్పు చెప్పారు. చంద్రబాబు బెయిల్ పరిధిలోని షరత్తులను కచ్చితంగా పాటించాలని న్యాయమూర్తి ఆదేశించారు. ఆయన దర్యాప్తును ప్రభావితం చేసేలా వ్యాఖ్యలు చేయకూడదని న్యాయమూర్తి ఆదేశించారు. వారంలోపు ఆయన రూ.లక్ష చొప్పున ఇద్దరు పూచీకత్తు ఇవ్వాలని తీర్పులో పేర్కొన్నారు. ఇదే సందర్భంలో పిటిషనర్లుకు 48గంటల ముందు నోటీసు ఇచ్చాకే విచారించాలని న్యాయమూర్తి సిఐడిని ఆదేశించారు. ఇక మద్యం కేసులో నిందితులుగా ఉన్న మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, విశ్రాంత ఐఎఎస్ శ్రీనరేష్‌కు ముందస్తు బెయిల్ హైకోర్టు ముందస్తు బెయిల్ లభించింది.

# సంజీవ్ రాజీనామా

≫జయరాంకు ఎంపీగా సీటు ఖరారు చేసినట్లు సంకేతాలు అందుతున్నాయి. ప్రస్తుతానికి గుమ్మనూరు పార్లమెంటు నియోజక వర్గ ఇంచార్జిగా ఎంపికయ్యారు. ఇక ఎంపీ సీటు కూడా అయనకేనని పార్టీ చెప్పకనే చెబుతోంది. దీంతో సంజీవ్ కుమార్‌కు అవకాశం లేకుండాపోయింది. తన నిర్ణయంపై డాక్టర్ సంజీవ్ కుమార్ బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు.

జగన్‌ను కలవడానికి ఫోన్ చేస్తే ఎవరూ రిసీవ్ చేసుకోలేదని ఎంపీ సంజీవ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. బిసిలకు పెద్దపీట వేస్తామంటారు కానీ.. అది చేతల్లో ఉండదన్నారు. తన అనుచరులు, మద్దతుదారులు, బంధువర్గంతో చర్చించిన తర్వాతే రాజీనామా నిర్ణయం తీసుకున్నానని వెల్లడించారు. బుధవారం ఉదయమే వైఎస్సార్సీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశానని, ఇంకా ఏ పార్టీలో చేరాలనే దానిపై నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. తన సన్నిహిత వర్గాలతో చర్చించిన తర్వాత భవిష్యత్ గురించి ఆలోచిస్తానని చెప్పారు. మరో 10, 20 ఏళ్లు రాజకీయాల్లో కొనసాగాలని కోరుకుంటున్నానని, తన ఆలోచనలను ప్రజల కోసం ఉపయోగించాలన్నదే తన కోరిక అని డాక్టర్ సంజీవ్ కుమార్ తెలిపారు.

# పవన్‌తో రాయుడు భేటీ

≫ఆడుతున్నప్పుడు రాజకీయాలకు దూరంగా ఉండాల్సిన అవసరముందన్నారు. అటువంటి రాయుడు పవన్ కల్యాణ్‌ను కలుసుకోవడంతో రాజకీయంగా సంచలనంగా మారింది. రాయుడు జనసేనలో చేరుతున్నారనే ప్రచారం విస్తృతంగా జరుగుతుంది. వైకాంగ్రెస్‌కు రాయుడు రాజీనామా చేసిన తరువాత టిడిపికి అత్యంత సన్నిహితంగా ఉండే ఓ ప్రచురణ, ప్రసారమాధ్యమ అధినేత రంగంలోకి దిగారంటున్నారు. ఆయన ఒత్తిడి మేరకు పవన్‌కు, అంబటికి ఉమ్మడి బంధువు ద్వారా జనసేన నేత నుంచి పిలుపు వచ్చిందంటున్నారు. అంబటిని తనకు తోడుగా ఉండమని పవన్ కోరినట్లు ప్రచారం జరుగుతుంది. రాజకీయాల్లోకి వెళ్లాలా క్రికెట్ కేరియర్ కొనసాగించాలా అనే అంశంపై అంబటి సందిగ్ధంలో ఉన్నారంటున్నారు. ఆయన పవన్ ఎటువంటి మాట ఇవ్వలేదని పలువురి సమాచారం, వాస్తవానికి అంబటి సుదీర్ఘకాలం నుంచి పవన్‌తో టచ్‌లో ఉన్నారంటున్నారు. మధ్యలోనే ఆయన సిఎం జగన్ వైపు మొగ్గుచూపారంటున్నారు. ఇప్పుడు అంబటి నిర్ణయం మార్చుకుని పవన్‌కు దగ్గరవ్వాలనుకుంటున్నారని జనసేన నేతలంటున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 11-01-2024, గురువారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
అమావాస్య సా.5.27, పూర్వాషాఢ సా.5.38
వ.రా.12.51-2.18, దు.ఉ.10.31-11.16
2) మ.2.59-3.44, ఉత్తరాషాఢ కార్తె
శుభసమయం లేదు
రాహుకాలం - మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** సహాయం కోసం ప్రత్యర్థులు మీ దగ్గరకు రావడం విశేషం. దైవదర్శనం చేసుకుంటారు.

**వృషభం :** చిరకాల స్వప్నం నెరవేరే సమయం. సంతానం నుండి ధన వస్తు లాభాలు పొందుతారు.

**మిథునం :** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. పోటీపరీక్షల్లో విజయం సాధిస్తారు

**కర్కాటకం :** ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగా ఉన్న అవసరాలకు డబ్బు అందుతుంది. ధనలాభం.

**సింహం :** క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు.

**కన్య :** గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. నూతన అవకాశాలు లభిస్తాయి.

**తుల :** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాల వారికి ప్రభుత్వ రంగాల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**వృశ్చికం :** ఇతరుల విషయంలో జోక్యం తగదు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

**ధనుస్సు :** భాగస్వామ్య వ్యాపారాలలో అధిక లాభాలు పొందుతారు. వాహన యోగం.

**మకరం :** కాంట్రాక్టులు లాభిస్తాయి. ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాలు అందుతాయి.

**కుంభం :** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాల వారికి అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**మీనం :** నిరుద్యోగులు శుభవార్తలు వింటారు. ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కొం, హైదరాబాద్


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM


బిల్కిస్ బానో కేసు దోషులలో 9 మంది మిస్సింగ్

5లో

కోవింద్ కమిటీకి ఐదువేల సిఫారసులు


తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

11-1-2024 గురువారం సంపుటి : 29 సంచిక : 342, పేజీలు : 10+4 వెల : 6.50


## పారిశుధ్య కార్మికుల సమ్మె తాత్కాలిక విరమణ

**విజయవాడ ప్రభాత వార్త ప్రతినిధి జనవరి 10 :** ఎపిలో పురపాలక సంఘాలు, కార్పొరేషన్ల పరిధిలో పనిచేసే పారిశుధ్య కార్మికుల సమ్మెను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు ప్రకటించారు. కార్మిక సంఘాలుతో ప్రభుత్వం బుధవారం నిర్వహించిన చర్చలు విజయవంతమయ్యాయి. పురపాలక సంఘాలు, కార్పొరేషన్ల పరిధిలో పనిచేసే పారిశుధ్య కార్మికుల సంఘాల ప్రతినిధులతో రాష్ట్ర సచివాలయంలో మంత్రుల బృందం మరొకసారి సమావేశం. ఏపీలో పారిశుధ్య కార్మికులు సమ్మెను తాత్కాలకంగా విరమిస్తున్నట్లు వెల్లడించారు. వారితో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన చర్చల్లో చర్చల్లో ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు రూ. 21వేల వేతనంతో పాటు, ఇతర సదుపాయాలు కల్పిస్తామన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ5లక్షల నుంచి రూ. 7లక్షలకు వేతనంపెంచుతున్నట్లు విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. 2019 నుంచి దరఖాస్తు చేసుకొని మృతుల కుటుంబాలు ఇప్పుడు చేసుకున్నా ఎక్స్ గ్రేషియో ఇస్తామన్నారు. ప్రతి సంక్రాంతి పండుగకు ప్రతి కార్మికులకు రూ. 1000 కొత్తబట్టలు ఇస్తామని ప్రకటించారు.

రాష్ట్ర వ్యాప్తంగా పురపాలక సంఘాలు, కార్పోరేషన్ల పరిధిలో పనిచేసే పారిశుధ్య కార్మికుల సమ్మె నేపథ్యంలో వారి డిమాండ్లపై మరోసారి చర్చించేందుకుసంబంధిత సంఘాల ప్రతినిధులతో ఈ రోజు రాష్ట్ర సచివాలయంలో సమావేశమైన మంత్రుల బృందం. ఈసమావేశంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై శ్రీ లక్ష్మి, సిడిఎంఎ కోటేశ్వరరావు రాష్ట్ర మున్సిపల్ ఉద్యోగులు సంఘాల నాయకులు ఆనంద్ రావు(వైయస్ఆర్‌టియూసి రాష్ట్ర ప్రెసిడెంట్), వై వి రమణ (వైయస్ఆర్‌టియూసి ప్రధాన కార్యదర్శి)ఎ రంగనాయకులు (ఏఐటియూసి రాష్ట్ర అధ్యక్షులు), పి సుబ్బారాయుడు (ఏఐటియూసి ప్రధాన కార్యదర్శి) అబ్రహం ≫2

# ప్రశాంతంగా ఎన్నికల ఏర్పాట్లు



- 22న ఓటర్ల తుది జాబితా విడుదల
- రాష్ట్రంలో పురుషుల కన్నా మహిళా ఓటర్లే ఎక్కువ
- 100 యేళ్లు దాటిన ఓటర్లు 1,174 మంది
- మొత్తం ఓటర్లు 4.07 కోట్లు, స్త్రీలు 2.07కోట్లు, పురుషులు 1.93 కోట్లు
- కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి రాజీవ్‌కుమార్

**విజయవాడ, జనవరి 10, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారి (సిఇసి) రాజీవ్‌కుమార్ తెలిపారు. ఎపి ఓటర్ల తుది జాబితాను ఈ నెల 22న విడుదల చేస్తామన్నారు. ఎన్నికల నిర్వాహణ, ఓటర్లచేర్పులు, మార్పులకు సంబంధించి రాజకీయ పార్టీలు తమ దృష్టికి తీసుకుని వచ్చిన ప్రతి అంశాన్ని పరిగణనలోకి తీసుకుని పరిశీలిస్తామన్నారు. బుధవారం నోవాటెల్ హోటల్‌లో సిఇసి రాజీవ్‌కుమార్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ ఏడాది లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయన్నారు. ఎన్నికలను స్వేచ్ఛాయుత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహిస్తామన్నారు. ఈ ఎన్నికలకు సంబంధించి తమ పర్యటనలో భాగంగా రాజకీయపార్టీల నాయకులతో నిన్న సమీక్షను నిర్వహించామన్నారు. వారి నుంచి నేరుగాను, లిఖిత పూర్వకంగా అనేక అంశాలను తెలుసుకున్నామన్నారు. ఓటర్ల జాబితాల్లో మార్పులపై కొన్ని రాజకీయపార్టీలు ఆందోళన వ్యక్తం చేసారన్నారు. పారామిలటరీ బలగాలతో ఎన్నికలు నిర్వహించాలని కొన్ని రాజకీయ పార్టీలు విజ్ఞప్తి చేశాయన్నారు. ఏపీ, తెలంగాణాలో రెండు చోట్లా కొందరు ఓట్లు నమోదు చేసుకున్న అంశాన్ని ఓ పార్టీ ప్రస్తావించిందన్నారు. ఎన్నికల్లో ధన ప్రభావాన్ని నియంత్రించాలని కొన్ని పార్టీలు కోరాయన్నారు.

రాష్ట్రంలో మొత్తం 4.07 కోట్లమంది ఓటర్లు ఉన్నారన్నారు. వారిలో మహిళలు అత్యధికంగా 2.07 కోట్లు, పురుషులు 1.93 కోట్లు మంది ఉన్నారన్నారు. మహిళా ఓటర్లు ఎక్కువగా ఉండటం శుభ పరిణామన్నారు. ఇంటి వద్ద నుంచి ఓటు వేసేందుకు 5.8 లక్షల మందికి అవకాశ ముందన్నారు. తొలిసారి ఓటు హక్కు వినియోగించుకునే వారి సంఖ్య 7.88లక్షలుగా ఉందన్నారు. వందేళ్ల దాటిన వృద్ధులు 1,174 మంది ఉన్నారన్నారు. మీడియా సమావేశానికిముందు రాష్ట్రంలో ఓటర్లు జాబితా, ఎన్నికల సంసిద్ధతతో ≫2

# ఇది టిడిపి-జనసేన సునామీ



బుధవారం తునిలో జరిగిన 'రా కదలిరా' బహిరంగసభలో చంద్రబాబు

### ఇక వైఎస్సార్సీ అడ్రస్ గల్లంతు

### 'రా కదలిరా' తుని బహిరంగ సభలో చంద్రబాబు

### కాకినాడకు పూర్వ వైభవం తెస్తానని హామీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , జనవరి 10, (ప్రభాతవార్త):** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ, జనసేన కూటమి సునామిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అడ్రస్ గల్లంతు ఖాయమని, పార్టీని బంగాళాఖాతంలో కలిపేయడం ఖాయమని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కాకినాడజిల్లా తుని నియోజకవర్గంలో బుధవారం తెలుగుదేశం పార్టీ నిర్వహించిన "రా కదలిరా" బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఆప్యాయత ఆతిథ్యం అనురాగాలకు మారుపేరు తూర్పుగోదావరి జిల్లా అని కొనియాడారు. జిల్లా అంతా నీతి నిజాయితీలకు మారుపేరుగా ప్రసిద్ధి చెందిందన్నారు. మరో ప్రక్క అనునిత్యం పెళ్లిళ్ల వ్రతాలతో కలకలలాడే సత్యదేవుని ఆలయం కూడా ఈ జిల్లాలో ఉందని పేర్కొన్నారు. పేదల బలహీనతను ఆసరా చేసుకుని 10 రూపాయలు ఇచ్చి 100 లాక్కుంటూ ప్రజలను ఈ ప్రభుత్వం దోచుకుంటుందన్నారు. అధికారం రాగానే మద్యపాన నిషేధమని చెప్పిన జగన్, ఇవాళ అనేక రకాల పేర్లతో మద్యం తీసుకువచ్చి పేదలను దోచుకుంటున్నారన్నారు. అప్పుల పాపారావులా జగన్ తయారయ్యారన్నారు.

రాష్ట్రంలో ఆదాయానికి సమానంగా 13లక్షల కోట్లు అప్పులు చేశారని తెలిపారు. కలెక్టర్, తహసీల్దార్ కార్యాలయాలు, రైతు భరోసా కేంద్రాలను కూడా తాకట్టు పెట్టిన ఘనుడు జగన్ అని విమర్శించారు. సంక్షేమ పథకాలకు నాంది పలికింది తెలుగుదేశం ప్రభుత్వమేనన్నారు. ఐదు రూపాయలకే భోజనాన్ని పెట్టే అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసి పేద ప్రజలకు కడుపు నిండా అన్నం పెట్టేవారమని పేర్కొన్నారు. నేడు రాష్ట్రంలో పేద ప్రజలు సంక్రాంతి పండుగను కూడా చేసుకోలేని పరిస్థితి తలెత్తుతుందన్నారు. నిత్యవసర వస్తువులు, పెట్రోల్, డీజీల్, గ్యాస్ ధరలు, గతంలో కంటే ఐదు రెట్లు పెరిగాయన్నారు. ఈ సందర్భంగా గత రేట్లు నేడు రేట్లను తెలియజేశారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పండుగ సమయంలో ఉచితంగా సరుకులు ఇచ్చే వారని గుర్తు చేశారు. యువతకు ఉద్యోగాలు ఇస్తానని మోసం చేశారన్నారు. వైఎస్సార్సీ అధికారంలో ఒక ఉద్యోగం కూడా రాలేదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారులకు వస్తే ఏడాదికి నాలుగు లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని ఉద్యోగం వచ్చే వరకు నెలకి మూడు వేలు చొప్పున నిరుద్యోగ భృతి కల్పిస్తామని, రైతులను అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. ఆక్వారంగం అభివృద్ధి, పోర్టుల అభివృద్ధి, టూరిజం అభివృద్ధి ద్వారా సంపద సృష్టిస్తామన్నారు. రాష్ట్రాన్ని స్వర్ణ యుగంగా మారుస్తామని ≫2



## షిండేదే శివసేన

### 40 మందిపై అనర్హత వేటు పిటిషన్లు డిస్మిస్

### నిర్ణయాన్ని ప్రకటించిన మహారాష్ట్ర స్పీకర్ నర్వేకర్

**ముంబయి, జనవరి 10:** ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన అసలైన శివసేన పార్టీ అని మహారాష్ట్ర శాసనసభ స్పీకర్ రాహుల్ నర్వేకర్ ప్రకటించారు. 2022 నుంచి నడుస్తున్న ముఠాల నేపథ్యంలో ఇరువర్గాలు సుప్రీం కోర్టు వరకూ వెళ్లాయి. ఈనేపథ్యంలో 40 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని ఉద్ధవ్‌థాకరే వర్గం స్పీకర్‌కు సైతం ఫిర్యాదులుచేసింది. సుదీర్ఘ కాలం పాటు నలిగిన ఈ వివాదంలో ఎట్టకేలకు స్పీకర్ నర్వేకర్ షిండేవర్గమే అసలైన శివసేన అని తేల్చి చెప్పారు. వారిని సస్పెండ్ చేయలేమని ప్రకటించారు. రాజ్యాంగం నిబంధనలనున అనుసరించి ఎన్నికల కమిషన్ నివేదికలను పరిగణనలోనికి తీసుకుని నాయకత్వ క్రమాన్ని నిర్ణయించగలమని అన్నారు. ఇరువర్గాల వాదనలను పరిశీలించిన స్పీకర్ ఏక్‌నాథ్‌షిండే ఆధ్వర్యంలోని వర్గమే అసలైన శివసేన అని ప్రకటించారు. షిండే వర్గం శివసేన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయ ≫2

# బిజెపితో వైఎస్సార్సీ రహస్య ఒప్పందం

### రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జి మాణికం ఠాగూర్

**విజయవాడ, జనవరి 10, ప్రభాతవార్త ప్రతినిధి:** భారతీయ జనతాపార్టీతో వైకాంగ్రెస్ పార్టీ రహస్య ఒప్పందం పెట్టుకుందని ఎపి కాంగ్రెస్ ఇన్‌చార్జి మాణిక్యం ఠాగూర్ అన్నారు. ఎపిలో కాంగ్రెస్‌కు మళ్లీ పాత వైభవం వస్తుందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో తమ పార్టీ అద్భుతాలు చేస్తుందన్నారు. తమ పార్టీ నాయకురాలు షర్మిల ఎక్కడ రాజకీయంగా క్రియా శీలకంగా పని చేయాలనే అంశంపై ఏఐసిసి అధ్యక్షుడు ఖర్గే నిర్ణయిస్తారన్నారు. విజయవాడలో పిసిసి కార్యాలయం ఆంధ్ర రత్న భవనంలో ఆయన రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజుతో కలిసి మీడియాతో మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేస్తున్న చారిత్రాత్మక తప్పిదాలకు ఎపి ప్రభుత్వం, అధికార పార్టీ సహకరిస్తున్నాయన్నారు. సిఎఎ, రైతులకు తీవ్రంగా నష్టం చేకూర్చేటువంటి వివిధ రకాల నల్లచట్టాలకు సంబంధించి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వం కనీసం ప్రశ్నించే ప్రయత్నం చేయలేదన్నారు. మోదీ మెసానికి కేరాఫ్ అడ్రసు అన్నారు. ఏపీలో బిజెపికి బీటీమ్‌గా వైకాంగ్రెస్‌పార్టీ ఉందన్నారు. పవన్ కల్యాణ్, తెలుగుదేశంలు బిజెపికి తొత్తులన్నారు. ఈ మూడు పార్టీలు వచ్చే ఎన్నికల్లో కలిసే పనిచేస్తాయన్నారు. మోడీ అనుకూల శక్తులతో కలిసి కాంగ్రెస్ పనిచేయదన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కుమార్తె షర్మిల ప్రస్తుతం కాంగ్రెస్‌లో భాగమన్నారు. ఎపిలో ఆమె ఎపిలో ఏ మేరకు పనిచేయాలన్నది తమ పార్టీ అధిష్టానం నిర్ణయిస్తోందన్నారు. రాహుల్‌గాంధీని ప్రధానిగా చేయాలని వైఎస్సార్ కలఅన్నారు.



అందుకు అనుగుణంగా ఎపిలో షర్మిల పనిచేస్తారన్నారు. 2024లో ఏపీలో కాంగ్రెస్ మంచిస్థితిలోకి వస్తోందన్నారు. గత రెండు సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ ఆశించిన స్థాయిలో పుంజుకోలేదన్నారు. ఇప్పుడు ఎపి పార్టీ శక్తివంతమవుతుందన్నారు. తమకు బలీయమైన కార్యకర్తలున్నారన్నారు. వారిలో నాయకత్వ మార్గనిర్దేశనం లేక కొంత నిస్పృహ కన్పించినా ఇప్పుడు వారిలో కొత్త ఉత్సాహం కన్పిస్తోందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు పూర్వవైభవం వస్తుందన్నారు. వైఎస్సార్ తమ పార్టీనేత అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆయన పెట్టిన ప్రతి సంక్షేమ కార్యక్రమం గురించి ≫2



# పవన్‌తో రాయుడు భేటీ

### జనసేనలో చేరే అవకాశం

**విజయవాడ, జనవరి 10, ప్రభాతవార్త ప్రతినిధి:** పవన్ కల్యాణ్‌తో క్రికెటర్ అంబటి తిరుపతి రాయుడు భేటీ అయ్యారు. ఆయన జనసేనలో చేరే అవకాశాలున్నట్లు కీలక సమాచారం. రాయుడు ఇటీవల వైకాంగ్రెస్‌పార్టీలో చేరి పట్టుమని 10 రోజుల్లోనే ఆ పార్టీకి రాజీనామా చేసారు. ఆ సందర్భంలో రాజకీయాలనుంచి తాను దూరం కావడానికి కేవలం వృత్తిపరమైన అంశాలే కారణమని ప్రముఖ క్రికెటర్ అంబటి తిరుపతి రాయుడు ప్రకటించారు. జనవరి 20 నుంచి దుబాయ్‌లో జరగబోయే ఇంటర్నేషనల్ లీగ్ టీ 20లో ఎంఐ ఎమిరేట్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తాను. వృత్తిపరమైన క్రికెట్ ≫2

### వైఎస్సార్సీకి కర్నూలు ఎంపి

# సంజీవ్ రాజీనామా

### ఎంపి సీటు ఇవ్వకపోవడమే కారణం

### మంత్రి గుమ్మనూరుకు కర్నూలు ఎంపి సీటుపై నిరసన



**కర్నూలు, జనవరి 10, ప్రభాతవార్త :** వైఎస్సార్సీకి కర్నూలు ఎంపి సంజీవ్ కుమార్ రాజీనామా చేశారు. ఫిబ్రవరి మొదటి వారంలో స్పీకర్ ఫార్మెట్‌లో పార్లమెంట్ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని ప్రకటించారు. అసలు వైఎస్సార్సీలో బిసి నాయకులకు ప్రాధాన్యత లేదని విమర్శలు గుప్పించాడు. బుధవారం ఆయన అమరావతి నుంచి ఈ ప్రకటన చేశారు. సంజీవ్ కుమార్‌ను ఇటీవల వైఎస్సార్సీ అధినాయకత్వం కర్నూలు పార్లమెంటు స్థానం ఇన్చార్జి పదవి నుంచి తప్పించింది. ఈ కారణంగానే ఆయన మనస్తాపానికి గురై రాజీనామా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వైఎస్సార్సీలో చేపట్టిన ఇన్ ఛార్జ్‌ల మార్పుల్లో భాగంగా కర్నూలు జిల్లా ఆలూరు నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి గుమ్మనూరు జయరాంను ఈసారి ఎంపిగా పంపాలని సిఎం జగన్ నిర్ణయించారు.

దీంతో సిట్టింగ్ ఎంపిగా ఉన్న డాక్టర్ సంజీవ్ కుమార్‌కు మొండిచేయి తప్పదని తేలిపోయింది. దీనిపై సిఎం జగన్‌ను కలిసి విజ్ఞప్తి చేసినా ఫలితం లేకపోవడంతో సంజీవ్ కుమార్ ఎంపీ పదవితో పాటు, పార్టీకి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి కర్నూలు జిల్లాలో చేపడుతున్న మార్పుల్లో మంత్రి గుమ్మనూరు జయరాంకు ఈసారి టికెట్ కష్టంగా మారింది. అయితే కర్నాటకలో మంత్రిగా ఉన్న నాగేంద్రకు సోదరుడైన జయరాం అక్కడి నుంచి లాబీయింగ్ చేయించుకుని ఎంపి సీటు ఖరారు చేసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. అదే సమయంలో నాగేంద్రకు బద్ధశత్రువైన కర్నాటక బిజెపి మాజీ మంత్రి శ్రీరాములు ఈసారి జయరాంకు ఎంపి టికెట్ దక్కకుండా పట్టుబట్టినట్లు కూడా తెలుస్తోంది. ఈ పోరులో సిఎం జగన్ ≫2

### కొనసాగుతున్న

# అంగన్‌వాడీల ఆందోళన

**విజయవాడ, జనవరి 10, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వం విధించిన గడువు ముగిసి రెండు రోజులవుతున్నా రాష్ట్రంలో అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతుంది, ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు పోరాటం ఆగదని అంగన్‌వాడీలు స్పష్టం చేశారు. వారు బుధవారం తీవ్రస్థాయిలో ఆందోళన సాగించారు. వివిధ జిల్లాలో రాస్తారోకోలు నిర్వహించారు. అంగన్వాడీల రిలే నిరాహార దీక్షలు నిరవధికంగా కొనసాగుతున్నాయి. 24 గంటల పాటు అంగన్‌వాడీల రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.

ఎస్మా ప్రయోగాలేవీ అంగన్వాడీలని కదపలేవని వారు స్పష్టం చేశారు. ఆందోళన నెల దాటిన సందర్భాన్ని గుర్తు చేస్తూ వినూత్నంగా 30వ నెంబర్ ఆకారంలో కూర్చొని తమ డిమాండ్లను నెరవేర్చాలని అంగన్‌వాడీలసమ్మె చేస్తున్నారు మరోవైపు సమ్మె చేస్తున్న అంగన్వాడీల ఇంటి అడ్రస్‌లను సూపర్వైజర్లు అడుగుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఇంటి అడ్రస్ చెప్పేందుకు అంగన్వాడీలు నిరాకరిస్తున్నారు.

అంగన్వాడీల సెంట్రల్ వద్దకు వెళ్లాలని. ఇంటి అడ్రస్‌లు చెప్పమని అంగన్‌వాడీలు తేల్చి చెబుతున్నారు. తమను ఉద్యోగాలనుంచి తొలిగించేందుకు ప్రయత్నిస్తే తీవ్ర పరిణామాలుంటాయని వారు హెచ్చరిస్తున్నారు. తమకు జీతాలు పెంచి తక్షణం అమలు చేయాలని కోరారు. అంగన్‌వాడీలను ప్రభుత్వ ఎస్మా చట్టపరిధిలోకి తీసుకుని వచ్చింది. అత్యవసర సేవల విభాగపరిధిలో ఉన్న అంగన్‌వాడీలను 8వ తేదిలోపు విధులకు హాజరు కావాలని ప్రభుత్వం ఆదేశించింది. వారికి నోటీసులు జారీ చేసింది. రాష్ట్రంలో అంగన్‌వాడీ ఆందోళన కొనసాగుతుంది.

### చంద్రబాబుకు భారీగా ఊరట

# మూడు కేసుల్లో ముందస్తు బెయిలు

**విజయవాడ, జనవరి 10, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం అధినేత చంద్రబాబుకు హైకోర్టులో బుధవారం భారీ ఊరట లభించింది. మూడు కేసుల్లో ఒకే సారి హైకోర్టు ఆయనకు ముందస్తు బేయిల్‌ను మంజూరు చేసింది. ఉచిత ఇసుక పాలసీ ముసుగులో చంద్రబాబు తన వర్గీయులకు భారీగా ప్రయోజనం చేకూర్చారన్నది సిఐడి ఆరోపణ, అమరావతి ఇన్నర్‌రింగ్ రోడ్డులోను ఆయన అవకతవకకు పాల్పడ్డారని, మద్యం వ్యవహారాల్లో ఆయన గుర్తించదగిన నేరాలు చేసారని సిఐడి అభియోగం. ఈ మూడు అంశాలకు సంబంధించి సిఐడి ఆయన వేర్వేరు ≫2



బుధవారం సిఎం జగన్‌తో భేటీ అయిన కేశినేని నాని

### టిడిపికి, ఎంపి పదవికి

# కేశినేని రాజీనామా

### వైఎస్సార్సీలో చేరే అవకాశం

**విజయవాడ, జనవరి 10, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీకి కేశినేని శ్రీనివాస్(నాని) తెలుగుదేశం పార్టీ రాజీనామా చేసారు. ఆయన పార్లమెంట్ సభ్యత్వానికి రాజీనామా చేసారు. తన రాజీనామాను ఆమోదించాలని ఆయన లోక్‌సభ స్పీకరు ఓంబిర్లాను కోరారు. పార్టీకి రాజీనామా చేసిన కేశినేని నాని ఆ పత్రాన్ని టిడిపి అధినేత చంద్రబాబుకు పంపించారు. పార్టీలో తనకు కల్పించిన అవకాశాలకుగాను కృతజ్ఞతలు తెలిపారు. వ్యక్తిగత కారణాల రీత్యా రాజీనామా చేస్తున్నానని రాజీనామా లేఖలో ఆయన వివరించారు. ఈ ఉదయం సీఎం జగన్‌ను నాని ఆయన కార్యాలయంలో కలుసుకున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో ≫2

వార్త


సంకల్ప బలం ఉన్నవారు ప్రపంచం మొత్తాన్నే తనకు అనుకూలంగా మలచుకోగలుగుతారు.

- గోథే

# తెలుగు వెలగాలి..

దేశభాషలందు తెలుగులెస్స.. కన్నడ ప్రభువైన శ్రీకృష్ణదేవరాయలు ఆరు శతాబ్దాల క్రితం తెలుగు భాషకు అగ్రాసనం ఇస్తూ అన్నమాటలివి. నాటి నుంచి నేటి వరకు తెలుగు భాష గురించి మాట్లాడే ఏ వేదిక మీద చూసినా మొదటగా వినిపించే మాటలు కూడా ఇవే. కొత్త సంవత్సరం మొదలు కాగానే 5,6,7 తేదీలలో రాజమహేంద్రవరంలో జరిగిన రెండవ అంతర్జాతీయ మహాసభలలో కూడా అడుగడుగునా, ప్రతినోటా ఇవేమాటలు ప్రతిధ్వనించాయి. గోదావరీ తీరం, రాజరాజనరేంద్రుని రాజధానిలో మూడు రోజులు ఎంతో అట్టహాసంగా ఈ సభలు జరగడం అన్ని తెలుగు హృదయాలను ఎంతో పులకింపచేసిందంటే అతిశయోక్తికాదు. తెలుగు భాషలోని అన్ని ప్రక్రియలను ప్రదర్శించేలా ఈ సభలు జరగడం ఒక విశేషమైతే, తెలుగు నుడికారానికి గుడికట్టేలా సాహిత్య సమావేశాలు జరగడం మరో విశేషం.తెలుగు సాంస్కృతిక రాజధానిగా పేరొందిన రాజమహేంద్రవరం లో ఇంతటి భారీ స్థాయిలో తెలుగుసభలు జరగడం ఇదే మొదటిసారి అయినా,ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో అనితర సాధ్యంగా జరగడం చెప్పుకోదగిన మరో విశేషం.రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాలలోని కొన్ని వందల మంది భాషాప్రతినిధులు,పండితులు,కవులు, కళాకారులు, ఆధ్యాత్మిక వేత్తలు ఈ సభలకు హాజరై తమ వాణిని వినిపించారు.పలువురు కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల గవర్నర్లు, తెలుగు రాష్ట్రాల మంత్రులు, న్యాయమూర్తులు కూడా పాల్గొని తమ సందేశాలు వినిపించారు. ఆకట్టుకున్న పుస్తక ప్రదర్శనలు, అలరించిన తెలుగురుచులు సరేసరి. కానీ తెలుగుకు ఇలాంటి సభలలో కనిపించే ఆదరణ వాటి వెలుపల ప్రభుత్వ సంస్థలలో గాని, విద్యా సంస్థలలోగాని ఎంత కనిపిస్తున్నదన్నదే సందేహం. గతం లోను కొన్నిసార్లు ప్రపంచ తెలుగు మహాసభలు జరిగాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు రాజధానిగా ఉన్న హైదరాబాద్‌లో 1975లో మొదటిసారి ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించారు. ఈ సభల సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఒక తపాల బిళ్లను కూడా విడుదల చేసింది. అప్పట్లో ఆ సభలు భాషాపరంగా, సంస్కృతి పరంగా ఎంతో ప్రభావితం చేశాయి. తర్వాత 1981 వరకు మళ్లీ అటువంటి సభల ఊసేలేదు. రెండవ ప్రపంచ తెలుగు సభలు ఆ సంవత్సరంలో జరిగిన తర్వాత మళ్లీ 1990 దాకా పెద్ద విరామం. ఆ తర్వాత నాల్గవ సభలు 2012లో గాని మళ్లీ జరగలేదు. 'మా తెలుగు తల్లికి మల్లెపూదండ' అనే తెలుగు స్ఫూర్తిని చాటే అద్భుతమైన గీతం మొదటిసారి మొదటి సభలలోనే వినిపించింది. తెలుగు గడ్డపై జరిగిన ఆ సభల తర్వాత రెండో సభలు కౌలాలంపూర్‌లోను, మూడవ సభలు మారిషస్‌లోను జరగడంతో తెలుగు భాషాభిమానులకు ఆ వార్తలు తెలిసాయి తప్ప, వాటిలో పాల్గొన్న వారు అతి తక్కువ. ఆ తర్వాత నాల్గవ సభలు తిరుపతిలోను, ఐదవ సభలు 2017లో మళ్లీ హైదరాబాద్‌లోను జరిగాయి. ఆ తర్వాత మళ్లీ కదలిక తగ్గింది. ఆ దశలో ఆంధ్ర సారస్వత పరిషత్ 'అంతర్జాతీయ తెలుగు మహాసభలు' పేరుతో 2022లో భీమవరంలోను, తర్వా త రెండేళ్లకు ఇప్పుడు రాజమహేంద్రవరంలోను నిర్వహించింది. ప్రభుత్వం గాని, పరిషత్ వంటి భారీ సంస్థలు గాని ఇంత విరామంతో నిర్వహించడం వల్ల ఆ వేదికలపై చేసే తీర్మానాలు గాని, తీసుకొనే నిర్ణయాలు గాని ఆ సభల వరకే పరిమితమవుతున్నాయనే అభిప్రాయం వినబడుతోంది. అధికారభాషా సంఘం చట్టం 1966లోనే రూపొందించినా 1974లోగాని తెలుగు అధికార భాషా సంఘం అనేది ఏర్పాటు కాలేదు. తెలుగు భాషాభివృద్ధి కోసమే ఏర్పడిన ఈ సంస్థ కొంత కృషి చేసినట్లు కనిపించినా, ప్రభుత్వ కార్యాలయాలలో వినిపించే, కనిపించే తెలుగు 30 శాతం కంటె ఉండదేమో! ఇటువంటి పరిస్థితులలో ప్రభుత్వం గాని, సారస్వత పరిషత్ వంటి సంస్థలు గాని నిర్ణీత కాలానికి ఒకసారి తప్పనిసరిగా ప్రపంచ స్థాయి సభలు నిర్వహిస్తేనే ఏదైనా ప్రయోజనం కనిపించవచ్చు. అంతేకాదు, ఆ సభలలో చేసిన తీర్మానాలు, నిర్ణయాలు ప్రభుత్వపరంగా గాని,ఇతర సాంస్కృతిక సంస్థలతో కలిసి గాని అమలుజరిగే బాధ్యత కూడా తీసుకోవాలి. ప్రతి ప్రధాన పట్టణం, నగరాల్లో ఈ సభలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా విద్యార్థులందరు ప్రాథమిక దశ నుంచి తెలుగు తప్పని సరిగా చదివేట్లు చర్యలు తీసుకొంటేనే భాష పదికాలాల పాటు వర్ధిల్లుతుంది. యునెస్కో చెప్పినట్లు అంతరించిపోయే భాషల్లోకి తెలుగు చేరకుండా ఉండాలంటే ప్రతి అడుగులోను తెలుగు నుడికారం వినిపించేలా రెండు తెలుగుప్రభుత్వాలు గట్టి చర్యలు తీసుకోవాలి. అప్పుడే సభలు జరపడంవల్ల తగిన ప్రయోజనం సిద్ధిస్తుంది. రెండవ అంతర్జాతీయ తెలుగు మహాసభలు అద్వితీయంగా జరిగిన మాట నిజమేఅయినా, సారస్వత పరిషత్ ఈ స్ఫూర్తిని కొనసాగిస్తూ రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని ప్రాంతాలలో సభలునిర్వహించడానికి ప్రయత్నిస్తే తెలుగు వెలుగులు దశదిశలా ప్రసరిస్తాయి. ప్రాచీన తెలుగు కళారూపాలను పునరుద్ధరించడం, ప్రజలలో వ్యాప్తి చెందేలా చర్యలు తీసుకోవడం కూడా అవసరం.ఇందుకు ప్రభుత్వం కూడా పూనుకోవాలి.ఇతర దేశాలలోని తెలుగువారుకూడా మాతృభాషను మరువకుండా యధాశక్తి కృషి చేయడం అవసరం.కొంత కృషి జరుగుతోంది. ఇంకా జరగాలి. అన్నిటికంటే, ఎన్ని భాషలు నేర్చుకున్నా తెలుగు వారందరు తల్లిభాషలోనే మాట్లాడు తామనే ప్రతిజ్ఞ చేయాలి. తెలుగు మరింతగా వికసించాలంటే అదే ప్రధానం.

విద్య అనేది శాస్త్రాలను వివరించేందుకే పరిమితం కారాదు. ఒక పరిపూర్ణమైన మానవుని తీర్చిదిద్దే అసలైన విద్య.



రవీంద్రనాథ్ ఠాగూర్

సంస్కారం సభ్యత అనేవి ఎక్కడికి వెళ్లినా గౌరవం లభింపచేసే పాస్‌పోర్టులు.



జాన్సన్

## ప్రజావాక్కు



### ఒక్కసారి ఆలోచించండి!

ఉచిత పథకాలు ఎన్ని చేసినా ప్రజలకు అవి మేలు చేయడం అటుంచి, వారి బతుకులు మరింత భారమవుతున్నాయి. ఈ పథకాలు వికలాంగులకు, వృద్ధులకు,పేద రైతులకు ఉపయోగకరంగా ఉంటాయి. అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రో ధరలు, స్కూల్, కాలేజీల ఫీజులు విపరీతంగా పెరిగిపోతున్నాయి. వీటిని అదుపు చేయడానికి ఏరాజకీయ నాయకుడు ప్రయత్నించడం లేదు. ఎంత సేపుతమ ఓటుబ్యాంకును పెంచుకోవడానికే ప్రయత్నిస్తున్నారే తప్ప ప్రజల గురించి ఆలోచించడం లేదు. దేశంలో ఎక్కడ చూసినా ఏదో ఒక సమస్య. ఆందోళన, అలజడి వీటి గురించి ఆలోచించని నాయకులు అధికారం కోసం ఉపన్యాసాలు మాత్రం ఇస్తుంటారు. ప్రజలకు కావలసింది ఉపన్యాసాలు కాదు. మనిషికి అవసరమైన విద్య, వైద్యం, ఉపాధి వీటిని ప్రజలకు అందుబాటులో ఉంచాలి. సాధ్యమైనంతవరకు నిత్యవసర వస్తువుల ధరలు పెరగకుండా చూడాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### నీటి వృధాని అరికట్టాలి

ప్రతిరోజు ఉదయం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పలు కాలనీలలో రోడ్లపై నీరు పది ప్రవహంలా ప్రవహిస్తూ ఉంటున్నది. విచ్చలవిడిగా నీళ్లను ఇల్లువాకిలి ద్విచక్ర వాహనాలు, కార్లను శుభ్రం చేయడానికి వాడటం వల్ల ఈ పరిస్థితి ఏర్పడుతున్నది.పండుగలు,పబ్బాల రోజులలో పరిస్థితి విపరీతంగా ఉంటున్నది.గతకొన్ని సంవత్సరాలుగా అతివృష్టివర్షాలకుహైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న చెరువులు ఇతర రిజర్వాయర్లోకి నీరు సమృద్ధిగా ఉండడం వలన నీటి మట్టం పెరిగిందని అందరికీ తెలిసిన విషయమే. ఫలితంగా నీటిమట్టం పెరిగి ఇళ్లల్లోని బోరుబావుల్లోనీరు సమృద్ధిగా ఉంటున్నది.గత టిఆర్ఎస్ ప్రభుత్వం జిహెచ్ఎంసి పరిధిలోని అందరికీ ఉచితంగా నెలకు 20వేల లీటర్ల నీరు సరఫరా పథకం ప్రవేశపెట్టింది.

-దండంరాజు రాంచందర్‌రావు, పాతబోయినపల్లి

### టెస్టులు నిర్వహించాలి

కేరళలో కరోనావైరస్ కొత్త సబ్‌వేరియంట్ జెఎన్-1 కేసులు వెలుగు చూశాయి. భారత్‌సహా 38 దేశాల్లో ఈ కొత్త వేరియంట్‌ని గుర్తించినట్లు కేంద్రఆరోగ్యశాఖ వెల్లడించింది. రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలి. కొత్త కేసులపై నిఘా ఉంచాలి.ఆర్‌టిసిఆర్ టెస్టులు ఎక్కువ సంఖ్యలో చేయాలి. అందులో జీనోమ్ సీక్వెన్స్ టెస్టులు నిర్వహించాలి.

- మా.శ్రీ.రాజు, పాల్వంచ

### ప్రజలు గుణపాఠం చెప్పినా..

రాష్ట్రవిభజన జరిగిన తొమ్మిది సంవత్సరాల తరువాత కాంగ్రెస్‌పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చింది. వచ్చిన వెంటనే పేద ప్రజలకు సేవ చేయడంలో వేగాన్ని కనబరిచింది. రెండు గ్యారంటీలను అమలు చేసింది. మిగిలిన గ్యారంటీల అమలు కోసం ప్రజాపాలన ప్రారంభించి ప్రజల నుంచి దరఖాస్తులను సేకరించింది. వారంరోజుల్లో లక్షలాది మంది దరఖాస్తు చేసుకున్నారు. వారందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేసే ప్రయత్నం చేస్తుంది. అర్హులకు సంక్షేమ పథకాల ఫలాలు అందించడానికి కృషిచేస్తుంది. అందుకు వందరోజుల సమయం ఉంది.అయితే బిఆర్ఎస్,బిజెపిలు ఇప్పటికిప్పుడు ఆరు గ్యారంటీలను అమలుచేసి తీరాలంటున్నారు. ఈగ్యారంటీల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అదేపనిగా విమర్శిస్తున్నారు. అవును మరి అలాచేయకపోతే అవి ప్రతిపక్షలెందుకు అవుతాయి.

-మిథునం, హైదరాబాద్

### అందరూ ఆచరించాలి

అయోధ్య శ్రీరామజన్మభూమిలో నిర్మిస్తున్న నూతన మందిరంలో 22జనవరి 2024వ తేదీన నూతన విగ్రహాప్రాణప్రతిష్ట గావింపబడుతున్నందుకు ప్రపంచంలోని శ్రీరామ భక్తులే కాదు ప్రతి హిందువు ఎంతోసంతోషిస్తున్నాడు. ఆనాడు ప్రతి ఊర్లోని దేవాలయంలో భజనలు,కీర్తనలు, హారతులు, పూజలు చేసుకోవాలని, హనుమాన్ చాలీసా, సుందరకాండ పారాయణ చేయాలని, భక్తితో నిండిన హృదయాలతో ఆ దినమంతా గడపాలని కొందరు భక్తులు సూచించారు. తు.చ తప్పకుండా ఆచరిస్తే యావత్రపంచంలో భారతదేశం అగ్రస్థానాన్ని చేరుకోదా?

-రాచమడుగు శ్రీనివాసులు, అనంతపురంజిల్లా

### అర్హత ఉన్నవారికి ఉద్యోగాలివ్వాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డిఎస్సీ 98అర్హత సాధించిన వారందరికీ ఉద్యోగాలివ్వాలని కోరుతూ పలువురు అభ్యర్థులు అనేకసార్లు ప్రభుత్వానికి వినతులు అందచేశారు. ఎన్నిసార్లు వినతులిచ్చినా ప్రయోజనం లేకపోయింది. గతంలో డిఎస్సీ 98లో అర్హత సాధించిన వారికి 4,072 మందికి మినిమమ్ టైమ్‌స్కేల్ ఉద్యోగాలు ఇచ్చారు.అయితే డిఎస్సీ 98లో అర్హతకలిగిన వారు మరో2,363 మంది ఉన్నారు. గతంలో రిజర్వేషన్లు పాటించకుండా మెరిట్ ప్రాతిపదికన అధికశాతం ఒసి అభ్యర్థులకు మాత్రమే కేటాయించారు. దీనివల్ల ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనారిటీ అభ్యర్థులకు అన్యాయం జరిగింది. ఇప్పటికైనా ప్రభుత్వం డిఎస్సీ 98లో అర్హత సాధించిన వారందరికీ ఉద్యోగాలు ఇవ్వాలి.

-వి.సురేష్, నెల్లూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రైతు భరోసాను సవరించండి!

**రైతు భరోసా పథకాన్ని వాస్తవ సాగుదారులకు (కౌలు రైతులకు) అందించాలి. పండించిన ప్రతి పంటకు బోనస్ రూపంలో రాష్ట్రప్రభుత్వం చెల్లిస్తే కనుక నిజమైన వ్యవసాయదారులకు ఎంతో మేలు జరుగుతుంది. కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం పండించిన పంటలకు బోనస్ ఇస్తానని రైతాంగానికి హామీ ఇచ్చింది. బోనస్ కనుకఇస్తే నిజమైన వాస్తవ సాగుదారుల కు మాత్రమే లాభం చేకూరుతుంది. గత ప్రభుత్వ హయాంలో రైతుబంధు పథకం నయాభూస్వామ్య విధానానికి తెరతీసిందని, అదే విధంగా రియల్‌ఎస్టేట్ వ్యాపారస్తులకు ఏటిఎంగా మారిందని రాష్ట్ర ప్రజలు భావించి బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఓడిపోవడానికి ఇది కూడా ఒక ప్రధానమైన కారణమే కాబట్టి ఈ ప్రభుత్వం ఆ తప్పిదం చేయదని ప్రజలు భావిస్తున్నారు.**



పులిరాజు

అప్పటి తెలంగాణ ప్రభుత్వం 10 మే 2018లో తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి పెట్టుబడి సహాయం కింద ఒక పంటకు ఒక ఎకరానికి ఐదువేల రూపాయల చొప్పున ప్రతి సంవత్సరం రెండు దఫాలుగా 10వేల రూపాయలుగా నేరుగా రైతు ఖాతాలోకి నగదును అందించే ప్రక్రియను 'రైతుబంధు' పేరుతో ప్రారంభించారు. దీనిని ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 'రైతు భరోసా' పేరుతో ఒక ఎకరాకు 15వేల రూపాయల చొప్పున అందిస్తామని హామీ ఇచ్చింది. ఈ హామీని నిలబెట్టుకోవడానికి ప్రభుత్వం జనవరి 6వ తేదీవరకు 25 లక్షల మంది రైతుల ఖాతాలో ఎకరాకు 7500 రూపాయల చొప్పున వేసింది. తెలంగాణ రాష్ట్రం భౌగోళిక విస్తీర్ణం సుమారు 2,76,94,787 ఎకరాలు. వ్యవసాయ యోగ్యమైన భూమి సుమారు 1,67,65,311 ఎకరాలు ప్రస్తుతం సాగుచేస్తున్న భూమి 1,35,89,842 ఎకరాలు. 2023 వానాకాలం సీజన్ కింద రాష్ట్ర ప్రభుత్వం 68,94,486 మంది రైతులకు 7,62,474 కోట్ల రూపాయలను రైతుబంధు కింద పట్టాదారులకు పంపిణీ చేసింది. ఇప్పటివరకు రైతుబంధు పథకాన్ని 10 దఫాలుగా గత ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానికి 73,81,704 కోట్ల రూపాయలు పంపిణీ చేసింది. అంటే దాదాపు గత రాష్ట్ర బడ్జెట్లో రైతుబంధు పథకం కింద ఒక సంవత్సరానికి 15వేల కోట్ల రూపాయలను కేటాయించింది. గత వానాకాలం సీజన్‌లో 7624.74 కోట్ల రూపాయలు రైతుబంధు కింద పంపిణీ చేసింది. అంటే ఒక కోటి 52 లక్షల ఎకరాలకు పంపిణీ చేసినట్లు లెక్క. సుమారు ప్రతి యాసంగికి, వానాకాలానికి కేవలం ఆరు లక్షల ఎకరాల సాగుభూమి పెరిగింది అన్నమాట. కానీ వాస్తవానికి వానాకాలంలో సుమారు ఒక కోటి 35 లక్షల ఎకరాల భూమిని సాగు చేస్తే అందులో సగం మాత్రమే యాసంగిలోసాగు చేస్తారు. అంటే దాదాపు సగం భూమికి సాగు చేయకుండా రైతుబంధు ఇస్తున్నారు. సుమారు 3,750 కోట్ల రూపాయల ప్రతి యాసంగి సీజన్లో కోల్పోతున్నాం. వానాకాలంలో కూడా దాదాపుగా ఒక కోటి 30లక్షల ఎకరాల భూమిని మాత్రమే సాగు చేస్తున్నారు. అంటే దాదాపుగా 33లక్షల ఎకరాల సాగు చేయని భూమికి కూడా రైతుబంధును అంటే సుమారు 3,300 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమచేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా భూముల ధరలు ఆకాశాన్ని అంటాయి. లక్షల ఎకరాలను పట్టణ ప్రాంత వాసులు కొనుక్కొని చుట్టూ కాంపౌండ్ వాలు పెట్టుకొని అందులో పంటలు పండించకుండా, బంజరు భూములకు కూడా రైతుబంధు తీసుకుంటున్న వారు చాలా మంది ఉన్నారు. అదే విధంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరు మీద సంవత్సరానికి లక్ష ఎకరాలు వ్యవసాయభూమి వ్యవసాయ తరపున మారుతుంది. ఆ భూములను ప్లాట్ల రూపంలో అమ్మి కూడా రైతుబంధును పొందుతున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో గ్రామీణ ప్రాంత భూములు పట్టణ ప్రాంతానికి చెందిన ధనవంతులు కొనుగోలు చేస్తున్నారు. ఇందులో పెద్ద పెద్ద వ్యాపారస్తులు, రాజకీయ నాయకులు (గతంలో ఒక మాజీ మంత్రి ఒకసభలో మాట్లాడుతూ నాకు 600 ఎకరాల భూమి ఉంది అని సభాముఖంగా ప్రకటించాడు. ఒక పార్టీ అని కాదు అన్ని పార్టీల నాయకులకు వందల ఎకరాల భూములు ఉన్నాయి. వీరందరూ కూడా రైతుబంధును పొందుతున్నారు) ఐఎఎస్, ఐపిఎస్ ఉన్నతాధికారులు, సినీ ప్రముఖులు, ఇన్‌కమ్ ట్యాక్స్ కడుతున్న వ్యాపారస్తులు కూడా రైతుల రూపంలో రైతుబంధు తీసుకున్నవారిలో ఉన్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఐదువేల ఎకరాలకు ఒక అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ నియమించింది. వీరి ద్వారా పంటలు సాగు చేస్తున్న భూమిని సర్వే చేపించి రైతుబంధు ఇస్తే బాగుంటుందని అదే విధంగా 10 ఎకరాల లోపు వాస్తవ సాగుదారులకు మాత్రమే రైతుబంధు ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా రైతులలో రైతుసంఘాల చర్చజరుగుతుంది. ఐదు ఎకరాల నుండి 10ఎకరాల లోపు భూమి విస్తీర్ణం 30,94,854.59, పట్టదారుల సంఖ్య 4,65,298 మంది. 10 ఎకరాల నుండి 20 ఎకరాలలోపు ఉన్న విస్తీర్ణం 11,09,304. 63. పట్టాదారుల సంఖ్య 84.606 అదే విధంగా 20 ఎకరాలపైన ఉన్న భూవిస్తీర్ణం 3,87,864.26 పట్టాదారుల సంఖ్య 14,046 ( పై వివరాలు 2020 శాసనమండలిలో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ వెల్లడించారు) ఐదు ఎకరాలలోపు ఉన్న పట్టదారులకు 'రైతు భరోసా' ఇస్తే సంవత్సరానికి సుమారు 2300 కోట్ల రూపాయలు మిగులుతాయి. లేదా 10ఎకరాలలోపు ఉన్న రైతులకు మాత్రమే ఇస్తే సుమారు ప్రతిసంవత్సరం (15 లక్షల ఎకరాల డబ్బుల) సుమారు 750 కోట్ల రూపాయల మిగులుతాయి. కేవలం యాసంగి, వానాకాలం సాగు చేస్తున్న భూమికి మాత్రమే రైతుబంధు ఇస్తే దాదాపు నాలుగువేల నుండి 4,500కోట్ల రూపాయలు మిగులుతాయి. పై విషయాలన్నీ రాష్ట్రప్రభుత్వానికి తెలియని అంశాలుకావు. ఒకసారి ఆలోచించవలసిందిగా రాష్ట్ర రైతాంగం విజ్ఞప్తి చేస్తుంది. రైతు భరోసా పథకాన్ని సవరించి నిజమైన సాగుదారులకు మాత్రమే పెట్టుబడి సహాయం కింద ఎకరానికి 15వేల చొప్పున అందించగలిగితే అటు కౌలు రైతులకు ఇటు వాస్తవ సాగుదారులకు ఉపయోగకరంగా ఉండడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వంపైన ఆర్థికపరమైన భారం తగ్గుతుంది.ఈ పథకం రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు నయా భూస్వాములకు రాష్ట్ర ఖజానాను దోచిపెట్టే స్కీముగా మారిపోతుందని రైతులు, రైతు సంఘాలు ప్రతిపక్షాలు అంటున్నాయి. రాష్ట్రంలో దాదాపు 20 లక్షల మంది కౌలు రైతులు ఉన్నారు. వారికి గత రైతుబంధుతో ఎలాంటి ప్రయోజనం చేకూరలేదు. ముఖ్యంగా పట్టణాలలో నగరాల్లో నివసించే పట్టేదారు కౌలుకు ఇస్తే ఒక ఎకరాకు 20వేల చొప్పున కౌలుదారు ఇస్తాడు. అదే విధంగా రైతు భరోసా 15వేల రూపాయలు అంటే ఒక సంవత్సరానికి ఒక ఎకరానికి 35వేల రూపాయలు లబ్ధి పొందుతారు. రైతు భరోసా పథకాన్ని వాస్తవ సాగుదారులకు (కౌలు రైతులకు) అందించాలి. పండించిన ప్రతి పంటకు బోనస్ రూపంలో రాష్ట్రప్రభుత్వం చెల్లిస్తే కనుక నిజమైన వ్యవసాయదారులకు ఎంతో మేలు జరుగుతుంది. కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం పండించిన పంటలకు బోనస్ ఇస్తానని రైతాంగానికి హామీ ఇచ్చింది. బోనస్ కనుకఇస్తే నిజమైన వాస్తవ సాగుదారులకు మాత్రమే లాభం చేకూరుతుంది. గత ప్రభుత్వ హయాంలో రైతుబంధు పథకం నయాభూస్వామ్య విధానానికి తెరతీసిందని, అదే విధంగా రియల్‌ఎస్టేట్ వ్యాపారస్తులకు ఏటిఎంగా మారిందని రాష్ట్ర ప్రజలు భావించి బిఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోవడానికి ఇది కూడా ఒక ప్రధానమైన కారణమే కాబట్టి ఈ ప్రభుత్వం ఆ తప్పిదం చేయదని ప్రజలు భావిస్తున్నారు. ♦



# 'వికసిత భారత్' ప్రజల ఆకాంక్ష

డాక్టర్ తిరునహరి శేషు

స్వాతంత్ర్యం వచ్చిన ఈ 77 సంవత్సరాలలో భారత దేశాన్ని అభివృద్ధి చెందుతున్న దేశంగా పిలవటానికి అలవాటుపడిపోయినాం. కానీ ప్రపంచంలోనే ఆదర్శవంతమైన సంస్కృతి సంప్రదాయాలు సుదీర్ఘమైన నాగరికత అతిపెద్ద ప్రజాస్వామ్య మార్కెట్ వ్యవస్థగల భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలనే ప్రజల ఆకాంక్షను ప్రభుత్వం తన సంకల్పంగా తీసుకొని రాబోయే 25 సంవత్సరాలు అంటే 2047 నాటికి వికసిత భారత్ స్వప్నం సహకారం కావాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించుకుంది. 143కోట్ల జనాభాతో ప్రపంచంలోనే అత్యధిక జనాభా గల భారతదేశంలో మానవ సహజ వనరుల లభ్యత పుష్కలంగా ఉన్నా భారతదేశం ఎందుకు ఆశించిన స్థాయిలో అభివృద్ధివైపు పయనించలేదనే సందేహాలు, దశాబ్దాలుగా వ్యక్తం అవుతూనే ఉన్నాయి. చర్చ జరుగుతూనే ఉన్నది. భారత ఆర్థికవ్యవస్థ ఒక దశాబ్ద కాలంలో పదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ నుండి ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగి మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థవైపు అడుగులు వేస్తున్న ఈ తరుణంలో దేశ ప్రజలకివికసిత భారత్‌పై నమ్మకాలు కలుగుతున్నాయి. 2030 నాటికి జర్మనీ జపాన్‌లను అధిగమించి ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఆసియా పసిఫిక్ రీజియన్‌లో రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని భారత్ వ్యూహాలను సిద్ధం చేసుకుంటుంది. కరోనా ఆర్థిక తిరోగమనం లాంటి విపత్కర పరిస్థితులను అధిగమించి ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలబడింది. కాబట్టి 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారి అభివృద్ధి చెందిన దేశంగా ఎదగడానికి నీతి ఆయోగ్ ప్రణాళికలు సిద్ధం చేస్తుంది. ప్రస్తుతం ఉన్న నాలుగు ట్రిలియన్ డాలర్ల భారత ఆర్థిక వ్యవస్థను 2030 నాటికి 6.7 2040 నాటికి 16.1, 2047 నాటికి 29 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టాలని భారత ప్రభుత్వం ఆశిస్తుంది. సమ్మిళిత వృద్ధి సామాజిక ప్రగతి పర్యావరణంతో కూడిన సుస్థిరాభివృద్ధి సుపరిపాలనతో ఎనిమిదినుండి తొమ్మిదిశాతం వార్షిక వృద్ధిరేటుని సాధించగలిగితే వికసిత భారత్ లక్ష్యాన్ని చేరుకోవటం అసాధ్యమేమి కాదని ప్రభుత్వం భావిస్తుంది.వికసిత భారత్ సహకారాన్ని చేరుకోవాలంటే దేశంలో గత శక్తి ప్రణాళిక ద్వారా



బలమైన అవస్థాపన నిర్మాణంతోపాటు శాస్త్రసాంకేతిక పరిజ్ఞానంలో నూతనఆవిష్కరణలలో గ్లోబల్ లీడర్‌గా ఎదగటం తద్వారా వ్యవసాయ తయారీ రంగాలలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావాలి. ప్రపంచ వాణిజ్యంలో భారతదేశం ప్రస్తుతం ఉన్న తన నాలుగుశాతం వాటాను 10 శాతానికి పెంచుకోవడంతోపాటు దేశ ప్రగతికి అవరోధాలుగా నిలబడుతున్న నిరుద్యోగం పేదరికం ధరలపెరుగుదల రూపాయి విలువ పతనం అసమానతలను అదుపు చేయగలగాలి. 25 సంవత్సరాల దీర్ఘకాలిక లక్ష్యంతో వీటిని సాధించడం అసాధ్యం ఏమీ కాదు. భారత్ విశ్వగురువుగా ప్రపంచంలో అత్యంతవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థికవ్యవస్థగా ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ నుండి మూడవఅతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అడుగులు వేయడానికి కొవిడ్ లాంటి సంక్షోభ సమయంలో ఆర్థిక మాంద్య సమయంలో భారత్ వ్యవహరించిన తీరు రష్యా,ఉక్రెయిన్ యుద్ధ సమయంలో ఇజ్రాయిల్ హమాస్‌పై దాడులు చేసిన సమయంలో భారత్ అవలంబిస్తున్న తటస్థ విధానం ప్రపంచ దేశాలతో ద్వైపాక్షిక సంబంధాల వలన ప్రపంచ వాణిజ్యంలో ఎదుగుదల సహాయపడిందనే చెప్పాలి. భారతదేశం మిడిల్ ఇన్‌కంట్రాప్ నుండి బయటపడి డిజిటల్ ఎకానమీకి ప్రాధాన్యతనిస్తూ దేశంలో ఉన్న 40 శాతం యువశక్తిని ఉత్పాదకంగా ఉపయోగించుకోగలిగితే భారత్ తన లక్ష్యాన్ని సాధించే అవకాశం లేకపోలేదు.భారతదేశం అవలంబిస్తున్న విదేశాంగ విధానం కూడా ప్రపంచంలో భారత దేశాన్ని గతంలో ఎన్నడూ లేనంత బలంగా నిలబెడుతుంది. ప్రపంచీకరణ నేపథ్యంలో అమెరికా, ఫ్రాన్స్,జపాన్, ఆస్ట్రేలియా, బ్రిటన్ యూఎఈలు భారత్‌కి వ్యూహాత్మకమైన వ్యాపార భాగస్వాములుగా మారిన తరుణంలో అంతర్జాతీయ వాణిజ్యంలో భారత్‌కి కలిసొస్తోందననే చెప్పాలి. ప్రపంచవ్యాప్తంగా భారత వ్యతిరేక శక్తులుగా చైనా, పాక్‌లే మిగిలిపోయాయి.భారత్ వ్యూహాత్మకంగా ఎదుగుతుందని ప్రపంచ ఆర్థికవ్యవస్థలో క్రియాశీలకంగా మారిందని చైనా స్టేట్ మీడియా ఏజెన్సీ అయిన గ్లోబల్ టైమ్స్ భారత ప్రగతిపై కథనాన్ని ప్రచురించిందంటే భారత ఆర్థిక వ్యవస్థ ప్రగతిపదం వైపుకి వడివడిగా అడుగులువేస్తుందని చైనా కూడా ఒప్పుకున్నట్లుగానే భావించాలి. విజన్ ఇండియా 2047 కి భారత్ చేరుకోవాలంటే బలమైన రాజకీయ సంకల్పం ప్రజల సహకారం కూడా కావాలి.ప్రజలలో సాధించాలనే తపన (డిజైర్ టు డెవలప్) ఉండటంవల్లనే పాశ్చాత్యదేశాలు ప్రగతి పదంవైపు పయనించాయని ఆర్థికవేత్త హెగెన్ అభిప్రాయబడినారు. 2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలనే ప్రజల ఆకాంక్ష ప్రభుత్వం సంకల్పంనెరవేరాలని భారత దేశం దాల్ సరస్సులో వికసించిన కమలం లాగా వికసించాలని ఆశిద్దాం.♦

# ఇండో-ఇజ్రాయెల్ సంబంధాలు బలపడేనా?

డాక్టర్ కె.ఆసయ్య ఐఐఎస్

ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రతిష్ట విస్తరించింది. రాబోయే ప్రపంచ దేశాల సంబంధాలన్నీ ఆసియా ఖండంలోనే నిర్ణయించబడతాయి. భారతదేశమేకాగా వివిధ దేశాల వాణిజ్యం, వ్యాపారం ఆర్థికం సంబంధాలన్నింటికి పరిష్కార నిర్ణయాలను తీర్చుటలో ముందుంటదనేది వాస్తవం. ప్రపంచ దేశాలు శాంతి సమాధానం, నిరీక్షణలన్నియు నిర్ణయాలకు భారత్‌వైపు చూస్తున్నాయి. వివిధ రకాలైన అంతర్జాతీయ రవాణాలో ఏర్పడిన ప్రతిబంధకాల పరిష్కారం అది ఆయిల్ రవాణా, వస్తువుల చేరవేత, ఎగుమతులు, దిగుమతుల అంశాలు ఆటంకం లేకుండా జరుగుటకు ఆయా దేశాలు భారత్‌వైపు చూస్తున్నాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో విధించిన రిస్ట్రిక్షన్ గాని, ఇజ్రాయెలు-హమాస్ యుద్ధంలో ఎర్రసముద్రము-సూయజ్ కాలువ రవాణా వద్ద తూర్పు-పశ్చిమ దేశాల ఫ్రీ-రవాణాను నడిపించుటకు ఆయా దేశాలు చివరకు పశ్చిమ దేశాలు కూడా భారత్ మధ్యవర్తిత్వాన్ని కోరుకుంటూన్నాయి. యుద్ధం వలన నిలిచిపోయిన, ఆగిపోయిన నౌకాయానం పునరుద్ధరించుటలో భారత్‌ను సహాయం కోరుట ఆ భారత్‌పై పెట్టుకొన్న నమ్మకాన్ని సూచించుతున్నాయి. భారత్ సంభాషణ దౌత్యాన్ని విజయంను ప్రపంచం గుర్తించింది. ఎర్రసముద్రంలో వస్తురవాణ నౌకలను నిలిపివేయడం వలన ఇరువైపు దేశాలు ఇబ్బందులను ఎదుర్కొవటమేకాక ఆహార వస్తువు కొరతను ఎదుర్కొంటున్నాయి. ఆ విషయాలలో భారత్‌ను మధ్యవర్తిత్వాన్ని వహించి డెడ్‌లాక్‌ను తొలగించమని కోరుతున్నాయి. ఆసియా ఖండంలోని దేశాలలోనే రాబోయే ప్రపంచ దేశాల నడక నిర్ణయించబడతాయి. నేరా నీతిశాస్త్రజ్ఞుని హెన్స్ మార్గంలో మాటలు నెరవేరుట జరుగుతున్న ఆసియా దేశమైన రష్యాకాని మధ్యఆసియా దేశాల సమస్యలు కానీ ఇండో-చైనా సమస్యలన్నింటికి పరిష్కారాన్ని భారత్ చూపగలదని ఆశించుతున్నాయి. ఆ క్రమంలోనే ప్రపంచ దేశాలకు ఇజ్రాయెలు దేశం అంటే భయముంది. ఇజ్రాయెల్ దేశం అటు యుద్ధంలోనైన, పరిష్కార నిర్ణయాలు చేయుటలోనైన ఇజ్రాయెలు ఎప్పుడు ఓడిపోదు. అటులనే భారత్ కూడా వివిధ దేశాల మధ్య సమస్య పరిష్కరించుటలో భారత్ విఫలము కాలేదు. అందుకే ఎర్రసముద్రంలో నిలిచిపోయిన సరుకుల రవాణా ఓడల కదలికలను పునరుద్ధరించేందుకు సహకరించాలని భారత్‌ను కోరాయి. అందుకు భారత్ అంగీకరించిన ప్రధాని మోడీ నాయకత్వంలోయుద్ధనౌకను పంపి ఆడెడ్‌లాక్‌ను తొలగించాలంటే భారత్ శక్తిని ప్రపంచ దౌత్యంలో ఎంతపెంచుకోంది అర్థం చేసుకొనవచ్చు. ఇజ్రాయేల్ దేశ పాలకులు యూదులు అన్నింటికి సమర్థులు వారిపై జరిగిన హమాస్ దాడిని తిప్పి కొట్టడంలో హమాస్,హిజ్బుల్లా ఉగ్రవాదులను అణచివేయుటతో చాకచక్యంగా వ్యవహరించుట ఇజ్రాయెల్‌ని మాతృత్వదేశంతో భారత్ ప్రధాని ఆధర్యంలో ఎన్నోనూతన చొరవ తీసుకొన్నాయి. విజయవంతంగా నడుస్తున్నాయి.ప్రధాని మోడీ, ఇజ్రాయెల్ ప్రధాని నేతన్యాహు మధ్య పరస్పర అవగాహన, సంబంధాలు ఉగ్రవాదులను అరికట్టుటలో ఎంతగాను ఉపయోగపడుతున్నాయి. ప్రధాని మోడీ ఉగ్రవాదనిర్మూలన ప్రతిపాదలు అటు అమెరికా, ఐక్యరాజ్య సమితి అన్నిదేశాలు కూడా అంగీకరించే దిశగా పనిచేస్తున్నాయి. ఇజ్రాయెల్ ప్రధాని నేతన్యాహు ఇజ్రాయెల్ చుట్టు ఉన్న ఉగ్రవాద సంస్థలు హమాస్,హుజ్బుల్లాలు,జాషే మహ్మద్, తాలిబన్, ఐఎస్ఐలకు లింకులున్నాయి అందువలనే ఈ ఉగ్రవాద సంస్థలు ముఖ్యంగా హమాస్‌ను ఇజ్రాయెల్‌లకు రాబోయే కాలంలో కూడా తనపై దాడులు చేయకుండా నాశనం చేయాలని ఇజ్రాయెల్ ఐ.డి.ఎఫ్. ఇజ్రాయేలు డిఫెన్స్ సర్వీసెస్‌టార్గెట్ పెట్టుకొన్నాయి. అందుకు మోస్సాద్ అంతర్జాతీయ ఒపీనియ కూడగడుతుంది. హమాస్‌కు అరబ్బు దేశాలు సహాయపడి టన్నెల్ మార్గాలునిర్మించి దాని ద్వారా ఇజ్రాయెల్ దేశమే లేకుండా చేయాలని హమాస్ ఉద్దేశం. అందుకు ప్రోత్సాహం రష్యా ఆయుధాలలో ఇరాన్‌కు తోడ్పతుంది. భారత్ ఇజ్రాయెల్‌లో సాంకేతిక, కంప్యూటర్ సంబంధాలు పెట్టుకుని ఆ టెక్నాజీ సహాయంతోనే పెగాసిస్ మిన్స్, ఆయుధ సామాగ్రితో తనను తాను ఉగ్రవాదం నుంచి దూరం చేసేందుకు ప్రధాన మంత్రి సలహాదారు అజీత్ రావత్ ఇజ్రాయెల్‌ను దర్శించి ఒప్పందాలు కుదుర్చుకున్నారు.భారత్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న విదేశీ గడ్డపై కుట్ర కూడా అణచివేయులకు ప్రణాళికబద్ధంగాపోతుంది.ముఖ్యంగా ఖలిస్తాన్ ప్రత్యేకవాదులు నాలుగు దశాబ్దాల తరువాత తిరిగి వేచి ఇండియాను దెబ్బతీసున్నారు. ముఖ్యంగా ఇండియా పరువు విదేశీ గడ్డపై పాడుచేయుటకుపొంచి ఉన్నాయి. వాటిని తరిమికొట్టాలి. భారత్ విధానాలు గతంలో వలె ఆచితూచి వేయడం కాదు. నిర్ణయాలు త్వరతగతిన తీసుకొని కౌంటర్ ఇచ్చుతున్నది. ఇజ్రాయెల్ డిఫెన్సన టెక్నాలజీని పొందుకోడానికి టెల్‌ఆవీవ్‌తో ఒప్పందాలను రెండు దేశాలు కుదుర్చుకున్నాయి. భారత ప్రధాని ఆహ్వానంతో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నేతన్యాహు వారి బృందం 2022 రిపబ్లిక్ డేకి ఇండియా వచ్చారు. ప్రధాని రాకతో భారత్ ఇజ్రాయెలీల మధ్య వ్యవసాయా రిసెర్చ్ - డెవలప్‌మెంట్‌పై పలు ఒప్పందాలు కుదిరాయి.డిఫెన్స్, ఎలక్ట్రానిక్ రంగంలోకూడా రెండు దేశాల మధ్య ఆయుధ టెక్నాలజీ మార్పులు జరిగాయి. అంతకు ముందు 2014-15 నుంచి ఇజ్రాయెలు సాంకేతిక రంగంలో సూక్ష్మ సాంకేతిక, ఒప్పందాలు, టెలికమ్ సెక్టార్‌లో ద్వైపాక్షిక ఒప్పందాలు కుదుర్చుకోవడం జరిగింది. రక్షణ మంత్రి 2014-15లో ఇజ్రాయెల్ సందర్శించి పలు పెట్టుబడి ఇక్విప్‌మెంట్ సరఫరా మనకు తగిన సమయాలలో మద్దతుగా నిలబడి తమ సేవలు దేశ రక్షణకు ఉపయోగించాలి. అదే రీతి ఇజ్రాయెల్ ప్రధానితన శక్తిని ఉగ్రవాదాన్ని ఆసియా ఆ దేశాలలో అరికట్టాలని ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ప్రధాని మోడీ 2022 చివరలో టెల్‌ఆవీవ్ సందర్శించి ఆ దేశంలో ఒప్పందాలు చేసుకొన్నారు. ఇజ్రాయెల్‌పై హమాస్ దాడులు ఖండించాయి. ఇలాంటి సంఘటన జరుగకుండా ఇజ్రాయెల్‌కు మద్దతులో ఇండియా హద్దులలో నిఘానుపెంచింది. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంతోమొదట ఇజ్రాయెలు(దాడులకు గురైన దేశం)కు మద్దతు ప్రకటించి ఆ తరువాత ఉపసంహరించుకొని పాలస్తీయులకు మద్దతుని మార్చుకుంది. గాజాపై ఇజ్రాయెల్ యుద్ధంను అన్నిదేశాలు ఖండిస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి రెండు దేశాల మధ్య యుద్ధం ముగింపును కొరుకుంటుంది.ఏది ఏమైనా భారత్ ప్రధాని మోడీ నాయకత్వాన ఇజ్రాయెల్‌లో సంబంధాలు బలపడ్డాయి. ♦

# అయోధ్య ఆహ్వానాన్ని తిరస్కరించిన కాంగ్రెస్





## బిజెపి, ఆరెస్సెస్‌పై మండిపడిన నేతలు

**న్యూఢిల్లీ, జనవరి 10:** అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి వెళ్లాలా వద్దా అని డైలమాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ చివరికి తేల్చేసింది. రామ మందిర ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి వెళ్లేది లేదని స్పష్టం చేసింది. ఈ అయోధ్య రామాలయ ప్రారంభోత్సవాన్ని బిజెపి, ఆరెస్సెస్‌లు తమ సొంత కార్యక్రమంగా భావిస్తున్నారని మండిపడింది. అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి హాజరు కావాలని శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ దేశంలోని ప్రముఖులు, రాజకీయ నేతలు, సాధువులు, క్రీడాకారులు, సినీ హీరోహీరోయిన్లు సహా 7 వేల మందికి ఆహ్వానాలు పంపించింది. అయితే అందులో భాగంగానే కాంగ్రెస్ అగ్రనేతలకు కూడా ఆ ఆహ్వాన పత్రికలను అందించింది. ఈ నేపథ్యంలోనే రామమందిర ప్రారంభోత్సవానికి హాజరు కావడంపై కాంగ్రెస్ పార్టీ స్పందించింది. అయోధ్యలో జనవరి 22వ తేదీన రామమందిర ప్రారంభోత్సవానికి సంబంధించి ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికార్జునఖర్గేతో పాటు ఆ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత అధిర్‌రంజన్ చౌదరిలకు ఆహ్వానం అందించింది. అయితే వీరు రామ మందిర ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలా వద్దా అనే విషయంపై ఇన్ని రోజులు తర్జన భర్జన పడ్డారు. తాజాగా ఆ పార్టీ ఈ విషయంపై స్పష్టతనిచ్చింది. ఈ సందర్భంగా బిజెపి, ఆరెస్సెస్‌లపై తీవ్ర విమర్శలు చేసింది.

బిజెపి, దాని రాజకీయ గురువు అయిన ఆరెస్సెస్ అయోధ్య రామమందిర ప్రారంభోత్సవాన్ని ఒక రాజకీయ ప్రాజెక్టుగా చూస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. ఇక ఈ రామాలయ ప్రారంభోత్సవం బిజెపి, ఆరెస్సెస్ ఈవెంట్ అని హస్తం పార్టీ అభివర్ణించింది. ఈసందర్భంగా అయోధ్య ప్రారంభోత్సవానికి ఆహ్వానం అందుకున్న మల్లిఖార్జునఖర్గే, సోనియాగాంధీ, అధిర్‌రంజన్ చౌదరి ముగ్గురు కూడా ఈ కార్యక్రమానికి హాజరుకావడాన్ని తిరస్కరించినట్లు హస్తం పార్టీ తెలిపింది. మన దేశంలో మతం అనేది వ్యక్తిగత విషయమని, కానీ ఆరెస్సెస్, బిజెపిలు చాలా కాలంగా అయోధ్యలోని రామాలయాన్ని రాజకీయ ప్రాజెక్టుగా మార్చేశాయని దుయ్యబట్టింది. ఇంకా పూర్తిగా నిర్మాణం పూర్తి చేసుకోని అయోధ్య రామమందిరాన్ని ప్రారంభించి దాని నుంచి రాజకీయంగా లబ్ధిపొందాలని బిజెపి చూస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాంరమేష్ మండిపడ్డారు. 2019 సుప్రీంకోర్టు తీర్పుకు కట్టుబడి శ్రీరాముడిని పూజించే కోట్లాది మంది భక్తుల మనోభావాలను గౌరవిస్తూ మలిఖార్జునఖర్గే, సోనియాగాంధీ, అధిర్‌రంజన్ చౌదరిలు స్పష్టంగా ఆరెస్సెస్, బిజెపి ఈవెంట్ ఆహ్వానాన్ని తిరస్కరించారని తెలిపారు.



## కోవింద్ కమిటీకి ఐదువేల సిఫారసులు

**న్యూఢిల్లీ, జనవరి 10:** వన్‌నేషన్‌వన్ ఎలక్షన్‌కు సంబంధించి కేంద్రప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్యానెల్‌కు ప్రజలనుంచి ఐదువేలకుపైగా సూచనలు అందినట్లు ప్రకటించారు. ఏకకాలంలో అన్ని ఎన్నికలు నిర్వహణకు సంబంధించి కమిటీ నివేదిక ఇవ్వాల్సి ఉంది. అందుకోసం రాష్ట్రాలవారీగాకూడా ప్రజాభిప్రాయసేకరణచేసిన కమిటీకి ప్రస్తుతం ఐదువేలకుపైగా సిఫారసులు అందినట్లు తేలింది. ఈనెల 15వ తేదీవరకూ అందిన సిఫారసులను మాత్రమే పరిగణనలోనికి తీసుకుంటామని కోవింద్‌కమిటీ వెల్లడించింది.

గత ఏడాది సెప్టెంబరులో రూపొందించిన ఈ కమిటీ ఏకకాలంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి అభిప్రాయసేకరణ జరుపుతోంది. ఇప్పటికే రాజకీయ పార్టీలకు కూడా లేఖలురాసింది. పరస్పరం అంగీకారయోగ్యమైన తేదీన సమావేశం నిర్వహించేందుకు లేఖరాసినట్లు కమిటీ ప్రకటించింది. స్పందనరాకపోవడంతోమరోసారి లేఖరాసింది. మొత్తం ఆరు జాతీయ పార్టీలు, 33 రాష్ట్రపార్టీలు, ఏడు రిజిస్టరు అయిన గుర్తింపులేని పార్టీలకు కూడా లేఖలు రాసినట్లు తేలింది. ఇప్పటి వరకూ లాకమిషన్ సిఫారసులు,అ భిప్రాయాలను మాత్రమే తీసుకున్న కమిటీ మరోసారి లాకమిషన్‌ను హాజరుకావాలని కోరింది. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, మున్సిపాలిటీలు, పంచాయతీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించేందుకు కమిటీ అధ్యయనంచేస్తోంది. రాజ్యాంగంలోని వెసులుబాటును ఆసరా చేసుకోవడంతోపాటు చట్టపరమైన ఉన్న సదుపాయాలను కూడా ఇందుకోసం వినియోగించి అవసరమైతే రాజ్యాంగ సవరణకు నిర్దిష్టమైన సవరణలుచేసేందుకు స్పష్టమైన హామీలు ఇవ్వాలని కేంద్రం కోరింది. ప్రజల ప్రాతినిధ్య చట్టం 1950, ప్రజాప్రతినిధుల ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం కూడా ఇందుకు వెసులుబాట్లను పరిశీలిస్తోంది. ఏకకాలంలో ఎన్నికలు నిర్వహణకు రాజ్యాంగ సవరణ అనేది ఏరూపంలో ఏవిధానంలో చేయాలో అన్నది స్పష్టంగాసూచించాలని కమిటీ లాకమిషన్‌ను కోరింది.

# ప్రాణం తీసిన బొగ్గుల కుంపటి

## కుటుంబంలో ఐదుగురు చిన్నారుల దుర్మరణం!



**లక్నో, జనవరి 10:** మన జీవితంలో కొన్ని సంఘటనలు మనం అనుకోకుండా యాదృచ్ఛికంగా జరిగిపోతాయి. కొన్ని మంచి జ్ఞాపకాలను మిలిగిస్తే కొన్ని భరించలేని బాధకు దుఃఖానికి కారణం అవుతాయి. ఒక బొగ్గుల కంపెనీ ఐదురుగు ప్రాణాలు తీస్తుందని ఊహించని కుటుంబం చేసిన పని ఆ కుటుంబాన్ని శోకసంద్రంలో ముంచేసింది. ఆ రోజంతా పిల్లలతో సంతోషంగా గడిపిన కుటుంబం ఊహకందని దారుణ విషాద ఘటనతో షాక్‌కు గురైంది. బొగ్గుల కుంపటి కాలయముడై ఐదుగురి చిన్నారుల ప్రాణాలకు యమపాశమైంది. అసలే చలికాలం కావడంతో ఎముకలు కొరికేస్తున్న చలిలో చలి బాధ నుంచి కాపాడుకోవడం కోసం ఒక కుటుంబం చేసిన పని అయిదుగురి ప్రాణాలను హరించింది.

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన దారుణ సంఘటన స్థానికులను కన్నీటి పర్యంతం చేసింది. చలి నుంచి ఉపశమనం కోసం ఇంట్లో ఏర్పాటు చేసుకున్న బొగ్గుల కుంపటి ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు చిన్నారుల ప్రాణాలను హరించింది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అమ్రోహా జిల్లాకు చెందిన కుటుంబం చలిని తట్టుకోలేక రాత్రి పడుకునే ముందు ఇంట్లో వెచ్చదనం కోసం బొగ్గుల కుంపటిని ఏర్పాటు చేసుకుంది. ఇంటి తలుపులు, కిటికీలు మూసివేసి కుటుంబ సభ్యులంతా గాఢనిద్రలోకి మునిగిపోయారు. కాసేపటికీ బొగ్గుల కుంపటి నుంచి దట్టమైన పొగలు ఇల్లంతా వ్యాపించాయి. అసలు ఏం జరుగుతుందో అర్థం చేసుకుని ఇంటి తలుపు తీసి బయటకు వచ్చేలోపే ఇంట్లో పడుకుని నిద్రపోతున్న ఐదుగురు చిన్నారులు ఊపిరాడక మృత్యువాత పడ్డారు. వేడిగా ఉండడం కోసం పెట్టుకున్న బొగ్గుల కుంపటి ఐదుగురి ప్రాణాలు హరించడంతో ఆ కుటుంబం కన్నీరు మున్నీరవుతోంది.

ఐదుగురు చిన్నారులు నిద్రలోనే విగతజీవులుగా మారటం అక్కడి వారందరినీ ఆవేదనకు గురి చేసింది. చిన్న బొగ్గుల కుంపటి వల్ల జరిగిన దారుణ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా అయింది. తల్లిదండ్రులకు కడుపుకోత మిగిల్చింది. అందుకే చలిగా ఉందని వేడి కోసం మంటలు వేసుకునేవారు, కుంపట్లు పెట్టుకునే వారు జాగ్రత్తగా ఉండాలని సూచించబడింది.

# బిల్కిన్ బానో కేసు దోషుల్లో 9 మంది మిస్సింగ్



**గాంధీనగర్, జనవరి 10:** బిల్కిన్‌బానోపై సామూహిక అత్యాచారం, ఆమె కుటుంబంలో ఏడుగురు సభ్యుల హత్య కేసులో 11 మంది దోషుల శిక్షాకాలం తగ్గింపుని రద్దు చేస్తూ జనవరి 8న సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. రెండు వారాల్లోగా దోషుల్ని తిరిగి జైలుకు పంపించాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. కానీ, ఈ తీర్పు వెలువడిన నాటి నుంచి దోషుల్లో 9 మంది అదృశ్యమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ కేసులోని దోషులంతా దాహోద్ జిల్లాలోని రాంధిక్‌పుర్, సింగ్వాద్ గ్రామాలకు చెందిన వారు. గోద్రా అల్లర్ల నాటి వరకు బిల్కిస్ బానో కుటుంబం కూడా రాంధిక్‌పుర్‌లో నివసించేది. గత ఆదివారం వరకు వీరంతా ఊర్లోనే కనిపించినట్లు స్థానికులు తెలిపారు. సుప్రీంతీర్పు వెలువడ్డాక ఇళ్లకు తాళాలు వేసి వెళ్లిపోయినట్లు పేర్కొన్నారు. వారం క్రితమే తమ కుమారుడు ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు దోషుల్లో ఒకడైన గోవింద్‌నాయ్ తండ్రి మీడియాకు తెలిపారు. ఈ వార్తలపై దాహోద్ ఎస్పీ స్పందిస్తూ దోషుల లొంగుబాటుపై తమకు ఎలాంటి సమాచారం అందలేదని వెల్లడిం చారు. అయితే వారు అజ్ఞాతంలోకి వెళ్లినట్లు అనుమానించలేమని తెలిపారు. కొందరు తమ బంధువుల ఇళ్లకు వెళ్లినట్లు తెలిసిందన్నారు. తమకు ఇంకా సుప్రీం కోర్టు తీర్పు కాపీ అందలేదన్నారు. శాంతిభద్రతల దృష్ట్యా తీర్పు వెలువడిన నాటి నుంచి దోషుల స్వగ్రామాల్లో భద్రతను కట్టుదిట్టం చేసినట్లు వెల్లడించారు. 2002 గోద్రా రైలు దహనకాండ అనంతరం గుజరాత్‌లో అల్లర్లు జరిగినప్పుడు ఈ ఘటన చోటుచేసుకుంది.

బిల్కిస్‌బానో కుటుంబానికి చెందిన ఏడుగురిని దుండగులు హత్య చేశారు. అయిదు నెలల గర్భిణిగా ఉన్న బానోపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ కేసులో 11 మంది నిందితులకు సిబిఐ ప్రత్యేక కోర్టు 2008 జనవరి 21న జీవిత ఖైదు విధించింది. బాంబే హైకోర్టు దీన్ని సమర్థించింది. దోషులు 15 ఏళ్లు కారాగారంలో గడిపారు. 2022లో వీరికి గుజరాత్ ప్రభుత్వం రెమిషన్ మంజూరు చేసింది. ఆ ఏడాది ఆగస్టు 15న వీరంతా జైలు నుంచి విడుదలయ్యారు. దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంలో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై విచారణ జరిపిన కోర్టు గుజరాత్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తప్పు బటింది. వారి విడుదల చెల్లదని తీర్పు వెలువరించింది.




## ఫీల్డింగ్‌చేస్తూ బాల్ తగిలి
## వెటరన్‌క్రికెటర్ మృతి

**ముంబయి, జనవరి 10:** మైదానంలో వెటరన్ క్రికెటర్ ఫీల్డింగ్‌చేస్తుండగా పక్కనే ఉన్న మరో పిచ్‌నుంచి బంతి ఎగిరివచ్చి తలను తాకడంతో ప్రాణాలుకోల్పోయాడు. ముంబయిలోని మాతుంగా దాద్కర్‌మైదానంలో జరిగిన ఈసంఘటన అందరినికలిచివేసింది. దార్‌పార్టీకాలనీ స్పోర్టింగ్‌క్లబ్ గ్రౌండ్‌లో జయేష్ సవాలా ఫీల్డింగ్‌చేస్తుండగా బంతి ఆతని చెవి వెనుకకు తగిలిందని అక్కడే ఉన్న పలువురు తెలిపారు. కిందపడిపోయిన ఆతడిని ఆసుపత్రికి తరలించగా అప్పటికే జయేశ్‌చనిపోయాడని వైద్యులుప్రకటించారు. కుచి వీసా ఓస్వాల్ వికాస్ లెజెండ్ కప్‌లోభాగంగా 50 ఏళ్లు అంతకంటే ఎక్కువ వయసున్నవారికోసం టి20 టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. స్థలాభావంతో ఒకే మైదానంలో పక్కపక్కనే ఒకేసారి రెండు లేదా అంతకంటే ఎక్కువ మ్యాచ్‌లు సాధారణంగా నిర్వహిస్తారు.

ఈ టోర్నీలోను అదేవిధంగా జరి గాయి. మ్యాచ్‌ల సమయంలో ఆటగాళ్లకు గాయా లయిన సందర్భాలున్నా ప్రాణాపాయం జరగడం మాత్రం ఇదే మొదటిసారి. ప్రమాదవశాత్తూ జరిగిన సంఘటనగా పోలీసులు కేసు నమోదుచేసారు. మృతదేహాన్ని స్వాధీనంచేసుకుని పోస్టుమార్టంకోసం తరలించారు. అయితే ఎటువంటి కుట్రలేదని పేర్కొన్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించారు.

# ఎన్నికల షెడ్యూలుకు ముందే మోడీ సుడిగాలి పర్యటనలు

**న్యూఢిల్లీ, జనవరి 10:** రానున్న సార్వత్రిక ఎన్నికలకోసం భారతీయ జనతాపార్టీ ఈసారి తన వ్యూహాలను మరింతపదునుపెడుతోంది. బిజెపికి ప్రధానమంత్రి ప్రచార అంబాసిడర్‌కావడంతో ఈసారి మొత్తం రాష్ట్రాలన్నింటినీ చుట్టివచ్చే ప్రణాళికను బిజెపి సిద్ధంచేసింది. ఇప్పటికే మోడీ, తమిళనాడు, లక్షద్వీప్, గుజరాత్, కేరళ రాష్ట్రాలు పర్యటించగా ఈనెల 13వ తేదీ మహారాష్ట్ర, బీహార్‌లలో పర్యటించనున్నారు. అలాగే 13వ తేదీ తర్వాత జార్ఖండ్‌లో కూడా పర్యటించేవిధంగా బిజెపి రూట్‌మ్యాప్ సిద్ధంచేస్తోంది. పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, సదస్సులు సమావేశాలతోపాటు పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేయడం ద్వారా జరిగే సభల్లో మోడీ తన ఎన్నికల ప్రచారం కూడా నిర్వహిస్తారని తెలుస్తోంది. అందుకు అనుగుణంగానే ఇపుడు బిజెపి ప్రణాళిక కూడా కార్యాచరణకు వస్తోంది. ఫిబ్రవరి ఐదో తేదీలోపు అన్ని రాష్ట్రాలను ఒక విడత తన పర్యటనలు పూర్తిచేయాలని మోడీ కూడా భావిస్తున్నట్లు తెలుస్తోంది. కొన్ని చిన్నరాష్ట్రాలు కూడా ఆయన పర్యటనలో ఉన్నాయి. ఇటీవలే రాజస్థాన్‌ను కూడా పర్యటించారు. అక్కడ డిజిపి ఐజిపిల సదస్సులో పాల్గొన్నారు. కొత్తగా ఎన్నికైన బిజెపి ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులతో బిజెపి రాష్ట్ర కార్యాలయంలో చర్చలుజరిపారు. ఇకపై ఆయన జరిపే పర్యటనల్లో రోడ్‌షో లేదా బహిరంగసభలను కూడా నిర్వహించాలనిచూస్తున్నారు. ఇప్పటికే వైబ్రంట్ గుజరాత్ పేరిట జరుగుతున్న ఇన్వెస్టర్ల సదస్సులో గుజరాత్‌లో




పాల్గొన్నారు. మహారాష్ట్ర పర్యటనలో ముంబయి ట్రాన్స్ హార్బర్ లింక్‌ను ప్రారంభిస్తారు. నాశిక్‌లో జాతీయ యువజనోత్సవాలను ప్రారంభిస్తారు. నాశిక్‌లోనే ఆయన రోడ్‌షో కూడా ఉంటుంది. జార్ఖండ్‌లోని ధన్‌బాద్, బెట్టియా, బీహార్‌లలో కూడా 13వ తేదీ పర్యటించనున్నట్లు తెలుస్తోంది. ఈనెల 22వ తేదీ అయోధ్య పర్యటనలో రామమందిరంలో విగ్రహప్రతిష్టాపన వేడుకల్లో పాల్గొంటారు. పనిలోపనిగా కేంద్ర హోం మంత్రి అమిత్‌షా కూడా ఈరాష్ట్రాల్లో పర్యటించి సంస్థాగత సమావేశాలు నిర్వహిస్తారు.

షా ఆరు రాష్ట్రాల్లో పర్యటన చేయనున్నారు. ఉత్తరాన ఉన్న జమ్మునుంచి మొదలుపెట్టి ఈశాన్యంలో ఉన్న మేఘాలయలోకూడా పర్యటిస్తారు. తొమ్మిదవ తేదీ జమ్ములో ఎన్నికల సన్నద్ధతపై చర్చలుజరుపుతారు. త్రిపురలో ఈనెల 11వ తేదీ, 12వ తేదీ గుజరాత్‌లోమూడురోజుల పర్యటనకు వస్తున్నారు. ఇక జనవరి 18వ తేదీ పంజాబ్, 19,20 తేదీల్లో అస్సాం మేఘాలయల్లో పర్యటిస్తారు.

# సిబిఐ, ఇడి, ఐటిలకు ఎలాంటి సమాచారం ఇవ్వొద్దు

## జార్ఖండ్ సిఎం హేమంత్ సోరెన్ ఆదేశాలు

**రాంచి, జనవరి 10:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఇడి పదే పదే తనకు సమన్లు జారీ చేస్తున్న వేళ జార్ఖండ్ సిఎం హేమంత్‌సోరెన్ సంచలన ఆదేశాలు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలైన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సిబిఐ, ఇన్‌కమ్‌టాక్స్ అధికారులు ఎలాంటి సమాచారాన్ని అడిగినా ఇవ్వకూడదని జార్ఖండ్ ప్రభుత్వంలోని అన్ని శాఖలకు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో పాటు కేంద్ర దర్యాప్తు సంస్థలు అడిగే ప్రశ్నలను క్యాబినెట్ సెక్రటరీ లేదా విజిలెన్స్ శాఖకు రిపోర్ట్ చేయాలని సూచించింది. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని జార్ఖండ్ ప్రభుత్వం తీవ్రంగా తప్పుపడుతోంది. ఈ క్రమంలోనే జార్ఖండ్ సిఎం ప్రధాన కార్యదర్శి వందనాదడేల్ ఒక లేఖను విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలు ఇచ్చే నోటీసులకు నేరుగా అధికారులు సమాధానం ఇవ్వరాదని, ప్రిన్సిపల్ సెక్రటరీ ఆ లేఖలో పేర్కొన్నారు. అలా ఇస్తే సమాచారం అసంపూర్ణంగా ఉండే అవకాశం ఉందని రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోనే యాంటీ కరప్షన్ బ్యూరో ఉందని ఆ ఏజెన్సీ తమ శాఖకు నేరుగా రిపోర్టు చేస్తుందని వందనా దడేల్ పేర్కొన్నారు.ఒకవేళ ఎవరైనా అధికారికి ఇడి, సిబిఐ, ఐటి నుంచి లేఖ వస్తే వాళ్లు తమ ఉన్నతాధికారులను సంప్రదించాలని ఆ లేఖలో వెల్లడించారు. అయితే ఇప్పటికే జార్ఖండ్ సిఎం హేమంత్‌సోరెన్‌కు ఇడి అధికారులు 7 సార్లు సమన్లు జారీ చేశారు. అయితే ఆ సమన్లను పట్టించుకోని హేమంత్ సోరెన్ విచారణకు హాజరు కాలేదు. జార్ఖండ్‌లో ప్రస్తుతం హేమంత్‌సోరెన్‌నేతృత్వంలోని జార్ఖండ్ ముక్తిమోర్చా ప్రస్తుతం కూటమి ప్రభుత్వాన్ని నడిపిస్తోంది. ఈ కూటమిలో కాంగ్రెస్ పార్టీ మేజర్ భాగస్వామిగా కొనసాగుతోంది.



# నాసా మానవసహిత జాబిల్లి యాత్ర వాయిదా

## పెరిగ్రిన్ ఎఫెక్ట్

**వాషింగ్టన్, జనవరి 10:** దాదాపు 50యేళ్ల తర్వాత చంద్రుడిపైకి ల్యాండర్‌ను పంపాలని అమెరికా చేసిన ప్రయోగం విఫలమైన విషయం విదితమే. ఇంధన లీకేజీ కారణంగా పెరిగ్రిన్ వ్యోమనౌక ప్రయోగాన్ని విరమించుకోవాల్సి వచ్చింది. ఈ వైఫల్యంతో నాసా భవిష్యత్తులో చేపట్టే జాబిల్లి యాత్రలను వాయిదా వేయాల్సి వచ్చింది. ఈ యేడాదిచివర్లో చంద్రుడి చుట్టూ కక్ష్యలో తిరిగేందుకు నలుగురు వ్యోమగాములను పంపాలని భావించిన నాసా, దాన్ని 2025కు వాయిదా వేసింది. ఈ యేడాది చివర్లో ఆర్టెమిస్-2 యాత్రను నిర్వహిస్తామని నాసాగతంలో ప్రకటించిన విషయం విదితమే.

ఇందులో నలుగురు వ్యోమగాములను జాబిల్లి ఉపరితలానికి 9వేల కిలోమీటర్ల దూరం లోని కక్ష్యలోకి పంపించనున్నారు. తాజా పరిణామాలతో ఈ ప్రయోగాన్ని వచ్చేయేడాది సెప్టెంబరుకు వాయిదా వేసినట్లు అమెరికా అంతరిక్ష సంస్థ తెలిపింది. 50యేళ్ల తర్వాత చంద్రుడిపైకి మనుషులను పంపించే ఆర్టెమిస్-3 యాత్ర 2026కు వాయిదా వేసింది. ఈ యాత్రలో ఒక మహిళ సహా నలుగురు వ్యోమగాములను చంద్రుడి దక్షిణ ధ్రువంపైకి పంపించాలని నాసా సన్నాహాలు చేస్తోంది. ప్రైవేటు కంపెనీ ఆస్ట్రోబోటిక్ టెక్నాలజీ అభివృద్ధిచేసిన పెరిగ్రిన్ ల్యాండర్‌ను గత సోమవారం వుల్కన్ రాకెట్ ద్వారా ఫ్లోరిడాలోని కేప్ కెనావెరాల్ స్పేస్ ఫోర్స్ స్టేషన్ నుంచి ప్రయోగించిన విషయం విదితమే. ఏడు గంటల తర్వాత ఈ వ్యోమనౌకలో ఇబ్బంది తలెత్తింది. ఇంధనాన్ని కోల్పోవడం వల్లే ఈ సమస్య ఎదురైనట్లు గుర్తించిన శాస్త్రవేత్తలు ప్రయోగాన్ని విరమించుకున్నారు. భవిష్యత్తులో చేపట్టబోయే ఆర్టెమిస్ యాత్రలకు నాసా ప్రైవేటు కంపెనీలపై ఆధారపడింది. తాజాగా విఫలమైన పెరిగ్రిన్ ల్యాండర్‌లో జాబిల్లి ఉపరితలాన్ని శోధించే అనేక సైన్స్ పరికరాలున్నాయి. ఆర్టెమిస్ యాత్రలో వెళ్లే వ్యోమగాములు దిగాల్సిన ప్రదేశాన్ని నిర్దేశించడం కూడా దీని ప్రయోగ లక్ష్యాల్లో ఒకటి. ఈ ప్రయోగం విఫలం కావడం వల్లే నాసా తదుపరి యాత్రలను ఆలస్యం చేసుకోవాల్సి వచ్చింది. ఇదిలా ఉండగా, వచ్చే నెలలో మరో ప్రైవేటు కంపెనీ అభివృద్ధి చేసిన ల్యాండర్‌ను నాసా ప్రయోగించనుంది.

# భారత్ వ్యతిరేక సెంటిమెంట్‌తోనే మాల్దీవుల్లో గెలుపు

## పిపిఎంపిఎన్సీ సంకీర్ణంపై ఇయూ ఎన్నికల మిషన్ నివేదిక



**మాలే, జనవరి 10:** మాల్దీవుల అధికార ప్రొగ్రెసివ్‌పార్టీ, పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్ రెండు పార్టీలు కూడా అధ్యక్ష ఎన్నికల్లో గెలుపుకోసం దేశం మొత్తం భారత్ వ్యతికరేక సెంటిమెంట్‌ను ప్రచారం చేసినట్లు యూరోపియన్ యూనియన్ ఎన్నికల సర్వే మిషన్ ప్రకటించింది.ఐరోపా ఎన్నికల పరిశీలక మిషన్ ఈసమగ్ర నివేదికను విడుదల చేసింది. సెప్టెంబరు తొమ్మిది 30వ తేదీల్లో రెండు విడతలుగా అధ్యక్ష ఎన్నికలు జరిగాయని తేల్చింది. హిందూ మహాసముద్రంలోని ఈద్వీపకల్ప దేశంలో ఈయూ ఈఓఎంలు ప్రత్యేకించి పిపిఎం, పిఎన్‌సి సంకీర్ణకూటమి చేసిన ప్రచారాలను విశ్లేషించింది. తమ దేశంపై భారత్ ప్రభావం ఎక్కువ పడుతున్నదన్న భయంతో ఎన్నికల్లో భారత్ వ్యతిరేకప్రచారం ఎక్కువచేసినట్లు తేల్చింది. దేశంలో భారతీయ మిలిటరీ సిబ్బంది ఉనికిని ఈ కూటమి జీర్ణించుకోలేకపోయింది. అలాగే నిధులసమీకరణ, ఆర్థిక అసమానతలతో ఈసంకీర్ణకూటమి వ్యవహరించిందని, కొంత మీడియా కూడా పాక్షికంగా ఏకపక్షంగా వ్యవహరించినట్లు ఈ పరిశీలక మిషన్ వెల్లడించింది. భారత్‌కు వ్యతిరేక ప్రచారానికి ఈ రెండు పార్టీలు కూడా విశేష కృషిచేసినట్లు ఈయూ మిషన్ వెల్లడించింది. ప్రభుత్వహామీలు ఇప్పటికీ నెరవేకర్చలేదని కొంత, పిపిఎం ప్రభుత్వాన్ని అణిచివేస్తున్నారన్న విషప్రచారం మరికొంత భారత్‌ను అవమానపరిచేందుకు దోహదంచేసాయి. అవినీతి, విదేశీ జోక్యం పెరిగిందని, అంతేకాకుండా భారత మిలిటరీ తమ దేశంలో పదేపదే రావడాన్ని తమ దేశ సార్వభౌమత్వంపై భారత్ పట్టుపెంచుతోందన్న విమర్శలతో భారత్‌వ్యతిరేకప్రచారం మరింతగా చేసారు. 11 వారాల సుదీర్ఘపరిశీలనతో జాతీయ స్థాయి సంస్థల ఆహ్వానంమేరకు ఆదేశంలో పర్యటించి అధ్యయన నివేదికను రూపొందించి విడుదలచేసారు. అలాగే కించపరిచే భాషా ప్రయోగం జరిగిందని కూడా ఈయూ గుర్తించింది. వారి ప్రచారం మొత్తం భారత్ వ్యతిరేక సెంటిమెంట్‌పైనే ఉందని, ప్రత్యేకించి మిలిటరీ సిబ్బంది తమ దేశంలో ఉండటంపైనే ఎక్కువ ఫోకస్‌పెట్టి ప్రచారం చేసాయని ఈయూ మిషన్ ఆరోపించింది. అప్పటివరకూ ఉన్న అధ్యక్షుడు ఇబ్రహీం సోలేహ్ మరోసారి ఎన్నికయ్యేందుకు కసరత్తులు చేసినా 54శాతం ఓట్లతో పిపిఎం పిఎన్‌సి సంకీర్ణం ఆయనున్న ఓడించింది. ఈయూ పార్లమెంట్ సభ్యుడు నాచో శాంచెజ్ ఆమోర్ మాట్లాడుతూ ఈ అధ్యక్ష ఎన్నిక సాంకేతికంగా పటిష్టంగా జరిగినట్లు భావించాలని, ఎన్నికల కమిషన్ అదే తీరులో పనిచేసిందన్నారు. ఈయూ పరిశీలక మిషన్ 20 సిఫారసులు కూడాచేసింది. మాల్దీవుల్లో భవిష్యత్ ఎన్నికలు మరింత పారదర్శకంగా జరగాలంటే నిజనిర్ధారణ జరగాలని సమాచార లోపం ఉండకూడదని, మహిళలను నాయకత్వ స్థాయిల్లోకి మరింతగాపెంచాలని, రాజకీయంగాను మహిళలను మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఈయూ పరిశీలక కమిటీ వెల్లడించింది.

# అజయ్‌మిశ్రాపై హత్యకేసు అప్పీలును కొట్టివేసిన సుప్రీం



**న్యూఢిల్లీ, జనవరి 10:** కేంద్ర మంత్రి అజయ్ మిశ్రాపై దాఖలయిన హత్యకేసుకు సంబంధించి యుపి ప్రభుత్వం దాఖలుచేసిన అప్పీలును కొట్టివేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. 2004 సంవత్సరంలో అజయ్ మిశ్రాపై ఇచ్చిన తీర్పును సవాల్‌చేస్తూ యుపి ప్రభుత్వం హైకోర్టులో అప్పీలు చేసింది. ఉత్తరప్రదేశ్‌లోని లఖింపూర్‌ఖేరి జిల్లాలో ప్రభాత్‌గుప్తా అనే వ్యక్తి హత్యకు గురవడంతో కేంద్ర మంత్రి అజియ్‌మిశ్రాపై కేసు నమోదయింది. జస్టిస్ బేలా ఎం త్రివేది, పంకజ్ మిథల్‌లు మాట్లాడుతూ లక్నోబెంచ్ హైకోర్టు, విచారణకోర్టులు గుర్తించిన వాస్తవాలు నిజనిర్ధారణ అంశాలను కాదనలేమని ప్రకటించారు. సీనియర్ కౌన్సెల్ కపిల్ సిబాల్ పిటిషనర్ తరపున వాదనలు వినిపించారు. హైకోర్టు బెంచ్, దిగువకోర్టులు ఇచ్చిన తీర్పులలో జోక్యంచేసుకునే ఆధారాలు లేవని, అందువల్ల ప్రభుత్వం దాఖలుచేసిన స్పెషల్ లీవ్‌పిటిషన్లను డిస్మిస్‌చేస్తున్నట్లు ప్రకటించింది. విచారణచేసిన దిగువకోర్టు అజయ్‌మిశ్రాను 2004లో కొట్టివేస్తూ తీర్పుచెప్పింది. అయితే రాష్ట్రప్రభుత్వం ఈ నిర్ణయాన్ని హైకోర్టులో సవాల్‌చేసింది. హైకోర్టుసైతం డిస్మిస్‌చేసింది. దీనిపై రాజీవ్‌గుప్తా అనే మృతుడి కుటుంబీకుడు 2023 మేనెలో హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్‌చేసారు. హైకోర్టు సైతం తనతీర్పులో దిగువ కోర్టు జారీచేసిన ఉత్తర్వుల్లో ఎలాంటి లోపాలు లేవని నిర్ధారించింది.

## రైల్వే బోర్డు కొత్తకార్యదర్శి బాధ్యతలు స్వీకారం

**న్యూఢిల్లీ, జనవరి 10:** భారతీయ రైల్వే పర్సనల్ సర్వీస్ విభాగం 1987వ బ్యాచ్ అధికారి అరుణా నాయర్ రైల్వే బోర్డుకార్యదర్శిగా నియమితులయ్యారు. ఈనెల ఆరవ తేదీనే ఆమె బాధ్యతలు స్వీకరించారు. అలాగేఆపరేషన్స్, వాణిజ్యవృద్ధి విభాగం సభ్యురాలిగా సీమాకుమార్ బాధ్యతలు స్వీకరించారు. ట్రాక్షన్, రోలింగ్ స్టాక్‌ విభాగం సభ్యులుగా సతీష్‌కుమార్‌కూడా అదేరోజు బాధ్యతలు స్వీకరించారు. వీరందరిని రైల్వే మంత్రిత్వశాఖ ఈ నెల మొదటివారంలోనే నియమించింది. అరుణా నాయర్ రైల్వేబోర్డులో అదనపు సభ్యురాలిగా సుదీర్ఘకాలం పనిచేసారు.

సిబ్బంది పర్యవేక్షణ విభాగంలో ప్రిన్సిపల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా కూడా పనిచేసారు. కేబినెట్ నియామకాల కమిటీ ఈ నెల తొలిఆరంలోనే రైల్వే బోర్డుకు ఆమెను కార్యదర్శిగా నియమించింది. ఐఆర్‌పిఎస్ మొట్టమొదటి అధికారిగా ఆమె రైల్వేబోర్డులో బాధ్యతలు స్వీకరించారు.

# భీమవరం ఎస్ ఆర్ కే ఆర్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



భీమవరం జనవరి 10ప్రభాతవార్త  భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఉదయ ఉదయమే కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు భోగిమంటలను వెలిగించి సంక్రాంతి సంబరాలు ప్రారంభించారు. విద్యార్థినీ విద్యార్థులు ఆటపాటలతో నృత్యాలతో ప్రాంగణంలో సందడి సందడిగా సంక్రాంతి సంబరాలు జరిపారు. గంగిరెద్దుల విన్యాసాలు విద్యార్థినీ విద్యార్థులు కోలాటం నృత్యాలు. రంగురంగుల రంగవల్లితో ప్రాంగణమంతా రమణీయంగా తీర్చిదిద్దారు అందమైన ముగ్గులు వేసిన అమ్మాయిలకు బహుమతులు కూడా అందించారు. ముచ్చటగా కొద్దిసేపు కోడిపుంజులతో పందెం మొలిపించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు ఉపాధ్యక్షులు ఎస్వీ రంగరాజులు మాట్లాడుతూ ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థిని విద్యార్థులకు అందించితే వారిలో ఉన్నత విలువలతో మానసిక వికాసంతో భావితరాలకు ప్రతినిధులుగా సంస్కృతి సంప్రదాయాల వారిదిగా నిలుస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులతో పాటు వివిధ విభాగాల హెడ్స్ అధ్యాపకులు టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ తో పాటు మహిళా సిబ్బంది కూడా రంగవల్లి లో పాలు పంచుకున్నారని సంక్రాంతి సంబరాల ఆర్గనైజర్ డాక్టర్ పి సత్యనారాయణ రాజు డాక్టర్ రూపా ఝాన్సీ రాణి బంగారు రాజు తెలిపారు.



# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# వైభవంగా గోదా అమ్మవారి సారే మహోత్సవం

## పెళ్లికూతురైన అమ్మవారు- 14న గోదా కళ్యాణం

ఆగిరిపల్లి జనవరి 10 ప్రభాతవార్త : మండల పరిధిలోని గొల్లగూడెం అడ్డా రోడ్డు లో వేదాంతం సైన్స్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు సందర్భంగా బుధవారం గోదావరి అమ్మవారికి సారి సమర్పించే కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. వేకువజామున సుప్రభాత సేవ మంగళహారతి తిరుప్పావై పారాయణ కుంకుమ పూజలు అనంతరం గ్రామోత్సవము అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం పసుపు కొట్టే కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. గోదా అమ్మవారిని పెళ్లి కూతుర్ని చేయడం జరిగింది. 108 జంటలతో గోదా





కళ్యాణం ఆదివారం నిర్వహించబడుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంకు రుత్వికులుగా ఆలయ అర్చకులు పీతాంబరి కృష్ణ దాస్ కృష్ణ మిస్రెదాసులు వ్యవహరించగా ఆలయ వ్యవస్థాపకులు పొట్లూరు వెంకటకృష్ణారావు మీనాక్షి దంపతులచే నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు :కలెక్టర్ ప్రశాంతి

భీమవరం: జనవరి 10 ప్రభాతవార్త : ప్రభుత్వం నుంచి అందిన జర్నలిస్టుల అర్హుల జాబితాను పరిగణనలోకి తీసుకుని అనుకూలమైన ప్రాంతాన్ని పరిశీలించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు గుర్తింపు అంశంపై అధికారులు, పాత్రికేయ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ జర్నలిస్ట్ సభ్యుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని జిల్లాలో జర్నలిస్ట్ లకి కేటాయించాల్సిన స్థలాలను గుర్తించి, చర్యలను వేగవంతం చేయాలన్నారు. జిల్లా పరిధిలో అనుకూలమైన ప్రాంతాల్లో స్థల సేకరణ చేపట్టి సాధ్యమైనంత తొందరలో ప్రక్రియ పూర్తి చేసేందుకు సిద్ధంగా ఉన్నామని సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్ కు తెలిపారు. జిల్లా యంత్రాంగం తరపున ఇందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో సాధ్యమైనంత తొందరలో జర్నలిస్ట్ లకి స్థలాలు గుర్తించి, భూసేకరణ ప్రక్రియ ద్వారా సమీకరించి సంబంధిత వివరాలను ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. పాత్రికేయుల కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం ఉత్తర్వుల్లోని నిబంధనలను కొంత సరళతనం చేస్తే అందరికీ ప్రయోజనంగా ఉంటుందని కలెక్టర్



దృష్టికి తీసుకురావడం జరిగింది. ప్రభుత్వం కేటాయించిన గృహం, స్థలం లేక సొంత ఆస్తి కలిగి ఉన్న నిబంధనలో, గతంలో ప్రభుత్వం కేటాయించిన ఇళ్లు, స్థలము నిబంధన అమలు చేసినా, కనీసం సొంత గృహం కలిగి ఉన్నవారికి కూడా ఇళ్ల స్థలం కేటాయింపుకు పరిశీలిస్తే బాగుంటుందని తెలియజేస్తూ దరఖాస్తును జిల్లా కలెక్టర్ కు అందజేయడం జరిగింది. ఈ విషయమై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ మీరు అందజేసిన దరఖాస్తును సమాచార శాఖ కమిషనర్ వారికి పంపడం జరుగుతుందని, ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు తప్పక స్థలం కేటాయింపు ఉంటుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, భీమవరం, నరసాపురం, నరసాపురం, తాడేపల్లిగూడెం ఆర్డీవోలు కె.శ్రీనివాసులు రాజు, ఎం.అచ్యుత్ అంబరీష్, కె.చెన్నయ్య, డి పి ఆర్ ఓ టి.నాగేశ్వరరావు, పాత్రికేయులు జి. సూర్య దుర్గారావు, జి నరసింహమూర్తి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ రవి పాల్గొన్నారు.

# ముగిసిన మొదట విడత ప్రజా దీవెన యాత్ర.

అత్తిలి - జనవరి 10( ప్రభాత వార్త ): ఇరగవరం మండలంలో ప్రతి పల్లె సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నామ స్మరణ తో మారుమోగాయని అని రాష్ట్ర పౌరసఫరాల, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు చెప్పారు. ఇరగవరం మండలంలోని ఇరగవరం, అనుమాజీ పాలెం, గొల్లగుంట పాలెం, గొల్ల మాల పల్లి, పిల్లి వారి పాలెం, చినరాముని చెరువు, వేంద్ర వారి పాలెం, మెయిన్ రోడ్లో ప్రజా దీవెన పాద యాత్ర కొనసాగింది. మొదట విడత పాద యాత్ర ను విజయవంతం చేసిన నియోజవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి కారుమూరి మాట్లాడుతూ ఇంత గొప్పగా మొదటి విడత పాదయాత్ర ముగిసిందంటే నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు, సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి కారణం అని తెలిపారు. ఈ పాద యాత్రలో తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను అక్కడికి అక్కడే పరిష్కారించమని అధికారులను ఆదేశించడం జరిగింది. సమస్యలు పరిష్కారం కాక పోతే నేరుగా వచ్చి కలవచ్చు అని సదా మీకు అందుబాటులో ఉంటా అన్నారు. నియోజకవర్గంలో గతంలో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి, సంక్షేమం జరిగింది అన్నారు. ఇరగవరం మండలంలోనే 54 కోట్ల. 87 లక్షల, 21వేల, 147 రూపాయలు, ఖర్చు చేయగా, గతంలో టీడీపీ హయంలో అయిదు సంవత్సరాల్లో కేవలం 6కోట్ల, 36లక్షలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. జిల్లా పరిషత్ పాఠశాలలో ఆడుదాం ఆంధ్రలో భాగంగా అడుతున్నా ఆటలు తిలకించారు. మంత్రి కారుమూరి క్రికెట్ బ్యాట్ పట్టుకుని ఆడుతు క్రీడాకారులను ఉత్సహ పరిచారు.






ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పంపన అంజిబాబు. ఎంపీపీ కొప్పిశెట్టి అలివేలు మంగతాయారు, డీసీఏఎస్ డైరెక్టర్ పెన్మెత్స సుబ్బరాజు, మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి దుర్గా ప్రసాద్, సొసైటీ అధ్యక్షులు చవ్వాకుల శ్రీనివాస్, సర్పంచ్ కండిపాటి శ్రీనివాస్, నియోజక వర్గ ఎస్సీ నాయకులు పాట్ల సురేష్, తణుకు పట్టణ అధ్యక్షులు మంగెన సూర్య, తణుకు, రేలంగి మహిళా అధ్యక్షురాలు నూకలు కనకదుర్గ, కిరణ్మయి, ఎంపీటీసీలు మంగెన రామా నాయుడు, పాలేశ్వరరావు, తణుకు నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

# కోడిపందాలకు అడ్డా జనార్ధనవరం గడ్డ

## - కోడిపందాలు కోసం మొదలైన కసరత్తు - పోలీస్ హెచ్చరికలు బరాబరే

ప్రభాతవార్త చాట్రాయి : సంక్రాంతి పండుగ వచ్చిందంటే కోడిపందాలుకు అడ్డాగా చాట్రాయి మండలంలోని జనార్ధనవరం గ్రామం అని చెప్పవచ్చు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలోని నలుమూలల గ్రామాల నుండి జనార్ధనవరం గ్రామం కోడిపందాలకు రావడం అనాదిగా అనువాయితీగా వస్తోంది. కోడిపందాలు వేయటానికి వీలులేదని పోలీసులు హెచ్చరికలు జారీ చేయడం ఆ తరువాత ఓకే చేయటం సర్వ సాధారణంగా జరుగుతున్న విషయమే. అయితే పండగ ముందు రోజు వరకు కోడిపందాలకు అనుమతి లేదని పోలీసులు హెచ్చరికలు జారీ చేయటమే కాకుండా మైకు ద్వారా కూడా ప్రచారం చేస్తూ ఉంటారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో కి వచ్చిన నాటినుండి కోడిపందాలు యధావిధిగా జరుగుతున్నాయి. సంక్రాంతి మూడు రోజులు డబ్బును పేదవారు సైతం లెక్కచేయకుండా పందాలు కాయటం చేస్తుండటం వల్ల కొట్లాది రూపాయలు ఈ మూడు రోజులు పందాల బరిలో చేతులు మారుతుంటాయి. జనవరి ఒకటో తారీఖు నుండి ఈ ఏడాది సంక్రాంతి పండుగకు పందాలు ఉన్నాయా లేవా అనే చర్చ ప్రతి గ్రామంలో జరుగుతూనే ఉంటుంది. పోలీసులు హెచ్చరికలు చేస్తున్నప్పటికీ నాయకులు పందాల కోసం పైరవులు చేస్తూ ఉంటారు. సంక్రాంతి పండగ కోసం కోడిపుంజులను జీడిపప్పు ఇతర బలమైన ఆహారాన్ని పుంజులకు తినిపించి పందానికి సిద్ధం చేస్తూ ఉంటారు. ఈ ప్రాంతంలో పెంచే పుంజులు ఒక్కొక్కటి పదివేల నుండి 50 వేల వరకు పలుకుతా ఉంటాయి. ఏది ఏమైనా కోడిపందాలు వేసేందుకు నాయకులు బరిని సిద్ధం చేస్తుండగా పోలీసులు మాత్రం తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేస్తున్నారు. కోడిపందాలు వేయొద్దు ఇదిలా ఉండగా చాట్రాయి ఎస్సై స్వామి సంక్రాంతి సందర్భంగా కోడిపందాలు



వేయరాదని జూదాల వల్ల కుటుంబాలు చిన్నాభిన్నమవుతాయి అని కోడిపందాలు కోసం కాలు దువ్వే వారిపై బైండోవర్ కేసులు పెడుతున్నట్లు హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

# స్వర్ణాంధ్ర అధ్యాపకునకు పీహెచ్డీ అవార్డు

ప్రభాతవార్త... నరసాపురం రూరల్ : నరసాపురం మండలం సీతారాంపురం గ్రామంలోని స్వర్ణాంధ్ర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ అటానమస్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్లో అసోసియేట్ ప్రొఫెసర్గా పని చేయుచున్న వి. గజేంద్ర గారికి డాక్టరేట్ అవార్డు జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజీకల్ యూనివర్సిటీ హైద్రాబాద్ వారిచే ప్రధానం చేయబడినది. సోయిల్ స్టాభిలిస్డ్ యూజింగ్ ఫ్లయాస్ అండ్ జియోజియో రి యెన్ ఫోర్స్ మెంట్ విత్ డిఫరెంట్ లోడింగ్ కండిషన్స్ అను అంశంపై పరిశోధన గావించినందుకు కాను ఈ అవార్డు వి. గజేంద్ర కు లభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ సురేష్ కుమార్ తెలియజేసరు. అవార్డు గ్రహీత డాక్టర్ వి. గజేంద్ర కళాశాల చైర్మన్ కె.వి సత్యనారాయణ,పాలకవర్గ సభ్యులు అడ్డాల శ్రీహరి ట్రెజరర్ కేవీ స్వామి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ గోపీచంద్ మరియు మేనేజ్మెంట్ మెంబర్లు అందరూ అవార్డు గ్రహీతకు తమ శుభాభినందనలు తెలియజేశారు. టీచింగ్, నాన్ టీచింగ్ మరియు కళాశాల విద్యార్థిని విద్యార్థులు అవార్డు గ్రహీత గజేంద్రనాభినందించారు.




# ఎస్మా చట్టాన్ని రద్దు చేయాలి

నిడమర్రు, జనవరి 10, ప్రభాతవార్త : ప్రభుత్వం అక్రమంగా ప్రవేశపెట్టిన ఎస్మా చట్టాన్ని రదు& చేయాలని అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రమైన నిడమర్రులో 29వ రోజు అంగన్వాడీలు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు సూర్యనమస్కారం చేస్తూ ప్రభుత్వానికి నిరసన తెలిపారు. కే.జయమ్మ, పార్వతి, సుభాషిణి, కేవీ.సత్యవతి, వరలక్ష్మి, వెంకటలక్ష్మి, అనూరాధ, కుమారి, అరుణ తదితరులు పాల్గొన్నారు.



# మొక్కవోని దీక్షతోఅంగన్వాడీల ఆందోళన

భీమవరం జనవరి 10 ప్రభాతవార్త : అంగన్వాడీలు పై అనిచి వేతలకు నిర్బంధలకు రాష్ట్ర ప్రభుత్వం పాల్పడినా మొక్క వాణి దీక్షతో అంగన్వాడీలు సమ్మె చేస్తున్నారని సి ఐ టి యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజారామ్మోహన్రాయ్, జె ఎన్ వి గోపాలం తెలిపారు భీమవరం బుధవారం అంగనవాడి వర్కర్స్ యూనియన్ సిఐటియు సంఘం ఆధ్వర్యంలో 30వ రోజు దీక్షలు కొనసాగాయి. ఉదయం 10 గంటలకు సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జేఎన్వి గోపాల్ రాయ్ దీక్షలు ప్రారంభించారు మాట్లాడారు. అంగన్వాడీలపై ఎన్ని నిర్బంధాలు అనిసివేతలకు పాల్పడిన మొక్కవని దీక్షతో సమ్మె చేస్తున్నారని వారి న్యాయమైన సమస్యని వారు రాష్ట్ర ప్రభుత్వం జగన్ న్యాయమైన సమస్యలు పరిష్కరింతవరకు సిఐటియు సంఘం వారి పోరాటానికి ఎప్పుడూ మద్దతుగా ఉంటుందని తెలిపారు. రైతు సంఘం కార్యదర్శి ఆకుల హరే రామ్ అధ్యక్షులు జిత్తుగా నరసింహుడు ఉపాధ్యక్షులు, చింతకాయలు బాబురావు అంగన్వాడి చేసిన సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపారు. చేస్తున్న పోరాటానికి ఎప్పుడైనా రైతు సంఘం మద్దతుగా అండగా ఉంటాదని తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్లు సంఘం మండల నాయకులు గడ్డం శ్రీనివాస్,



108 నాయకులు సుబ్బరాజు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి వాసుదేవరావు, అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ జిల్లా కార్యదర్శి కళ్యాణి అధ్యక్షులు ఝాన్సీ హసీనా జి విజయలక్ష్మి,సిఐటియు మండల కార్యదర్శి ఇంజేటి శ్రీనివాస్, దుర్గ మేరీ గ్రేస్, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాక్టరీలలో అన్నిసదుపాయలు ఉండేలా చూడాలి :సంభంధిత అధికారులతో కలెక్టర్ ప్రశాంతి

భీమవరం జనవరి 10 ప్రభాతవార్త :జిల్లాలో ఉన్న అన్ని ఫ్యాక్టరీలలో తప్పనిసరిగా రక్షణ చర్యలు ఉండేలా పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి సంబంధిత అధికారులతో సమావేశంపై ఫ్యాక్టరీలు, పెట్రోల్ బంకులలో ఉండాల్సిన రక్షణ చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నమోదైన 61 ఐస్ ఫ్యాక్టరీలలో రక్షణ చర్యలను పర్యవేక్షించి నివేదిక అందజేయాలన్నారు. పరిశ్రమలు, ఫ్యాక్టరీలు తప్పనిసరిగా పరిశ్రమల శాఖ నుందుగానీ, కార్మిక శాఖ నందు గాని నమోదు అయి ఉండాలన్నారు. రొయ్యలు ఫ్యాక్టరీలలో ఉండే అమోనియా ఐస్ ఫ్యాక్టరీల్లో కూడా ఉంటుందని దీని ప్రమాద తీవ్రతను గుర్తించి రొయ్యల ఫ్యాక్టరీలలో చేపట్టిన రక్షణ చర్యలను ఐస్ ఫ్యాక్టరీలలో కూడా చేపట్టాలన్నారు. అలాగే పెట్రోల్ బంకులలో ఏర్పాటుచేసిన రక్షణ చర్యలపై కూడా నివేదికను అందజేయాలన్నారు. రక్షణ చర్యలపై ఎప్పటికప్పుడు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఆర్. త్రినాధరావు, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ పి శ్రీనివాస్, జిల్లా కార్మిక శాఖ అధికారి ఎ.లక్ష్మి, జిల్లా పరిశ్రమ అధికారి యు మంగపతి రావు, ఉయ్యాల ఆదిశేషు, తదితరులు పాల్గొన్నారు

# పోలింగ్ స్టేషనలలో సదుపాయాలు ఏర్పాటుచేయాలి :కలెక్టర్ ప్రశాంతి

భీమవరం జనవరి 10 ప్రభాతవార్త : పోలింగ్ స్టేషన్లలో అవసరమైన మౌలిక సదుపాయాలను నెలాఖరులోపుగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సంబంధిత అధికారులనుఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ సంబంధిత ఎన్నికల అధికారులతో సమావేశమై పోలీస్ స్టేషన్ లలో ఏర్పాటు చేయవలసిన మౌలిక వసతులపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్ వెళ్లడానికి రావడానికి వేరు, వేరు ద్వారాలు గాని, ఒకటే పెద్ద ద్వారం ఉంటే పార్టిషన్ తప్పనిసరిగా ఉండాలన్నారు. అలాగే మహిళలకు, పురుషులకు వేరు వేరు టాయిలెట్స్ ఉండాలని, ఒకే టాయిలెట్ ఉంటే పురుషులకు తాత్కాలిక టాయిలెట్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. దివ్యాంగులకు వీలుగా ర్యాంపును సిద్ధం చేయాలన్నారు. సమావేశంలో డిఇఓ ఆర్వి రమణ, సమగ్ర శిక్ష పిఓ శ్యాంసుందర్, ఈ ఈ రమా కుమారి, ఆర్ అండ్ బి ఈ ఈ లోకేశ్వరరావు, జిల్లా వ్యవసాయ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి మురళీకృష్ణ, ఎలక్షన్ తాసిల్దార్ వై దుర్గా కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ లో చేరిన ఎస్సీ యువకులు

అత్తిలి –జనవరి 10( ప్రభాత వార్త ):తణుకు నియోజకవర్గం ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఎస్సీ యువకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్సీ సెల్ యూత్ కు చెందిన మొల్లు మైఖేల్, బద్దె కిరణ్, నెలపాటి రేవంత్ , కుసుమే వెంకటేష్ నాయకత్వంలో 50మందికి పైగా ఎస్సీ యువకులు తెలుగుదేశం పార్టీలో చేరారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి యువత భవిష్యత్ కి బాటిల్ వేస్తాడని ఎంతో ఆశతో ఎదురుచూసి కనీసం ఉద్యోగాల కల్పన కూడా లేక నిరుత్సాహంతో ఉన్నారని తెలిపారు. ఈ చేరికలు రాష్ట్రంలో ఉన్నటువంటి పరిస్థితులకు అర్థం పడుతుందని అన్నారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం–జనసేన అధికారంలోకి వచ్చిన తర్వాత వారి భవిష్యత్తు బాగుంటుందని బలంగా నమ్ముతున్నారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి 5 సంవత్సరాలలో యువతను నిర్వీర్యం చేసినటువంటి పరిస్థితి మన రాష్ట్రంలో చూడచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో తణుకు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చుక్కా సాయి బాబా, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండేటి శివ, తణుకు పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు నాని, అత్తిలి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తేలి చిట్టి బాబు, ఇరగవరం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సంజీవరావు, తెలుగుదేశం పార్టీ తణుకు పట్టణ పార్టీ అధ్యక్షులు కలగర వెంకటకృష్ణ, ఇరగవరం మండల పార్టీ అధ్యక్షులు గోపిశెట్టి రామకృష్ణ పాల్గొన్నారు.

# వాలీబాల్ పోటీలలో ఆరవల్లి జట్టు గెలుపు



అత్తిలి – జనవరి 10( ప్రభాత వార్త ):అత్తిలి లో నిర్వహించిన మండలం స్థాయి ఆడుదాం ఆంధ్ర వాలీబాల్ పోటీలలో ఆరవల్లి గ్రామం విజేత గా నిలిచింది . గెలిచిన జట్టు నియోజకవర్గ స్థాయి పోటీకి అర్హత సాధించునట్లు అత్తిలి ఎంపిడిఓ ఎండి . అమీలు జమా తెలిపారు. గెలిచిన జట్టును ఎంపీడీఓ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ రమేష్ ,ఎంపీడీఓ ఆఫీస్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.





ముత్యాలపల్లి శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారిని, శ్రీ మరిడి మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లికొవ్వలి యతి రాజ రామ్మోహన్ నాయుడు. సంకు భాస్కర్. ఆరేటి వేణు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు కొవ్వలి ఫాలోవర్స్. **( ప్రభాత వార్త ):**

# మహిళల హక్కుల రక్షణకు చట్టాలు



నరసాపురం ప్రభాతవార్త: "మహిళల హక్కుల పరిరక్షణకు ప్రత్యేక చట్టాలు రూపొందించబడ్డాయనీ, మహిళల వారి హక్కుల గురించి అవగాహన పెంపొందించుకోవాలనీ, వారికి న్యాయస్థానాల్లో ఉచిత న్యాయ సహాయం అందజేయబడుతుందదని" నరసాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు సంస్థ సభ్యులు చల్లా దానయ్య నాయుడు అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు నరసాపురం మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నం మొగల్తూరు సాలిపేట కమ్యూనిటీ హాలు నందు మహిళల చట్టాలపై అవగాహన కల్పించుటకు ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సుకు దానయ్య నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఉచిత న్యాయవాదులు నక్కా ఆనందబాబు,. శిరీష, చాముండేశ్వరి, వెంకటరత్నం, డ్వాక్రా సుభాషిణి, గ్రామ ఉప సర్పంచ్, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# జూదం వద్దు క్రీడలు ముద్దు



ఆగిరిపల్లి జనవరి 10 ప్రభాతవార్త.: సంక్రాంతి పండుగ రోజుల్లో ప్రజలు జూదాలజోలికి వెళ్లకుండా సాంప్రదాయ క్రీడలతో ఆనందోత్సవాలతో గడపాలని స్థానిక ఎస్సై ఎన్ చంటిబాబు కోరారు. బుధవారం యువకులకు ఆటల పోటీలు నిర్వహిస్తూ వారికి అవగాహన కల్పించారు. క్రీడల వల్ల మానసిక ఉత్సాహము శారీరధారుఢ్యము సంఘటిత భావం పెరుగుతాయని ఆయన అన్నారు. జూదాల వల్ల ఆరోగ్యంతో పాటు ధన నష్టం కూడా కలుగుతుందనిజూదా లజోలికి వెళ్లవద్దని హితవు పలికారు.

# ఆర్టీసీ ఔట్సోర్సింగ్ సిబ్బంది సమస్యల వినతి



ప్రభాతవార్త నరసాపురం : సిఐటియు అనుబంధ సంస్థ ఏపీఎస్ఆర్టీసీ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆ సంఘ రాష్ట్ర కన్వీనర్ వీ తులసీరామ్ ఏపీఎస్ఆర్టీసీ డిపో గౌరవ అధ్యక్షులు సిఐటీయు పట్టణ కమిటీ కార్యదర్శి పొన్నాడ రాము ఆధ్వర్యంలో నరసాపురం డిపో మేనేజర్ శ్రీనివాస్ కు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ సర్కులర్ ప్రకారం ప్రతి నెల 10వ తేదీలోపు కార్మికుల అకౌంట్లో జీతాలు జమ చేయాలని ప్రతి ఆరు నెలలకు పెరిగే డీఏ బకాయిలను ఆరియర్స్ రూపంలో కార్మికుల చెల్లించాలని ఆరు నెలలకు విడుదలయ్యే నోటిఫికేషన్లు నోటీసు బోర్డులో ప్రకటించాలని కార్మికులందరికీ లేబర్ హాలిడేస్ అమలు చేయాలని ఈఎస్ఐ కుటుంబ సభ్యులందరినీ నమోదు చేయించాలని పిఎఫ్ అమౌంట్ కార్మికుల ఖాతాల్లో జమవుతుంది లేనిది రసీదు ఇవ్వాలని కనీస వేతనం 26000 చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని థర్డ్ పార్టీ విధానాన్ని రద్దు చేయాలని డ్రైవర్లకు కనీస సౌకర్యాలు కల్పించాలని ఔట్సోర్సింగ్ కార్మికుల వద్ద పాసుబుక్కు ఏటీఎం కార్డులు ఉంచాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం డిపో మేనేజర్ మాట్లాడుతూ మా పరిధిలోని ఉన్న సమస్యలన్నీ పరిష్కరిస్తానని మిగిలిన సమస్యలు ఉన్నతాధికారులకు నివేదిస్తానని హామీ ఇచ్చారు.

# నెల కావస్తున్న అంగన్వాడీల సమ్మె



ప్రభాతవార్త నరసాపురం : సిఐటియు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమ్మె 30వ రోజుకు చేరుకుంది ఈ సందర్భంగా పట్టణంలో మండలంలో ఉన్న అంగన్వాడి ఉద్యోగులు అంబేద్కర్ కూడలిలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు ఈ కార్యక్రమానికి సిఐటియు రాష్ట్ర నాయకులు తులసీరామ్ సిఐటియు జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు ఐద్వా జిల్లా కార్యదర్శి పొగాకు పూర్ణ దీక్ష శిబిరానికి వచ్చి సంఘీభావం తెలిపి ప్రసంగించారు ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర నాయకులు తులసీరామ్ మాట్లాడుతూ గత 30 రోజులుగా అంగన్వాడి ఉద్యోగులు సమ్మెబాట పట్టిన ప్రభుత్వం దగ్గర ఎటువంటి చలనం లేకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా చర్చలు సామరస్యంగా జరిపి వాళ్ల న్యాయమైన కోరికలను పరిష్కరించి గతంలో ప్రతిపక్ష నాయకుడిగా పాదయాత్రలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి పొన్నాడ రాము అంగన్వాడి ఉద్యోగులు ఆకుల లలిత, గన్నా బత్తుల వెంకటలక్ష్మి నీలిమ రాజేశ్వరి శ్రీలక్ష్మి నిర్మల కుమారి తదితరులు పాల్గొన్నారు

# వైసీపీ ఉంగుటూరు నియోజకవర్గ అధ్యక్షుడిగా వాసుబాబు

నిడమర్రు, జనవరి 10, ప్రభాతవార్త : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉంగుటూరు నియోజకవర్గ అధ్యక్షుడిగా ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) నియమితులయ్యారు. అలాగే, మండల సేవాదళ్ అధ్యక్షుడిగా నిమ్మల రమేష్, భీమడోలు మండల అధ్యక్షుడిగా బుద్దారపు పుల్లయ్యను, ఉంగుటూరు మండల అధ్యక్షుడిగా ఆల్తి సురేష్, ఉమ్మడి జిల్లా అధ్యక్షునిగా చినిమిల్లి వెంకటరాయుడును నియమించారు.

# కె జి ఆర్ ఎల్ లో ఫ్రెషర్స్ డే



భీమవరం జనవరి 10 ప్రభాతవార్త స్థానిక ది భీమవరంఎడ్యుకేషన్ సొసైటీ " ఆధ్వర్యంలో " కె.జి.ఆర్.ఎల్ ఫార్మశీ " కళాశాలలో మంగళవారం 2023- 2024 మొదటి సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు 2022-2023 విద్యా సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు ఫ్రెషర్స్ వెల్కమ్ పార్టీ ఇచ్చారు. జూనియర్ విద్యార్థిని విద్యార్థులకు సీనియర్ విద్యార్థిని విద్యార్థులు నూతన విద్యార్థిని విద్యార్థులకు హృదయపూర్వక స్వాగతం చెప్పారు . ఈ కార్యక్రమానికి కె.జి.ఆర్.ఎల్ ఫార్మశీ డైరెక్టర్ డా.కె. నాగేశ్వరావు, ప్రిన్సిపాల్ డా.డి. రాఘవ, వైస్ ప్రిన్సిపాల్ డా.కె. నిర్మల హృదయపూర్వక స్వాగతం పలికారు . ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొని వారి ఆట పాటలతో కార్యక్రమాన్ని విజయవంతంగా చేసారు.

# అంబేద్కర్ ఆశయాలు యువతకు మార్గదర్శకం

## మహా శిల్ప సంతకాల సేకరణ - చిట్టవరం లోముదునూరి



నరసాపురం రూరల్ జనవరి ప్రభాతవార్త : డా: బి ఆర్ అంబేద్కర్ అందరివాడు ఆయన ఆశయ సాధనలు నేటి యువత అనుసరిస్తూ నడుచుకోవాలి రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం సంతకాల సేకరణ కార్యక్రమమును బుధవారం నరసాపురం మండలం చిట్టవరం గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం కు రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనం నివాళ్ళ అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 19వ తేదీన విజయవాడ స్వరాజ్యం మైదానంలో నిర్మించిన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125, అడుగుల కాంస్య విగ్రహం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సోహస్త్ర అస్త్రాతో ప్రారంభించనున్న నేపథ్యంలో నరసాపురం నియోజకవర్గం నుండి ప్రజలు భారీగా తరలిరావాలని ఆయన కోరారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక వర్గానికి ఒక మతానికి చెందినవారు కాదని ఆయన అందరివాడు అని ఆయన అన్నారు. అలాంటి మహనీయుడు విగ్రహమును విజయవాడ నడిబొడ్డున ఏ మూల నుండి చూసిన కనిపించే విధంగా రూ:600 కోట్లతో 125 అడుగుల విగ్రహాన్ని స్థాపించడం సామాన్య విషయం కాదని ఆయన అన్నారు. అంబేద్కర్ ప్రపంచానికే ఒక దిక్సూచి అని నేడు భారతదేశం ప్రపంచంలో కీర్తించబడుతుందంటే ఆయన రాసిన రాజ్యాంగం అనుసరించటం వలన అని ఆయన అన్నారు. భారతదేశంలో ప్రతి ఒక్కరూ గౌరవించ వలిసిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. అట్టడుగు వర్గాల వారు ఆసాయ సాధనాలను అనుసరించిన వ్యక్తి అన్నారు. దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అంబేద్కర్ యొక్క ఆశయలను అనుసరిస్తూ ప్రతి ఒక్కరూ ఉన్నత చదువులు చదువుకోవాలని ఫీజు రియంబర్స్మెంట్ ప్రవేశ పెట్టారు అన్నారు. గ్రామ గ్రామాన అంబేద్కర్ ఆశయా సాధనాలను అలవర్చుకోవాలని ఆయన అన్నారు . ఈ అఖండమైన నివాళులు లో ప్రతి ఒక్కరూ భాగస్వాములై నేటి యువత అంబేద్కర్ అభ్యుదయ భావనలను కలిగి ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద రాజు కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతకాల సేకరణలో ముందుగా ఆయన సంతకం పెట్టారు. ఈ సందర్భంగా డి సి సి బి డైరెక్టర్ జాన్ కెనడి, జెడ్ పి టి సి బొక్క రాధాకృష్ణ ,జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు అంద్రాజు చల్లారావు, గ్రామ సర్పంచ్ తాడి లక్ష్మణరావు సభను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకిలేటి ఆనంద కుమార్, ఎంపీటీసీ నక్క లక్ష్మీనారాయణ, మైలా బత్తుల శ్రీను, దొంగ మురళీకృష్ణ ,చల్లా సత్యనారాయణ, ఏలూరి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# 29 వ వార్డులో 29 లక్షలతో అభివృద్ధి పనులు

## 31 లక్షల పారిశుద్ధ్య వాహనం ప్రారంభం



నరసాపురం ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యతను ఇస్తుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. నర్సాపురం పురపాలక సంఘం 29 వార్డు అరుంధతి పేట లో రూ:15, లక్షలు గడప గడపకు మన ప్రభుత్వం నిధులు తో నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనమును,రూ:9 లక్షలు 15 ఫైనాన్స్ తో నిర్మించిన సిసి రోడ్డు రూ :5 లక్షలు జనరల్ ఫండ్స్ నిర్మించిన కల్వర్టును మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ ముదునూరి ప్రసాద రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచి ఉండాలన్నారు. మౌలిక వసతులకు ప్రభుత్వం అనేక నిధులను వీక్షించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్ర మును ముందు మరింత అభివృద్ధి చెందుతుంది అన్నారు. గత ప్రభుత్వాలలో అభివృద్ధిలో నరసాపురం పట్టణం అంతంతమాత్రంగానే ఉందన్నారు. గడిచిన నాలుగున్నర సంవత్సరాలు కాలంలో ప్రజల గుండెల్లో స్థిర స్థాయిగా నిలిచేలా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగింది అన్నారు. బస్టాండు, రైల్వే స్టేషన్ ,ప్రభుత్వ ఆసుపత్రి, కాటన్ పార్కు ఇలా అనేక కార్యక్రమాలను కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. పట్టణంలో మంచినీటి చెరువు అభివృద్ధి, పైప్ లైన్ విస్తరణ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను చేపట్టి నరసాపురం పట్టణం రోల్ మోడల్ గా తీర్చిదిద్దడం జరుగుతుందని ఆయన అన్నారు. వార్డులో దీర్ఘకాలంగా అపరిశుభ్రంగా ఉన్న చెరువు అభివృద్ధి చేయుటకు వార్డు ప్రజలు ముందుకు వస్తే నిధులు కేటాయించి చెరువును అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రూ: 31లక్షలు విలువైన డిస్లాడ్జింగ్ వాహనాన్ని (పారిశుధ్య వాహనం) ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ మున్సిపల్ కమిషనర్ డా: కె వెంకటేశ్వరరావు' స్థానిక కౌన్సిలర్ సిర్ర కాంతమ్మ, కో ఆప్షన్ సభ్యులు వై కె స్, కౌన్సిలర్లు సోమరాజు దుర్గ భవాని, దిలీప్ మార్కండేయులు స్థానిక నాయకులు కిర్రా జానకిరావు, మెరిపె దుర్గారావు, యల్లగడ్డ వలి, వంగలపూడి జకరయ్య, మున్సిపల్ డి ఈ ఆర్ రమేష్ బాబు, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# వికసిత్భారత్ అంశంపై డిబేట్



ప్రభాతవార్త వై ఎన్ కాలేజీ.....నరసాపురం : వై.యన్. కళాశాల పి.జి సెమినార్ హాల్ లో నెహ్రు యువ కేంద్ర, ఏలూరు అద్వర్యం లో "మై భారత్–వికసిత్ భారత్ఏ2047" పై డిక్లమేషన్ 2023-24 (వకృత్వ పోటి) బుధవారం జరిగినది. పోటిలకు వెస్ట్ గోదావరి డిస్ట్రిక్ట్ లోని కళాశాల లకు చెందిన విద్యార్ధిని విద్యార్ధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. చింతపల్లి కనకారావు మాట్లాడుతూ వికసిత్ భారత్ఏ2047 అనే అంశంపై ప్రోగ్రాలు చేయడము ద్వారా విద్యార్ధిని విద్యార్ధులను దేశ అభివృద్ధి లో భాగస్వాములను చేయడం ద్వారా 2047 నాటికీ అభివృద్ధి పదంలో భాగస్వాములను చేయవచ్చునని అన్నారు. డిక్లమేషన్ 2023-24 కార్యక్రమాన్ని కళాశాల లో జరుపుకొనడానికి అనుమతి ఇచ్చిన నెహ్రు యువ కేంద్ర, ఏలూరు యూత్ ఆఫీసర్ దూలం కిషోర్ కృతజ్ఞతలు తెలియచేసారు. కళాశాల అకాడమిక్ అఫైర్స్ డీన్ డా. గంధం శ్రీ రామకృష్ణ మాట్లాడుతూ 2047 నాటికీ భారత దేశం అభివృద్ధి పదంలో ఉండాలంటే విద్య, పరిశోదనలు, నవకల్పనలుకు ఎక్కువ ప్రాదాన్యత ఇవ్వాలని అన్నారు. పి.జి. ఇంచార్జ్ డైరెక్టర్ డా. ఆర్. పార్ధసారధి మాట్లాడుతూ భారత దేశం అభివృద్ధి చెందుతున్న పరస్థితి నుంచి అభివృద్ధిచెందిన దేశంగా మారాలి అంటే మన దేశంలో ఉన్న మనవ వనరులను సద్వినియోగం చేసుకొని నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా 2047 నాటికీ భారత దేశం ప్రపంచదేశాలలో అగ్రస్థానం లో ఉంటుంది అని అన్నారు. హెచ్.ఆర్.డి. డైరెక్టర్ డా. చినమిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ అధిక వస్తు ఉత్పత్తి ద్వారాను, ఎగుమతులను పెంచడం ద్వారా ఆర్ధికాభివృద్ధిని సాదించ వచ్చును అని అన్నారు. ఈ వకృత్వ పోటిలకు డీన్ డా. గంధం శ్రీ రామకృష్ణ, ఐక్యుఎసి కోఆర్డినేటర్ డా. ఎం. మాణిక్యరావు, ఎన్.ఎన్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీ ఎస్. యకోబ్, శ్రీమతి గ్రంది రూపాంజని ఈవెంట్ కు న్యాయ నిర్ణేతలు గా వ్యవహరించారు. ఈ వకృత్వ పోటిలో స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాల విద్యార్ధి పి. వినయ్ ప్రధమ బహుమతి పొందగా, భీమవరం డి.ఎన్.ఆర్. లా కళాశాల విద్యార్ధిని కుమారి సిరి ద్వితియ బహుమతి పొందగా, టి. పి. గుడెం లోని హార్ట్కల్చర్ యూనివర్సిటీ విద్యార్ధిని కుమారి వి. హరిత ప్రియ దర్శిని తృతీయ బహుమతిని పొందారు. నెహ్రు యువ కేంద్ర, ఏలూరు కోఆర్డినేటర్ ఒసూరి కుసుమ రత్నం మాటాడుతూ ఈ పోటిలలో గెలుపొందిన విద్యార్ధిని విద్యార్ధులు త్వరలో జరిగే వకృత్వ పోటిలలో రాష్ట్ర స్థాయిలోను దేశ స్థాయిలోను పాల్గొనుటకు గాను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు.

# ముగ్గులపోటీల్లో ప్రతి ఒక్కరూ విజేతలే - ఎమ్మెల్యే నిమ్మల



పాలకొల్లు ప్రభాతవార్త సంక్రాంతి ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళా విజేతయేనని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లులో ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే సంక్రాంతి సంబరాల్లో భాగంగా బుధవారం పాలకొల్లు మండల స్థాయిలో మహిళలకు ముగ్గులు పోటీలను లంకల కోడేరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వద్ద నిర్వహించారు. పోటీలో మొత్తం 90 మంది పాల్గొనగా పదిమంది వరుసగాదాసరి హేమలత, టి రాజేశ్వరి, గంగులకుర్తి శిరీష, ఆడారి లక్ష్మీ దుర్గ, దాడి భీమేశ్వరి దుర్గ, దిగమర్తి దివ్యశ్రీ, గుత్తుల రాజేశ్వరి, తమ్మా హిమబిందు, తమ్మా దుర్గ భవాని, కాంద్రేగుల మణి, గల్ల సరిత, దమ్మ నాగ వెంకటరత్నం లు విజేతగా నిలిచారు.పోటీలో పాల్గొన్న మహిళలు అందరికీ ధర్మారావు ఫౌండేషన్ తరపున చీర, ప్లాస్టిక్ డబ్బాను ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఏటా సంక్రాంతి సంక్రాంతి సంబరాల్లో భాగంగా మహిళలకు ముగ్గులు పోటీలు, రాష్ట్రస్థాయిలో ఎమ్మెల్యే కప్ వాలీబాల్ పోటీలో నిర్వహిస్తున్నామన్నారు. పోటీలో విజేతలైన 10 మంది 14వ తేదీన జరిగే ముగింపు సభ రోజున నియోజకవర్గ స్థాయిలో జరిగే ముగ్గులు పోటీలకు అర్హులు అన్నారు. మహిళలందరూ కుటుంబ సమేతంగా ముగింపు సంబరాలకు రావాలంటూ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చొప్పల రజిని, కోడి విజయభాస్కర్, పాముల రజిని, పెచ్చేటి బాబు, జీవి రావు, నెక్కంటి ఆదినారాయణ, అందే కోటి వీరభద్రం, పెనుమత్స శ్రీనివాసరాజు, కొక్కిరిమెట్ల సత్య నాగేశ్వరరావు, పెనుమత్స సత్యనారాయణ రాజు, కర్నేని రోజా రమణి, లెక్కంశెట్టి సునీత, బొక్క ఝాన్సీ, తోట వారజల్లి, తాళ్లూరి విజయలక్ష్మి, పాల విజయ కుమారి, తాళం అన్నపూర్ణ, కలిదిండి రామచంద్ర రాజు, దొమ్మేటి ఏసు, కేతరాజు, జోగి బాలయ్య, నెక్కంటి దుర్గారావు, కుడక కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# మురారి..లాంటి అద్భుత చిత్రమవుతుంది:

తన తొలి చిత్రం హీరోతో ఆకట్టుకున్న సూపర్‌స్టార్ కృష్ణ మనుమడు, సూపర్‌స్టార్ మహేష్‌బాబు మేనల్లుడు అశోక్ గల్లా, తన రెండో సినిమా అశోక్‌గల్లా2.. అర్జున్ జంధ్యాల దర్శకత్వంలో చేస్తున్నారు.. క్రియేటివ్ డైరెక్టర్ హనుమాన్ ఫేం ప్రశాంత్ వర్మ ఈచిత్రానికి కథ అందించారు.. ప్రముఖ రచయిత సాయిమాధవ్ బుర్రా డైలాగులు అందిస్తున్నారు. లలితాంబిక ప్రొడక్షన్స్‌లో

## 'దేవకీ నందన వాసుదేవ' టైటిల్, టీజర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో అశోక్ గల్లా



ప్రొడక్షన్ నెంబర్1గా ఎన్నారై (ఫిల్మ్‌డిస్ట్రిబ్యూటర్) సోమినేని బాలకృష్ణ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. నల్లపనేని యామిని సమర్పిస్తున్నారు.. మేకర్స్ తాజాగా బుధవారం టైటిల్‌ను అనౌన్స్‌చేసి, టీజర్‌ను విడుదల చేశారు. దేవకీ నందన వాసుదవే అనే ఆకట్టుకునే టైటిల్ పెట్టారు. హీరో పాత్రతోపాటు సినిమా ప్రిమైజ్ కూడ పరిచయం చేసేలా ఉంది.. నీ బిడ్డకి మరణ గండం,, లేదా అతని చేతిలో మరోకటి మరణం..అనే వాయిస్‌ఓవర్‌తో టీజర్ ప్రారంభమవుతుంది..బురదలో రౌడీలతో జరిగే ఫైట్ సీక్వెన్స్‌లో హీరో యాక్షన్ ప్యాక్డ్ ఎంట్రీ కట్టిపడేసింది.. హీరో ప్రేమికురాలిగా వారణాసి మానస ఎంట్రీ ప్లజెంట్‌గా ఉంది.. అశోక్‌గల్లాకి ఇది కంప్లీట్ మేకోవర్.. తన తొలి చిత్రంలో స్టైలిష్, క్లాస్‌లుక్‌లో కన్పించిన ఈ యంగ్‌స్టర్ ఇందులో మీసాలు, గడ్డంతో మాస్ అవతార్‌లో కన్పించారు.. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో అశోక్ గల్లా మాట్లాడారు.. టీజర్ అందరికీ నచ్చడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఎన్నో పెద్ద సినిమాలకు మాటలు రాసిన సాయిమాధవ్‌గారు మా సినిమాకు పనిచేయటం చాలా సంతోషంగా ఉందన్నారు. మూడు, నాలుగు సినిమాల తర్వాత మాస్ సినిమా చేయాలని అనుకున్నానని, కానీ బాలగారు నన్ను ఇలా ప్రజెంట్ చేసే అవకాశం ఇచ్చారన్నారు. ఆయన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని భావిస్తున్నానని అన్నారు. ప్రశాంత్‌వర్మగారు అద్భుతమైన కథ ఇచ్చారన్నారు.. మానస అద్భుతంగా నటించిందన్నారు. కార్యక్రమంలో మానస వారణాసి, దర్శకుడు అర్జున్ జంధ్యాల, దర్శకుడు ప్రశాంత్ వర్మ, సాయిమాధవ్ బుర్రా, నిర్మాత సోమినేని బాలకృష్ణ తదితరులు మాట్లాడారు.

# రామ్‌చరణ్‌కు 'నేను' పుస్తకం అందజేత

గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్‌ను పద్మశ్రీ అవార్డు గ్రహీత బ్రహ్మానందం మర్యాదపూర్వకంగా కలిశారు.. బ్రహ్మానందం జీవితంలోని అత్యంత ఆసక్తికరమైన అంశాలతో, అనుభవాలతో ప్రచురితమైన 'నేను' బ్రహ్మాండం ఆటోబయోగ్రఫీగా విడుదలైన 'నేను' పుస్తకానికి బ్రహ్మానందం అభిమానుల్లోనూ, సినిమా ఇండస్ట్రీలోనూకాకుండా పుస్తక ప్రియుల్లోనూ మంచి ఆదరణ లభిస్తోంది..నేను ఆటోబయోగ్రఫీ గురించి ఇటీవల మెగాస్టార్ చిరంజీవి కూడ మనసారా అభినందించారు. బ్రహ్మానందం కృషిని ప్రశంసించారు. తాజాగా రామ్‌చరణ్‌కు తన ఆటోబయోగ్రఫీని బహూకరించారాయన.. నేను పుస్తకాన్ని అందుకున్న రామ్‌చరణ్ ఆనందం వ్యక్తం చేశారు. బ్రహ్మానందంగారు తమ జీవితంలోని అనుభవాలను నేనులో రాశారని అనానరు. అత్యద్భుతమైన ఆయన జీవిత ప్రయాణాన్ని ఇందులో సంక్షిప్తంచేశారన్నారు. అక్కడక్కడా చమత్కారంతో, మనసులోని ఎన్నెన్నో విషయాలను ఇందులో రాసుకున్నారని, ఓవైపు జీవిత పాఠాలను నేర్పుతూ, అనుభవాలను పంచుకుంటూ



**క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వస్తున్న ఫస్ట్ ఇండియన్ ఒరిజినల్ సూపర్ హీరో మూవీ హను-మాన్.. తేజ సజ్జ హీరోగా నటించిన ఈచిత్రాన్ని శ్రీమతి చైతన్య సమర్పిస్తున్నారు.. ఈచిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల అవుతుంది.. ఈ నేపథ్యంలో హను-మాన్‌లో కీలక పాత్ర పోషించిన ప్రముఖ నటి వరలక్ష్మీశరత్‌కుమార్‌తో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం...**

## నా కెరీర్‌లో డిఫరెంట్ రోల్..

**దర్శకుడు ప్రశాంత్ వర్మ కథ , మీ పాత్ర గురించి చెప్పినపుడు ఎలా అన్పించింది?**

ప్రశాంత్‌వర్మగారు ఈ కథ చెప్పినపుడు చాలా నచ్చింది... తప్పకుండా చేయాలనే ఫీలింగ్ కలిగింది.. ఇందులో తేజకి అక్క పాత్రలో నటించాను.. బ్రదర్,సిస్టర్ మధ్య ఉండే సరదా సన్నివేశాలుమంచి వినోదాన్ని పంచుతాయి... చాలా క్యూట్‌గా ఉంటాయి. ప్రేక్షకులుబాగా కనెక్ట్ అవుతారు.. ఇది సూపర్‌హీరో ఫిల్మ్.. ఇందులో తేజ సూపర్‌హీరో నేను కూడ ఒక యాక్షన్ సీక్వెన్స్ చేశాను. అది ట్రైలర్‌లో చూసిఉంటారు.. ఒక మాస్ హీరోకి ఉన్నంత ఎలివేషన్ ఉండే యాక్షన్ సీక్వెన్స్ అది. సినిమా అద్భుతంగా వచ్చింది.. దర్శకుడు ఎంత అద్భుతంగా కథ చెప్పారో అంత అద్భుతంగా సినిమా తీశారు.. ఇంతింతై వటుడింతే.. అన్నట్టుగా ఈచిత్రం



ఇంత పెద్ద స్కేల్‌లో గ్రాండ్‌గా రావటం చాలా ఆనందంగా ఉంది... ఆడియన్స్ నుంచి పాజిటివ్ ఎనర్జీ వస్తుంది... తేజ, ప్రశాంత్, నిర్మాత ఈసినిమా కోసం చాలా కష్టపడ్డారు. తప్పకుండా అద్భుతంగా అలరిస్తుందని ఆశిస్తున్నాను.

**షూటింగ్ సమయంలో తేజ, దర్శకుడు ప్రశాంత్‌కు మీరేమైనా ఇన్‌పుట్స్ ఇచ్చారా?**

ప్రశాంత్ చాలా ఫోకస్‌గా ఉంటారు. తనకేం కావాలో పూరి_క్లారిటీ తనలో ఉంటుంది. తేజ, ప్రశాంత్ మధ్య మంచి సింక్ ఉంది... పైగా ప్రశాంత్ ఒక్కటేక్‌లో ఓకే చెప్పే డైరెక్టర్ కాదు (నవ్వుతూ).. తను అనుకున్నది వచ్చేదాకా రాజీపడడు.. అయితే ఏదైనా బెటర్‌మెంట్‌కి ఉపయోపగడుతుందంటే ఇన్‌పుట్ తీసుకుంటారు.

**మీరు పెద్దస్టార్స్ పెద్ద బడ్జెట్‌లు సినిమాలు చేశారు. హనుమాన్ చేసినపుడు ఎలా అన్పించింది?**

నిజానికి నాకు ఎలాంటి తేడా కన్పించలేదు.. తొలిరోజు సెట్‌లో అడుగుపెట్టినపుడు, ప్రత్యేకంగా తీర్చిదిద్దిన సెట్స్ ఉన్నాయి. అపుడే సినిమా క్వాలిటీ అర్థమైంది.. ఇది పెద్ద బడ్జెట్ సినిమాలానే తీస్తున్నారని అన్పించింది.

**ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్‌లో వర్క్‌చేయటం ఎలా అన్పించింది?**

నిర్మాత నిరంజన్‌రెడ్డిగారికి హ్యాట్సాఫ్ చెప్పాలి... హనుమాన్‌ను చాలా అద్భుతంగా నిర్మించారు. .దర్శకుడు విజన్‌ను అర్థంచేసుకునే నిర్మాత ఆయన.

**హీరోయిన్ పాత్రలపై దృష్టిపెట్టకపోవటానికి కారణం?**

నటనలో ఎపుడూ హీరోయిన్, సైడ్ క్యారెక్టర్ అని చూడను.. మొదటి నుంచి ఈ అలవాటు లేదు. వీరసింహారెడ్డి గురించి మాట్లాడినపుడు ప్రేక్షకులకు నా పాత్ర గుర్తుకు వస్తుంది... అది నాకు ముఖ్యం కథలో నా పాత్రకు ప్రాధాన్యత ఉందా లేదా? అనేదే చూసుకుంటాను. కొంతమందికి నా పేరు తెలీదు.. వాళ్లు నన్ను జయమ్మ , భానుమతి అని పిలుస్తారు. ఇదే నాకు అసలైన అవార్డు.

**ప్రీరిలీజ్ ఈవెంట్‌లో చిరంజీవిగారు మీ వర్క్‌ని అభినందించటం ఎలా అన్పించింది?**

చిరంజీవిగారు నన్ను అభినందించటం చాలా గొప్ప ఆనందాన్ని ఇచ్చింది.. ఇన్నాళ్లు పడిన కష్టానికి అవార్డులా అన్పించింది.. ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతూ మెసేజ్ చేశాను.

**డ్రీమ్‌రోల్స్ చేయాలనే ప్లాన్ ఏమైనా ఉందా?**

నేను ప్లాన్ చేయటం ఆపేశాను. నేను ప్లాన్ చేసినట్టుగా ఏదీ జరగలేదు (నవ్వుతూ), జీవితంలో జరగాల్సి ంది జరిగిపోయింది.

**బాలీవుడ్‌కు వెళ్లే ఆలోచనలు ఉన్నాయా?**

నేను ఎపుడూ భాషగురించి ఆలోచించలేదు.. ఎక్కడ మంచి రోల్ దొరికితే అది చేస్తాను. హిందీలో కొన్ని అవకాశాలు వచ్చాయి. కానీ పాత్రలు అంత ఆసక్తికరంగా అన్పించలేదు.

**నాన్నగారు మీ చిత్రాలు చూస్తారా?**

నా ప్రతిసినిమా చేస్తారు.. కోటబొమ్మాళిలో నా పాత్ర ఆయనకు బాగా నచ్చింది

**కొత్త ప్రాజెక్టులు?**

సురేష్‌గారి మ్యాక్స్ సినిమా చేస్తున్నాను.. ధనుష్ డి-50లో చేస్తున్నాను.. ఇంకొన్నిప్రాజెక్టులు జరుగుతున్నాయి.



న్యూ ఫొటో షూట్ మన్నా చౌదరి

# 'మెకానిక్' ఆడియో సక్సెస్‌మీట్

టీనాశ్రీ క్రియేషన్స్ బ్యానర్‌పై మణిసాయితేజ, రేఖ నిరోషా జంటగా నటించిన చిత్రం మెకానిక్... ముని సహేకర దర్శకత్వం వహిస్తున్నారు. కథ, స్క్రీన్‌ప్లే, డైలాగులు, పాటలు కూడ రాశారు.. ఎం.ఆగ మునెయ్య (మునాన) నిర్మాత. నందిపాటి శ్రీధర్‌రెడ్డి, కొంద్రాసి ఉపేందర్ సహ నిర్మాతలు..ఈనెల 26న విడుదల కానుంది.. ఈచిత్రం ఆడియో హిట్ అయ్యింది. ఈసందర్భం గా యూనిట్ ఆడియో సక్సెస్‌మీట్‌ను నిర్వహించింది... ప్రముఖ రచయిత లక్ష్మీభూపాల, నిర్మాతల మండలి సెక్రటరీ ప్రసన్న కుమార్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. లక్ష్మీభూపాల మాట్లాడుతూ, విడుదలకు ముందే ఒక చిన్న సినిమా ఆడియో 10లక్షల వ్యూస్‌కు చేరువలో ఉందంటే మాటలు కాదన్నారు.. కచ్చితంగా ఇది వందకు వందశాతం జన్యూన్ ఆడియో సక్సెస్‌మీట్ అని అన్నారు.. కలలు కనటమే కాదు. వాటిని నిజం చేసుకోవటానికి శ్రమకూడ అవసరం అన్నారు. ఈసినిమా యూనిట్ కూడ తాము కన్న కలను నిజం చేసుకుందని ఈ సక్సెస్‌మీట్ చెబుతోందన్నారు. యూనిట్ అందరికీ ఆల్‌దిబెస్ట్ అని తెలిపారు. ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, కొన్ని సినిమాల సక్సెస్ అని విడుదలైన తర్వాతే తెలుస్తుందన్నారు.. మరికొనిన సినిమాల సక్సెస్ విడుదలకు ముందే కన్ఫర్మ్ అవుతాయన్నారు.. అలాంటి సక్సెస్ సాధించబోతున్న సినిమా మెకానిక్ అని అన్నారు. కార్యక్రమంలో నిర్మాత మున్నా, దర్శకుడు ముని సహేకర, కోప్రొడ్యూసర్స్‌లో ఒకరైన కొంద్రాసి ఉపేందర్, హీరో మణిసాయితేజ, హీరోయిన్ రేఖ నిరోషా తదితరులు మాట్లాడారు.



# ఫిబ్రవరి 9న 'లాల్ సలామ్'

సూపర్‌స్టార్ రజనీకాంత్ కీలకపాత్రలో విష్ణు విశాల్, విక్రాంత్ ప్రధాన పాత్రధారులుగా నటించిన చిత్రం లాల్ సలామ్.. భారీ చిత్రాలతో పాటు డిఫరెంట్ చిత్రాలను రూపొందిస్తునన ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్ ఈచిత్రాన్మి నిర్మిస్తోంది.. ప్రపంచ వ్యాప్తంగా ఈసినిమాను ఫిబ్రవరి 9న విడుదల చేస్తున్నారు.. తెలుగు, తమిళ, కన్నడ, హిందీ, మలయాళ భాషల్లో ప్రేక్షకులముందుకు రానుంది... విడుదల తేదీని ప్రకటిస్తూ మేకర్స్ పోస్టర్‌ను విడుదల చేశారు.. జైలర్ వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత రజనీకాంత్ నటిస్తున్న సినిమా కావటంతో ఈచిత్రంపై మంచి బజ్ ఏర్పడింది.. అంతేకాకుండా ఆయన భాషా చిత్రం తర్వాత ముంబై బ్యాక్‌డ్రాప్‌లో చేసిన సినిమా ఇది.. ఈచిత్రంలో మెయినుద్దీన్ అనే పవర్‌ఫుల్ పాత్రలో కన్పించబోతున్నారు. మంచి క్రికెటర్స్, ఫ్రెండ్స్ అయిన హిందూ, ముస్లిం యువకులు, వారెంతగానో ప్రేమించే క్రికెట్ ఆటను మతం పేరుతో గొడవలు పడుతూ ఉంటే ఆ గొడవలను మెయినుద్దీయన్ బాయ్ ఎలా సర్దుఆటు చేశారు.. ప్రజల మధ్య ఎలాంటి సఖ్యత కుదిర్చారనేది లాల్ సలామ్ సినిమా ప్రధాన కథాంశంగా రూపొందింది.. ఈచిత్రంలో విష్ణు విశాల్, విక్రాంత్, జీవితా రాజశేఖర్, క్రికెట్ లెజెండ్ కపిల్‌దేవ్ తదితరులు నటించారు..



# 'ఊరు పేరు భైరవకోన' రిలీజ్ డేట్

హీరో సందీప్ కిషన్, దర్శకుడు విఐ ఆనంద్‌ల ఫాంటసీ అడ్వంచర్ ఊరు పేరు భైరవ కోన, హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా నిర్మిస్తునానరు.. ఏకె ఎంటర్‌టైన్‌మెంట్‌స బ్యానర్‌పై అనిల్ సుంకర సగర్వంగా సమర్పిస్తున్నారు.. బాలాజీ గుత్తా ఈచిత్రానికి సహనిర్మాత.. ఈచిత్రం రిలీజ్ డేట్‌కు సంబంధించి అప్‌డేట్ ఇచ్చారు.. ఈచిత్రాన్ని ఫిబ్రవరి 9న ప్రపంచ వ్యాప్తంగా విడుదల



చేస్తున్నట్టు తెలిపారు. సందీప్ కిషన్ మంత్రదండం పట్టుకుని కన్పించిన రిలీజ్ డేట్ పోస్టర్ చాలా క్యూరియాసిటీని పెంచింది.. ఊరు పేరు భైరవకోన సూపర్ నాచురల్ ఎలిమెంట్స్ ఉండబోతోందని తెలుస్తోంది.. టీజర్ సినిమా ప్రిమైజ్‌ను అద్భుతంగా ప్రజెంట్ చేసింది. ఈచిత్రానికి శేఖర్‌చంద్ర సంగీతం అందించారు.. వర్ష బొల్లమ్మ, కావ్యాథాపర్ హీరోయిన్లుగా నటిస్తున్నారు.

# పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రతిష్టాత్మక చిత్రం ' ది గోట్ లైఫ్'

మలయాళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్న కొత్త చిత్రం గోట్ లైఫ్ (ఆడు జీవితం).. హాలీవుడ్ యాక్టర్ జిమ్మీ జీన్ లూయిస్, అమలాపాల్, కేఆర్ గోకుల్, ఆరబ్ ఫేమస్ యాక్టర్స్ తాలిబ్ ల్ బలూసి, రిక్ అదే ఇతర కీలకపాత్రల్లో నటిస్తున్నారు.. బెన్యామిన్ రాసిన గోట్ డేస్ నవల ఆధారంగా ఈసినిమాను అవార్డు విన్నింగ్ డైరెక్టర్ బ్లెస్సీ రూపొందించారు.. విజువల్ రొమాన్స్ బ్యానర్ ది గోట్ లైఫ్ సినిమాను మలయాళ చిత్ర పరిశ్రమలో ప్రెస్టీజియస్ ప్రాజెక్టుగా భారీ బడ్జెట్‌తో నిర్మించింది.. ఏప్రిల్ 10న ది గోట్ లైఫ్ సినిమా పాన్‌ఇండియా స్థాయిలో మలయాళంతోపాటు హిందీ, తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో రిలీజ్ కానుంది.. ఇవాళ ఈసినిమా నుంచి పృథ్వీరాజ్ సుకుమారన్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్ రిలీజ్ చేశారు.. తన స్నేహితులు పృథ్వీరాజ్ సుకుమారన్‌కు, ది గోట్ లైఫ్ మూవీ టీంకు ప్రభాస్ తన బెస్ట్ విషెస్ తెలిపారు. పృథ్వీరాజ్ సుకుమారన్ మాట్లాడుతూ, నా ఫ్రెండ్ ప్రభాస్ చేతులమీదుగా ఫస్ట్‌లుక్ పోస్టర్ రిలీజ్ చేసుకోవటం హ్యాపీగా ఉంది.. ఈ ప్రాజెక్టు ఒప్పుకున్నపుడే ఈ సినిమా కోసం ఎంత కష్టపడాల్సి వస్తుంది అనేది నాకు తెలుసు అన్నారు. ఐదేళ్లు ది గోట్ లైఫ్ సినిమా కోసం కేటాయించానని అన్నారు. మానసికంగా, శారీరకంగా వజీబ్ క్యారెక్టర్‌లా మారిపోయానని అన్నారు..ఎన్నో సవాళ్లు ఎదుర్కొని ఈ మూవీ కోసం రాజీలేకుండా కష్టపడ్డానని అన్నారు.. ఈసినిమాకు పనిచేస్తున్న పుడు మేం ఎంతగా ఎంజాయ్ చేశామో, రేపు థియేటర్లలోనూ ప్రేక్షకులు కూడా అంతే హ్యాపీగా ఫీలవుతారని అన్నారు. 90వ దశకంలో జీవనోపాధి వెతుక్కుంటూ కేరళను వదిలి విదేశాలకు వలస వెళ్లిన నజీబ్ అనే యువకుడి జీవి కథను వాస్తవ ఘటనల ఆధారంగా ఈచిత్రంలో చూపించబో తున్నారని అన్నారు. ఇది పూర్తిస్థాయిలో ఎడారిలో రూపొందుతున్న తొలి భారతీయ సినిమా కావటం విశేషం.



# 'షార్ట్‌కట్' షో రీల్, పోస్టర్ రిలీజ్

ప్రముఖ కొరియోగ్రాఫర్ ఆట సందీప్ హీరోగా షర్మిళ కంచి సమర్పణలో డిఎల్ ఎంటర్‌టైన్‌మెంట్స్, ఆర్‌కె క్రియేటివ్ వర్క్స్ పతాకాలపై రామకృష్ణ కంచి రచన దర్శకత్వంలో తోట రంగారావు, పున్నపు రజనీకాంత్ నిర్మించి డార్క్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'షార్ట్‌కట్'... (విజయానికి హద్దుల్లేవు..అనేది ట్యాగ్ లైన్).. తాజాగా ప్రసాద్ ల్యాబ్స్‌లో ఈచిత్రం షో రీల్, పోస్టర్ విడుదల వేడుక ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హీరో శివాజీ హాజరయ్యారు... బిగ్‌బాస్ సీజన్ 7 విన్నర్ పల్లవి ప్రశాంత్ తో పాటు కంటెస్టెంట్స్, మల్కాజీగారి ఎసిపి తదితరులు పాల్గొన్నారు.. హీరో శివాజీ మాట్లాడుతూ, సందీప్ మంచి ఆటగాడు అని అన్నారు. బయట డాన్స్‌మాస్టర్‌గానే కాదు, బిగ్‌బాస్‌లో కూడ బాగా ఆడాడు అని అన్నారు. మంచి వ్యక్తి అన్నారు. కష్టపడటం అంటే ఇష్టపడే వ్యక్తి అన్నారు. ఈసినిమాలో అతను డాన్స్‌లేకాదు.. మంచి యాక్షన్ సీన్లు కూడ చేశాడని అన్నారు. హీరోగా కూడ తప్పకుండా సక్సెస్ అవుతాడనే నమ్మకం ఉందన్నారు. మంచి మెసేజ్ ఓరియెంటెడ్‌గా వస్తున్న ఈచిత్రాని కి పనిచేసిన యూనిట్‌కు ఆల్‌ది బెస్ట్ అని తెలిపారు. చిత్ర నిర్మాతల్లో ఒకరైన తోట రంగా రావు మాట్లాడుతూ, సందీప్‌గారు ఈచిత్రంలో నటించటానికి ఒప్పుకోవటం మా అదృష్టమన్నారు. మంచి పేరు తెచ్చే క్యారెక్టర్ ఈసినిమాను కేవలం డబ్బుకోసమే కాకుండా సమాజా నికి మంచి



మెసేజ్ కూడ ఇవ్వాలని నిర్మించామని తెలి పారు.. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా దర్శకుడు అద్భుతంగా తెరకెక్కించారని తెలిపారు.. సంగీత దర్శకుడు ధృవన్ సూపర్ బ్యాగ్రౌండ్ ఇచ్చారనానరు.. అందరికీ నచ్చే చిత్రమవుతుందని గట్టిగా నమ్ముతున్నామని తెలిపారు. కారర్యక్రమంలో దర్శకుడు రామకృష్ణ కంచి మాట్లాడుతూ, దాదాపు 25 ఏళ్లనుంచి పరిశ్రమలో ఉన్నానని, చాలా శాఖ ల్లో పనిచేశానని తెలిపారు. ఆ అనుభవాన్ని మొత్తం కలిపి ఈ షార్ట్‌కట్ తీయటం జరిగింద న్నారు.. ప్రస్తుతం యువత డ్రగ్స్‌కు అలవాటు పడి తమ జీవితాన్ని ఎలా నాశనం చేసకుంటున్నారు.. ఈ దందా వెనుక జరుగుతున్న చీకటి కోణాలు ఏంటి? అనేవి ఈచిత్రంలో చూపించటం జరిగింద న్నారు. నిర్మా తలు మేకింగ్‌లో ఎక్కడా రాజీపడకుండా నిర్మించారని అన్నారు.

# మిసెస్ ఇండియాగా 55 యేళ్ల మహిళ !



అందాల పోటీల్లో పాల్గొనేవాళ్లంతా టీనేజర్లు, పెళ్లికానీ వాళ్లే ఉంటారు. ఇటీవల ఇంకాస్త ముందడుగు వేసి పెళ్లైన వాళ్లు కూడా పాల్గొని స్ఫూర్తిగా నిలిచారు. కానీ వాటన్నింటిని దాటి ఐదు పదుల వయసులో అది కూడా ఇద్దరు పిల్లల తల్లి అందాల పోటీల్లో పాల్గొని సత్తా చాటి శభాష్ అనిపించుకుంది. చెప్పాలంటే ఆమె గెలుపు చారిత్రాత్మక విజయానికి నాంది పలికింది.

వివరాల్లోకెళ్తే.. జమ్మూ నగరానికి చెందిన 55 ఏళ్ల రూపికా గ్రోవర్ మోడల్ మిసెస్ ఇండియా వన్ ఇన్ ఏ మిలియన్ 2023 అందాల పోటీల్లో గెలిచి చరిత్ర సృష్టించింది. సక్సెస్‌కి వయోపరిమితి ఉండదని ప్రూఫ్ చేసింది. ప్రతి మహిళలకు స్ఫూర్తిగా నిలిచింది. ఆమె నటి, వాయిస్ ఓవర్ ఆర్టిస్ట్. ఆమె నటన, మోడలింగ్ ప్రపంచంలోకి చాలా నిర్భయంగా అడుగుపెట్టి తానెంటో ప్రూఫ్ చేసుకున్నధీశాలి. బాలీవుడ్ దిగ్గజ నటులు అమితా బచ్చన్, రణవీర్‌సింగ్ వంటి లెజెండరీ నటులతో కలిసి పనిచేసింది. అంతేగాదు ఆమె ఇద్దరు పిల్లల తల్లి కూడా.

ఇక రూపిక గ్రోవర్ ఫిట్‌క్లాసిక్, బోల్డ్ అండ్ బ్యూటిఫుల్ క్లాసిక్, టాలెంటెడ్ క్లాసిక్ వంటి టైటిళ్లను కూడా దక్కించుకున్న టాలెంటెడ్ మహిళ. ఇద్దరు పిల్లల తల్లిగానూ అలాగే తన కెరీర్ పరంగా ఆచంచలంగా దూసుకుపోతూ మహిళా సాధికారతకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. ఇక్కడ ఆమె కనబర్చిన ఆచంచలమైన నిబద్ధత, అంకితబావాలే ఆ విజయాల పరంపరను తెలియజేస్తున్నాయి. ఆమె విజయగాథ ఎలాంటి పరిస్థితులలోనైనా తమ గ్రామ్‌ని వదులుకోకుండా కృషి చేయలని తెలుపుతోంది. దేనిలోనైన విజయ సాధించాలంటే అటెన్షన్ ఉంటే చాలు వయసుతో సంబంధం లేదని చాటి చెటి చెప్పింది. ఇక ఈ మిసెస్ ఇండియా వన్ ఏ మిలియన్ అనేది దేశంలో వివాహిత మహిళ కోసం ప్రత్యేకంగా కండెక్ట్ చేస్తున్న అందాల పోటీ. ఇది మహిళలంతా విజేతలే అనే లక్ష్యంగా ఈ పోటీలను పెడుతోంది. తమ కలలను వాస్తవంలోకి తీసుకురాలేకపోయిన మహిళలకు ఇదోక గొప్ప వేదిక. ఈ పోటీల్లో రూపికాగ్రోవర్ చారిత్రాత్మక విజయాన్ని సాధించి మహిళలందరికి ప్రేరణగా నిలిచింది. ఆమెలాంటి ఎందరో మహిళలు ధైర్యంగా తమ కలలను నెరవేర్చుకునేందుకు రూపికా గ్రోవర్ గెలుపే స్ఫూర్తినిస్తుంది. ❑

# జనం మెచ్చిన యువరాణి

దేశంలో రాచరిక వ్యవస్థ కనుమరుగైనప్పటికీ.. రాజ స్థాన్‌లో మాత్రం దాని ప్రభావం ఇప్పటికీ కనిపిస్తూ ఉంది. ఆ వంశాలకు చెందిన వారు రాజకీయాల్లో అడుగుపెట్టడం కొత్త కాదు కానీ.. ఆ రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా ఎంపికైన జైపూర్ రాజకుమారి దియాకుమారి నేపథ్యం మాత్రం ప్రత్యేకం. అందుకే ఇప్పుడామె పేరు మాత్రం



దేశమంతా మారు మోగిపోతోంది. యువరాణులంటే ఎండపొడ ఎరుగని సుకుమారులనీ, కాలు కందనివ్వని సౌకర్యాలెనో వారి సొంతమని గొప్పగా చెప్పుకొంటాం. చూపు తిప్పుకోనివ్వని ఈ అందాల రాకుమారి దియామాత్రం కాస్త భిన్నం. తన చుట్టూ వైభోగాలెన్నున్నా.. ప్రజా సంక్షేమ కార్యక్రమాల కోసం నిత్యం వీధుల్లో తిరుగుతూనే ఉంటారు. జైపూర్ రాజకుటుంబానికి చెందిన దియా తాతయ్య మాన్‌సింగ్ ఆ సంస్థానానికి చివరి మహారాజు, తండ్రి సవాయ్ భవానీ సింగ్ భారతీయ సైన్యంలో బ్రిగేడియర్ హోదాలో పనిచేశారు. దియా వీరి నుంచి వీరత్వాన్నీ, రాచరికపు ఔదార్యాన్నీ పుణికి పుచ్చుకున్నారు. ముగ్గురు పిల్లల తల్లైన ఆమె.. విడాకుల తర్వాత రాజకీయాల్లోకి వచ్చారు. ఇంకోవైపు వేల కోట్ల రూపాయల ఆస్తుల నిర్వహణను సమర్థంగా నిర్వర్తిస్తున్నారు. వీటిల్లో ఆమె నివాసమైన జైపూర్ సిటీప్యాలెస్, అంబర్‌లోని జైగఢ్ ఫోర్ట్‌తో పాటు రెండు ట్రస్ట్‌లు రెండు పాఠశాలలు, మూడు హోటళ్లు, క్రీడా, వినోద క్లబ్‌లలో పాటు మరెన్నో వ్యాపారాలూ ఉన్నాయి.

**మహిళా సాధికారత కోసం...**

ప్రజల మనసుల్లో స్థానం సంపాదించుకున్నప్పుడే రాచరికంలోనైనా, ప్రజాస్వామ్యంలోనైనా మనుగడ సాధించగలరని నమ్ముతారు దియా. అందుకే, మహిళా సాధికారతను పెంపొందించడానికీ, సాంస్కృతిక కళలకు పూర్వవైభవం తీసుకురావడానికీ కృషి చేస్తున్నారు. మరుగున పడిన కళలకు పునరుజ్జీవం ఇవ్వాలనే ఆలోచనలతో తన తండ్రి ప్రారంభించిన 'ఫ్రెండ్స్ ఆఫ్ మ్యూజియం'కు ప్రోత్సాహం అందిస్తున్నారు. వైభవం కోల్పోయిన గుణిజనఖానా సంప్రదాయాన్ని పునరుద్ధరించారు. రాజస్థాన్ ఐ బ్యాంక్ సొసైటీ, హెచ్ఐవి నిర్మూలన కోసం సంస్థలను ఏర్పాటుచేయడంలో కీలకంగా వ్యవహరించారు. తన పేరు మీద 'ప్రిన్సెస్ దియా కుమారి ఫౌండేషన్ ఏర్పాటు చేసి మహిళా సాధికారత కోసం కృషి చేస్తున్నారు. ఇందుకోసం స్వయం సహాయక బృందాలను (ఎస్‌హెచ్‌జి) ఏర్పాటు చేసి, నైపుణ్య శిక్షణ ఇస్తూ ఉపాధి అవకాశాలనూ, మార్కెటింగ్ సౌకర్యాలను మెరుగుపరుస్తున్నారు. పల్లెలు స్వయం సమృద్ధి చెందేలా కార్యక్రమాలెన్నో రూపొందించారు. కమ్యూనిటీ హెల్త్ ఇనిషియేటివ్ 'కో ఎయిడ్'ను తీసుకొచ్చి ఆరోగ్య సంరక్షణా కార్యక్రమాలను చేపడుతున్నారు. వేలమంది జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు. ❑

# 26వ పాశురం

**మాలే! మణివణ్ణా! మార్గళి నీరాడువాన్,**
**మేలైయార్ శెయ్‌వనకళ్ వేండువన**
**కేట్టియేల్, ఇాలత్తైయెల్లామ్ నడుంగ ముఱల్వన,**
**పాలన్నవణ్ణత్తు ఉన్‌పాఞ్చశన్నియమే,**
**పోల్వనశంగమ్‌గళ్ పోయ్‌ప్పాడుడైయనవే,**
**శాలప్పెరుమ్ పఱైయే పల్లాండిశైప్పారే,**
**కోళవిళక్కే కొడియే వితానమే,**
**ఆలినిలైయాయ్! అరుళేలో రెమ్బావాయ్.**

## తిరుప్పావై



**భావం:** ఆశ్రితులను కాపాడువాడా. మణినిపోలిన శరీర కాంతి గలవాడా. మంచి స్వభావము కలవాడా, మార్గశిర స్నానము చేయుటకు మాకు కావలసిన వస్తువులు కోరి వచ్చినాము. ఈ వ్రతము పూర్వము పెద్దలు ఆచరించినారు. ప్రపంచము వణుకునట్లు ధ్వనిచేయునది, పాలను పోలిన వర్ణముగల పాంచజన్యమును పోలిన శంఖములు, పెద్దదైన 'పఱ' యనువాద్యము మంగళ గానము చేయు భాగవతులు, మంగళ దీపములు, ధ్వజమున్ను మేలుకట్టును మాకు ఇమ్ము అని గోపికలు శ్రీకృష్ణుణ్ణి ప్రార్థిస్తున్నారు.

**ఫలం:** 'పరమపదం లభిస్తుంది' ❑

# ఫ్లవర్ రంగోలీ





పూలు పూసే... ముగ్గుల్లో..
తెలుగువారికి పండగంటే సంక్రాంతే. ఈ పెద్దపండక్కి ముగ్గులతోనే నిండుదనం. వాకిలినే కాదు. ఇంటి మొత్తాన్ని రంగవల్లులతో నింపేద్దాం అనుకొనే వారికోసం రూపొందించినవే ఈ రంగోలీ ఫ్లవర్ మ్యాట్స్. కృత్రిమ పూలతో తయారుచేసిన ఈ మ్యాట్స్‌ని హాల్, వరండా, మెట్లపై ఉంచితే ఇంటికి పండగ కళ ఇట్టే వచ్చేస్తుంది.
మీకూ సమయం కలిసొస్తుంది
మరెందుకు ఆలస్యం..







# వ్యధ

## తక్షణం చికిత్స చేయించండి ..

**ప్రశ్న:** మా అమ్మాయి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరిస్తోంది. ఆమెకు వ్యతిరేకంగా చిన్నమాట చెప్పినా, సలహా ఇచ్చినా సున్నీతో గొంతు బిగించుకుని చనిపోతానంటుంది. చిన్నతనం నుంచి కొంత మొండితనం ప్రదర్శించేది. బిటెక్‌లో చేరినప్పటి నుంచి ఆత్మహత్య చేసుకుంటానని అంటోంది. కాలేజి నుంచి ఇంటికి రాగానే తన గదిలోకి వెళ్ళిపోతుంది. ఎవరితోను ఏ విషయం మాట్లాడదు. ఆమెకు ఎదురు చెప్పితే విరుచుకుపడుతుంది. ఇంటర్ వరకు బాగానే చదివింది. ఇప్పుడు బి.టెక్ మొదటి సంవత్సరం చదువుతోంది. రాను రాను ఆమె ప్రవర్తనలో చాల మార్పు కనిపిస్తోంది. స్నేహితులతో కూడ సరిగా మాట్లాడదు బంధువులు ఇంటికి వచ్చినా పట్టించుకోదు. ఉదయం బద్ధకంగా నిద్రలేచి, బలవంతంగా సిద్ధమై కాలేజికి వెళుతుంది. ఇంటికి రాగానే గదిలో బందీ అవుతుంది. ఆమెలో ఏదో మాసిక సమస్య ఉందని భావించి సైకాలజిస్టు వద్దకు తీసుకెళ్లడానికి ప్రయత్నించాము. అయితే తనకు ఏ రోగమూ లేదని, ఎక్కడికీ రానని గట్టిగా చెప్పింది. బలవంతం చేస్తే చున్నీ గొంతుకు బిగించుకుంటుందన్న భయంతో వదిలేశాము. మాకు ఇద్దరూ అమ్మాయిలే ఈమె పెద్దది, చిన్నమ్మాయి పదవతరగతి చదువుతుంది. చిన్నమ్మాయి చాలా చలాకీగా ఉంటుంది. ఇంటికి రాగానే ఇంటి పనుల్లో సాయం చేస్తుంది. మావారు ఒక సంస్థలో మేనేజరుగా ఉన్నారు. ఇంటిలో ఎలాంటి సమస్యలు లేవు. అలాగే మా ఇరుకుటుంబాలలో ఎవరికి ఇలాంటి మానసిక స్థితిలేదు.ఆమె మాత్రం ఎందుకు ఇలా ప్రవర్తిస్తోందో అర్థం కావడం లేదు. ఆమె ఎత్తు అయిదు అడుగుల మూడు అంగలాలు, బరువు 55 కిలోలు ఉంది. నెలవారీ రుతు క్రమం కొద్ది ఆలస్యం అవుతుంది. ఆమె ఎందుకు ఇలా ప్రవర్తిస్తున్నదో అర్థం కావడం లేదు. ఈ సమస్యకు తగిన సూచనలు పరిష్కారమార్గాలు చెప్పండి. **- ఒక సోదరి, నాయుడుపేట**



**జవాబు :** అమ్మా, మీ అమ్మాయిలో మానసిక సమస్య ఉందని భావించాలి. అందరిలా కాకుండా అసహజంగా లేదా తేడాగా ప్రవర్తించడాన్ని సమస్యగానే భావించాలి. అయితే వ్యక్తిత్వం, ప్రవర్తనాలోపం, మానసిక సమస్యల ఒక్కోసారి ఒకేలాగ కనిపిస్తుంది. అలాంటి వారిని చూసినపుడు వారు అంతే అనేవారు కొందరు ఉంటారు. వ్యక్తిత్వం, ప్రవర్తన వారి దృక్పథం, ఆలోచనా విధానం, నమ్మకం, విశ్వాసాలపై ఆధారపడి ఉంటుంది. మానసిక రుగ్మతలు తలెత్తిన వారిలో హార్మోన్ల అసమతుల్యత స్పష్టంగా కనిపిస్తుంది. హార్మోన్ల లోపం వల్ల వారి ప్రవర్తన, ఆలోచనల్లో తేడాలు కనిపిస్తాయి. కొంత మంది విచిత్రంగా, మరికొంత మంది విపరీత ధోరణి ప్రదర్శిస్తు ఉంటారు.కాబట్టి మానసిక నిపుణులు వివిధ పరీక్షలు చేస్తే ప్ప లోపం ఎక్కడ ఉందో కచ్చితంగా చెప్పలేము. వ్యక్తిత్వం, ప్రవర్తనలో లోపం ఉండే కౌన్సెలింగ్ ద్వారా మార్పు తీసుకుని రావచ్చు. అయితే పుట్టుకతో వచ్చేకొన్ని లక్షణాలను మార్చడం కొంత కష్టమనే చెప్పాలి. రుగ్మతలు ఉంటే మాత్రం చికిత్స తప్పనిసరి. చికిత్సలో కూడ రకాలు ఉంటాయి. మందులు అవసరంలేని చికిత్సలు, మందులతో కూడిన చికిత్సలు ఉంటాయి. ఒక మోస్తరు రుగ్మతలను మందులు లేకుండా తగ్గించే వీలుం టుంది. దీనికి కొన్ని రకాల పద్ధతు లుం టాయి.



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి,
సైకాలజిస్టు

అయితే సమస్య కొంత తీవ్రంగా ఉంటే మాత్రం సైకియాట్రిస్టు ద్వారా చికిత్స చేయించాలి. అంటే మందులు కూడా వాడాలి. కొన్ని రుగ్మతలకు దీర్ఘకాలం మందులు వాడాల్సి ఉంటుంది. ఇక మీ అమ్మాయి విషయానికి వస్తే ఆమె ఏదో తీవ్రమైన మానసిక రుగ్మతతో బాధ పడుతున్నదని భావించాలి. సహజంగా మనషులు ఎవరూ ఒంటరిగా గదిలోనే ఉండటానికి ఇష్టపడరు. అలా ఎవరైనా ఉన్నారు అంటే తీవ్రమైన డిప్రెషన్, స్కిజోఫ్రెనియా లేదా ఇతర రుగ్మతలు ఉన్నాయని భావించాలి. ప్రతి దానికి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించడం, గదికే పరిమితం కావడం మానసిక రుగ్మత లక్షణంగానే భావించాలి. ఇక ఏ మాత్రం ఆలస్యం చేయకుండా పరీక్షలు చేయించి, చికిత్స ప్రారంభించండి. ❑

# ఇవి సంక్రాంతికే ఎందుకు చేసుకుంటారు?

పండుగలంటే పెద్దవాళ్లు పూజలలో బిజీ అయిపోతరు. పిల్లలు ఆటలకి సిద్ధమైపోతారు. కానీ సంక్రాంతికి మాత్రం చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ.. అరిసెల చుట్టూ మూగుతారు. ఏ పండుగలోనూ కనిపించని అరిసెలు ఒక్క సంక్రాంతికి మాత్రమే ఎందుకు గుర్తొస్తాయి?


సంక్రాంతి అంటే పంటల పండుగ అని తెలిసిందే! ఈ సమయంలోనే ధాన్యం చేతికొస్తుంది. కానీ చేతికొచ్చిన ధాన్యాన్ని వాడుకోవడం కుదరదు. ఎందుకంటే కొత్త బియ్యం ఓ పట్టాన జీర్ణం కాదు. దాన్ని తినడం వల్ల కడుపు నొప్పి ఖాయం. ఇదే సమయంలో మార్కెట్లోకి వచ్చే బెల్లం పరిస్థితీ ఇంతే! అందుకే కొత్త బియ్యాన్ని దంచి, దానికి కొత్త బెల్లాన్ని జోడించి అరిసలు చేసుకుంటారు.



బియ్యాన్ని దంచడం వల్ల, బెల్లాన్ని ముదురుపాకం పట్టడం వల్లా.. ఏ తేడా చేయవు. తెలుగు రాష్ట్రంల్లో బెల్లం, బియ్యం కలిపి అరిసలు చేసుకుంటారు. తెలంగాణలో బియ్యపు పిండితోనే సకినాలు చేసుకుంటారు. అరిసెలైనా, సకినాలైనా.. వీటిలో నువ్వులు కూడా ఉండాల్సిందే దీనికి ఓ కారణం లేకపోలేదు. సంక్రాంతికి చలి చాలా ఎక్కువగా ఉంటుంది. రథసప్తమి నుంచి నిదానంగా, ఉక్కుపోత మొదలవుతుంది. ఇలా మారుతున్న వాతావరణానికి తగినట్లు మన శరీరాన్ని సిద్ధం చేసేందుకు.. నువ్వులు ఉపయోగపడతాయి. అందుకే సంక్రాంతి జరుపుకొనే బీహార్, గుజరాత్, మహారాష్ట్ర, ఒడిషా, రాజస్థాన్‌లలో కూడా నువ్వులతో చేసిన పిండి వంటలనే తింటారు. తమిళనాడులో సంక్రాంతికి కొత్త బియ్యం బెల్లాన్ని కలిపి చక్కెర పొంగలిని చేసుకుంటారు. అక్కడ సంక్రాంతిని 'పొంగల్'అని పిలుచుకోవడానికి కారణం ఇదే! ఒడిషాలో కూడా కొత్త బియ్యంతో చౌలా అనే పిండివంటను చేసుకుంటేనే సంక్రాంతి పూర్తయినట్లు లెక్క. ఒకే పండుగని దేశంలో చాలా చోట్ల చేసుకుంటున్నా.. ప్రతి ప్రాంతంలోనూ ఒకేరకమైన ఆహారాన్ని ఉపయోగించి వేర్వేరు పిండివం టలు చేసుకోవడం ఒక్క సంక్రాం తికే కనిపి స్తుంది. అంటే మన పెద్దలంతా ఒకేలా ఆలోచించే వారన్న మాట. సంక్రాంతికి అరిసెలతో పాటు గారెలు కూడా చేసుకుంటారు. ఇలా గారెలు వండుకోవ డం వెనుక కూడా ఓ కారణం కనిపిస్తుంది. మినుము లతో చేసే గారెలు, సంక్రాంతి సమయంలో ఉండే చల్లదనాన్ని ఎదుదర్కొనేందుకు సాయ పడతాయి. సంక్రాంతి తర్వాత మాఘ మాసంలో మొదలయ్యే పొలం పనులు, పెళ్లి పనులలో పాల్గొనేందుకు తగినంత శక్తినిందిస్తాయి. ఇదీ సంక్రాంతి పిండి వంటలు చేసుకో వడం వెనుక ఉన్న కారణం ❑

# రాజీ పడకుండా లాగించేద్దాం !

శీతకాలంలో మన జీర్ణవ్యవస్థ మందకొడిగా ఉంటుంది. అందువల్లే తేలిగ్గా జీర్ణం అయ్యే ఆహారాన్ని తీసుకోమంటారు పోషకాహార నిపుణులు.



అలాగని నోరు కట్టేసుకోనక్కర్లేదట. బరువు అదుపులో ఉంచుతూ, రుచిలో రాజీ పడ కుండ ఉన్నాయంటూ వాటిని మనకోసం సూచిస్తున్నారు.


- వేయించిన గుమ్మడి గింజల్లో ప్రొటీన్, మెగ్నీషియం మెండుగా ఉంటాయి. ఇవి బరువును తగ్గించడంతో పాటు శరీరానికి కావాల్సిన వెచ్చదనాన్నీ అందిస్తాయి. ఇందుకోసం రెండు చెంచాల గుమ్మడి గింజల్లో పావుచెంచా ఆలివ్ నూనె వేసి దోరగా వేయించాలి. ఆపై కొద్దిగా దాల్చినచెక్క పొడి, కొంచెం ఉప్పు చల్లి తింటే సరి. ఈ సాయంకాలం స్నాక్ నోటికి భలే రుచినిస్తుంది.
- శీతగాలికి సాయంకాలం కారంగా తినాలనిపిస్తోందా? డ్రైఫ్రైట్స్‌ని కాస్త నెయ్యిలేకుండా వేయించి పైన కొంచెం దాల్చినచెక్క, జాజికాయ, జీలకర్ర పొడి, కొద్దిగా ఉప్పు చల్లి తినండి. నోటికి రుచిగా ఉండటమే కాదు అతి ఆకలినీ నియంత్రిస్తాయి.
- కరకరలాడేలా స్నాక్స్ తినాలనిపిస్తే.. చిలకడదుంపలను గుండ్రని ముక్కలుగా కోసి ఆలివ్ నూనె వేసి వేయించండి. చివరగా సముద్రపు ఉప్పు చల్లితే సరి. ఎంత బాగుంటాయో. బి 12 పుష్కలంగా ఉండే ఈ దుంప ఆరోగ్యాన్నీ కాపాడుతుంది.
- ఉడికించిన సోయాబీన్స్‌పై కాస్త ఉప్పు, కారం చల్లి తింటే సరి. వీటిల్లోని ప్రొటీన్లు, ఫైబర్ కడుపు నిండిన భావనను కలిగించి బరువును అదుపులో ఉంచుతాయి.
- బాదం పాలల్లో చెంచా చొప్పున నానబెట్టన చియాగింజలు, దానిమ్మ, ఖర్జూరం వేసి సాయంత్రం వేళ తీసుకోండి. తియతీయని ఈ డిజర్ట్‌లో పోషకాల మోతాదు ఎక్కువే. ముఖ్యంగా ఇందులో ఒమెగా 3 ఫ్యాటీయాసిడ్లు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండి చర్మానికి కావాల్సిన తేమను, శక్తినీ అందిస్తాయి. ❑

# చిలగడదుంప కట్‌లెట్

**కావలసినవి :** చిలగడ దుంపలు - పావుకేజీ (ఉడికించి, తొక్కతీసి, మెత్తగా చేయాలి), పచ్చి మిర్చి-4 (ముక్కలు చేయాలి), కొత్తిమీర- అరకప్పు, పుదీనా - గుప్పెడు అకులు, సెనగపిండి- ఒక కప్పు, ఉప్పు- తగినంత, నూనె -తగినంత.

**తయారీ :** స్టౌమీద బాణలిలో నూనె కాగాక పచ్చి మిర్చి వేసి వేయించాలి. - ఉడికించిన చిలగడ దుంప ముద్ద వేసి బాగా వేయించాలి - కొత్తిమీర వేసి మరోమారు కలపాలి - సెనగపిండి, ఉప్పు జతచేసి మరోమారు కలియబెట్టి దింపేయాలి. - చేతికి కొద్దిగా నూనెరాసు కోవాలి. - తయారుచేసి ఉంచుకున్న మిశ్ర మాన్ని కొద్దికొద్దిగా చేతిలోకి తీసుకుని వడలా ఒత్తి పక్కన ఉంచాలి. - స్టౌ మీద పాన్ ఉంచి నూనె వేసి వేడయ్యాక, తయారుచేసి ఉంచుకున్న కట్‌లెట్‌లను వేసి రెండు వైపులా దోరగా కాల్చుకోవాలి - టొమాటో సాస్‌తో తింటే రుచిగా ఉంటాయి. ❑

# ముత్యాల ముగ్గు



చుండేరి ఆకాంక్ష
హైద్రాబాద్



15 చుక్కలు
3 వరుసలు, 3 వరకు
సరి చుక్కలు



# అఫ్ఘాన్‌తో టి20 సిరీస్‌కు భారత్ రెడీ

## నేడు మొహాలిలో తొలి టి20 మ్యాచ్





**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికా పర్యటనను విజయంతోముగించిన టీమిండియా స్వదేశంలో మరో పోరుకు సిద్ధం అయింది. ఆఫ్ఘనిస్తాన్‌తో గురువారం ప్రారంభం అవుతున్న మూడు టి20ల సిరీస్‌తో టీమిండియా పట్టుసాధించేలక్ష్యంతో ఉంది. మొహాలి వేదికగా జరిగే తొలి టి20తో ఈ సిరీస్‌ప్రారంభం అవుతుంది. ఈఏడాదిజూన్‌లో జరిగే టి20 ప్రపంచకప్ 2024 ముందు టీమిండియా ఆడుతున్న ఏకైక టి20 సిరీస్ ఇదే కావడంతో అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది. వన్డేప్రపంచకప్ నేపథ్యంలోనే 14నెలలుగా పొట్టిఫార్మాట్‌కు దూరంగా ఉన్న రోహిత్‌శర్మ విరాట్‌కోహ్లీ, ఈసిరీస్‌తో టి20 ఫార్మాట్‌లో రీ ఎంట్రీ ఇస్తున్నారు. అయితే తొలి టి20కి కోహ్లీ దూరం అయ్యాడు. 16 మందితో కూడి జట్టును సెలక్షన్‌కమిటీ ఎంపికచేసింది. కెఎల్‌రాహుల్, జస్‌ప్రీత్‌బుమ్రా, మహ్మద్‌సిరాజ్‌లకు ఈసిరీస్‌నుంచి రెస్ట్ ఇచ్చారు. గాయాలబారినపడిన సూర్యకుమార్‌యాదవ్, హార్థిక్ పాండ్యా, రుతురాజ్‌గైక్వాడ్, మహ్మద్‌షమీలు ఈసిరీస్‌కు ఎంపికకాలేదు. మానసిక సమస్యలతో బ్రేక్‌తీసుకున్న ఇషాన్‌కిషన్‌కు కూడా ఈసిరీస్‌కు ఛాన్స్ రాలేదు. ఆతనిప్లేస్‌లో సంజుశాంసన్‌ను తీసుకున్నారు. ఓపెనర్లుగా రోహిత్‌శర్మ, యశస్విజైస్వాల్‌లు బరిలోకి వస్తారు. గిల్‌కు బదులు యశస్వికే ఛాన్స్ ఇచ్చారు. ఇక శుభ్‌మన్ గిల్ ఫస్ట్‌డౌన్‌లో బానయటింగ్‌కు వస్తాడు. ఆతనికి తిలక్‌వర్మనుంచి పోటీ ఉంది. ఇద్దరిలో ఒకరు బెంచ్‌కే పరిమితం అవుతారు. వికెట్‌కీపర్‌గా సంజూ శాంసన్ బరిలోకి వస్తుంటే ఆరోస్థానంలో రింకూసింగ్, ఏడోప్లేస్‌లో ఆల్‌రౌండర్‌శివమ్‌దూబేలు వస్తున్నారు.

స్పిన్ ఆల్‌రౌండర్‌గా అక్షర్‌పటేల్; స్పెషలిస్టు స్పినర్ కుల్దీప్‌యాదవ్‌లు ఉన్నారు. పేసర్లుగా అర్ష్‌దీప్‌సింగ్, ఆవేశ్‌ఖాన్, ముఖేష్‌కుమార్‌లకు ఛాన్స్ వచినచంది. శుబ్‌మన్‌గిల్, తిలక్‌వర్మకు ప్రాధాన్యత ఇస్తే యశస్వితోపాటు శివమ్‌దూబే బెంచ్‌కేపరిమితం అవుతాడు. భారత్ జట్టులో రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, యశస్విజైస్వాల్, విరాట్‌కోహ్లీ, తిలక్‌వర్మ, రింకూసింగ్, జితేశ్‌శర్మ, సంజూశాంసన్, శివమ్‌దూబే, వాషింగ్టన్‌సుందర్, అక్షర్‌పటేల్, రవిబిష్ణోయ్, కుల్దీప్‌యాదవ్, అర్షదీప్‌సింగ్, ఆవేశ్‌ఖాన్, ముఖేష్‌కుమార్‌లుంటారు.

## ఐసిసి టెస్టు ర్యాంకుల్లో స్టార్ క్రికెటర్ల జోరు

**దుబాయి:** ఐసిసి టెస్ట రాంకుల్లో భారత స్టార్ ఆటగాళ్లు విరాట్‌కోహ్లీ, రోహిత్‌శర్మలు దూసుకొచ్చారు. కేప్‌టౌన్‌లో సఫారీలను ఆటాడేసుకున్న బౌలర్లు జస్‌ప్రీత్‌బుమ్రా, సిరాజ్‌లు కూడా మెరుగైన స్థానాలు సాధించారు. గతవారం విడుదలచేసిన ర్యాంకింగ్స్‌లో విరాట్‌కోహ్లీ రెండేళ్ల తర్వాత టాప్ పదిలోకి వచ్చాడు. ఇపుడు మరో మూడు ర్యాంకులను మెరుగుపరుచుకుని ఆరోస్థానంలో కొనసాగాడు. కేప్‌టౌన్ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో 46 పరుగులుచేసాడు. భారత కెప్టెన్ రోహిత్‌శర్మ చాలా రోజుల తర్వాత టాప్ పదిస్థానాల్లోకి వచ్చాడు. నాలుగు స్థానాలు ఎగబాకి పదోర్యాంకుకు చేరాడు. ఇదే టెస్టులో సెంచరీ సాధించిన ఐడెన్ మార్‌క్రమ్ ఏకంగా తొమ్మిదిస్థానాలు ఎగబాకి 20వ ర్యాంక్‌లో నిలిచాడు. బ్యాటింగ్‌లో కేన్ విలియమ్స్ 864 పాయింట్లుతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. టెస్టు బౌలింగ్ ర్యాంకుల్లో భారత ఆటగాళ్ల హవా కొనసాగిస్తున్నారు. టాప్ పదిలో ముగ్గురు టీమిండియా పేసర్లు ఉన్నారు. రవిచంద్రన్ అశ్విన్ 863 పాయింట్లుతో అగ్రస్థానంలో ఉన్నాడు. దక్షిణాఫ్రికాపై అదరగొట్టిన జస్‌ప్రీత్‌బుమ్రా ఒకస్థానం మెరుగుపడి నాలుగోర్యాంక్‌సాధించాడు. రవీంద్ర జడేజా ఒకస్థానం కిందకువెళ్లి ఐదోర్యాంకులో ఉన్నాడు. రెండో టెస్టులో అదరగొట్టిన సిరాజ్ ఏకంగా 13 స్థానాలు మెరుగుపడి 17వ ర్యాంకులో నిలిచాడు. ఆల్‌రౌండర్ల జాబితాలో రవీంద్రజడేజా 434 పాయింట్లు, రవిచంద్రన్ అశ్విన్ 341 పాయింట్లతో తొలిరెండుస్థానాల్లో ఉన్నాడు.

## అఫ్ఘాన్‌తో తొలి టి20కి కింగ్ కోహ్లీ దూరం

**ముంబయి:** టీమిండియా స్టార్‌క్రికెటర్ విరాట్‌కోహ్లీ తన ఫ్యాన్స్‌కు ఊహించని ట్విస్ట్ ఇచ్చాడు. ఆఫ్ఘనిస్థాన్‌తోజరిగే తొలి టి20కి ఆతడు దూరం అవుతున్నాడని టీమిండియా హెడ్‌కోచ్ రాహుల్‌ద్రావిడ్ చెప్పాడు. టి20 ప్రపంచకప్ 2022 తర్వాత పొట్టి ఫార్మాట్‌లో టీమిండియా తరపున కోహ్లీ ఒక్క మ్యాచ్‌కూడా ఆడలేదు. ఆ టోర్నీలో భారత్ సెమీస్‌లోనే నిష్క్రమించిన నేపథ్యంలో కెప్టెన్ రోహిత్‌శర్మతో కలిసి టి20 జట్టుకు దూరంగా ఉన్నాడు. ఐపిఎల్‌తో టి20ల్లో టచ్‌లోనే ఉన్నా టీమిండియా తరపున సిరీస్ ఆడలేదు. కోహ్లీ ప్లేస్‌లో యశస్విజైస్వాల్, తిలక్‌వర్మ, రింకూసింగ్ వంటి ఐపిఎల్ ఆటగాల్లు అరంగేట్రంచేసారు. టి20 ప్రపంచకప్ జట్టులో చేరే లక్షనయంగా ముందుకు సాగుతున్నారు. స్వదేశంలో ఆఫ్ఘనిస్తాన్‌తో టి20 సిరీస్‌కు ఆల్‌రౌండర్ హార్థిక్ పాండానయ, నంబర్‌వన్ బానయటర్ సూర్యకుమార్ యాదవ్ గాయాలకారణంగా దూరం కావడంతో సెలక్టర్లు రోహిత్ కోహ్లీతోచర్చలుజరిపారు. చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ రంగంలోకి దిగి వీరిద్దరి పునరాగమనానికి ఒప్పించాడు. అందుకు తగినట్లుగానే ఆఫ్ఘన్‌తో సిరీస్‌కు ప్రకటించిన జట్టులో రోహిత్, కోహ్లీపేర్లుకనిపించాయి. వీరి రీ ఎంట్రీని కొందరు సమర్థిస్తుంటే మరికొందరు విమర్శిస్తున్నారు. గురువారం నుంచి ఈ సిరీస్ మొదలవుతోంది. అయితే వ్యక్తిగత కారణాలతో కోహ్లీ తొలిమ్యాచ్‌కు దూరం అవుతున్నట్లు తేలింది. చివరి రెండు టి20లకు అందుబాటులోకి వస్తాడని తెలిపాడు. రోహిత్‌శర్మ మాత్రం ఆదినుంచే ఈసిరీస్‌లో భాగస్వామి అవుతాడని ద్రవిడ్‌వెల్లడించాడు.

## ఆటలోనే పోటీ.. శత్రువులం కాదు..

### -ఆసీస్ కెప్టెన్ ఆలీసా హీలీ



**మెల్‌బోర్న్:** భారత్‌లో ఆస్ట్రేలియా మహిళాజట్టుపరనయటన ముగిసింది. ఏకైక టెస్టులో టీమిండియా విజయం సాధిస్తే వన్డేలు, టి20లత సిరీస్‌లను ఆసీస్‌కైవసంచేసుకంది. కంగారూల జట్టుమూడో టి20మ్యాచ్‌లో గెలిచి సిరీస్ దకినకంచుకున్నది. ఈక్రమంలోనే కెప్టెన్ ఆలీసా హీలీ భారత మహిళల క్రికెట్‌జట్టు కెప్టెన్ హార్మన్‌ప్రీత్‌కౌర్‌పై ఆసక్తికరంగా మాట్లాడింది. మైదానంలో తనపై హార్మన్‌ప్రీత్ విసిరిన బంతిపై మీడియా ప్రశ్నలకు హీలీ సన్పదిస్తూక్రికెట్ అంటే పోటీ ఉండే గేమ్. మైదానంలో మా ఇద్దరిపాత్రలువేరు. మాదేశాలు గెలిపించేందుకు కెప్టెన్లుగా మేం చేయాల్సిందిచేస్తాం. ఇదంతా అకనకడివరకే. మైదానం వెలుపలికి వచ్చామంటే మా మధ్య ఏమీ ఉండదు. అందరూ అనుకుంటున్నట్లు మేం శత్రువులం కాదని నవ్వుతూ జవాబిచ్చింది. మూడు టి20ల సిరీస్‌లో భాగంగా చివరిమ్యాచ్‌లో భారత్‌పై ఏడు వికెట్ల తేడాతో ఆసీస్ విజయం సాధించింది. టెస్టులో బ్యాటింగ్‌చేస్తున్న హీలీని రనౌట్‌చేసే లక్ష్యంతో హార్మన్‌ప్రీత్ బంతిని విసిరింది. బంతి హీలీ తలను తాకుటుండగా ఆమె బ్యాట్‌తో అడ్డుకుంది. దీనితో హీలీని ఔట్‌గా పరిగణించాలని హార్మన్ అప్పీలుచేసింది. ఫీల్డ్ అంపైర్ తిరసనకరించారు. ఈ తీరుతో హార్మన్, హీలీలమధ్య శతృత్వం ఉన్నట్లు వార్తలు వచ్చేసాయి.

## ఉప్పల్ స్టేడియంలో బిసిసిఐ వార్షిక అవార్డుల వేడుక

**న్యూఢిల్లీ:** బిసిసిఐ వార్షిక అవార్డుల వేడుకలను ఈసారి హైదరాబాద్‌లో ఏర్పా టుచేస్తోంది. ఈనెల 23న హైదరాబాద్‌లో ఈ వేడుక నిర్వహించాలని బిసిసిఐ కౌన్సిల్ నిర్ణయించింది. టీమిండియాతోపాటు ఇంగ్లండ్ జట్టు ఆటగాళ్లు కూడా వస్తారు. ఐదు టెస్టుల సిరీస్‌లోభాగంగా ఈనెల 25నుంచి ఉప్పల్‌వేదికగా భారత్ ఇంగ్లండ్‌మధ్య తొలిటెస్టు జరుగుతుంది. అవార్డుల వేడుక సమయానికి ఇంగ్లండ్ ఆటగాళ్లు హైదరాబాద్‌లోనే ఉంటారు. అందుకే వారినికూడా ఆహ్వానిస్తున్నారు. బోర్డు కార్యదర్శిజైషా అపెక్స్ కౌన్సిల్ సభ్యులకు లేఖలు రాసారు. ఈప్రతిష్టాత్మక కార్యక్రమం దేశంలోని అత్యుత్తమ క్రికెటర్ల విజయాలను గుర్తించి వారిని గౌరవించే వేదిక. బిసిసిఐ వార్షిక అవార్డులు మాకు ఎప్పటికీ ప్రత్యేకస్థానమే. అద్భుతమైన క్రికెట్‌పట్ల శ్రేష్ఠత, అంకితభావం, అభిరుచికి ప్రతీకగా నిలుస్తాయి. క్రికెట్ హీరోలను అందించడంలో మీరుచేసిన సహకారానికి ధన్యవాదాలు అని జైషా పేర్కొంటూ అవార్డుల వేడుక అంశాన్ని బహిరంగపరిచారు.

## నేపాల్‌క్రికెటర్‌కు ఎనిమిదేళ్ల జైలు



**ఖాట్మండు:** మైనర్‌పై అత్యాచారం కేసులో నేపాల్ జాతీయ క్రికెట్‌జట్టు మాజీ కెప్టెన్ సందీప్ లామిచానేకు ఎనిమిదేళ్ల జైలుశిక్ష పడింది. ఈ కేసులో ఆతడిని గత డిసెంబరులో దోషిగా తేల్చిన ఖాట్మండు జిల్లాకోర్టు తీర్పు వెలువరించింది. 2022 ఆగస్టులో ఖాట్మండులోని ఒక హోటల్‌లో సందీప్ తనపై అత్యాచారంచేసాడని ఓమైనర్ బాలికకోర్టును ఆశ్రయించింది. దీనితోపోలీసులు ఆతడిపై కేసులునమోదుచేసారు. అరెస్టు అయిన సందీప్ తర్వాత బెయిల్‌పై విడుదలయ్యాడు. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు తాజాగా ఎనిమిదేళ్ల జైలుశిక్ష విధిస్తూ తీర్పుచెప్పింది. లెగ్‌స్పిన్నర్ లామిచానే నేపాల్‌జాతీయ జట్టులోస్టార్‌క్రికెటర్‌గా ఎదిగాడు. కెప్టెన్‌గా బాధ్యతలునిర్వహించాడు. మైనర్‌పై అత్యాచార ఆరోపణలు రావడంతో ఆతడిపై నేపాల్‌క్రికెట్ అసోసియేషన్ సస్పెండ్‌చేసింది. ఆతడు మొత్తం 51 వన్డేలు ఆడి 112 వికెట్లు, 52 టి20ల్లో 98 వికెట్లు తీసాడు. ఐపిఎల్‌లో ఆడిన తొలి నేపాలి క్రికెటర్‌గా గుర్తింపు తెచ్చుకున్నాడు. 2018, 2019లో ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఆడి 13 వికెట్లు తీసాడు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat No.22, G Block, Industrial park Auto Nagar, Gajuwaka, Visakhapatnam-530 012, Phones : 2706784, 2706785, 2706786, 2706787 2706622, Fax:2706522. RNI No. APTEL/2004/13724 Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act.